# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

# ఇరవై తొమ్మిదవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 29

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430


islamhouse.com

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీం

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహు (బుఖారీ)

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్ ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు. ''

Reg. No. 2164

## సులభ శైలిలో

# ఖుర్ఆన్ వ్యాఖ్యానం

## 29వ భాగం : తబారకల్లజీ

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. అందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయీ మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తఫ్సీరె ఖుర్ఆన్, అద్దారుల్ సల్ ఫీయ, ముంబాయి తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ సఊదీ అరబ్‌లతో పాటు తఫ్సీరుల్ ఖుర్ఆనె కరీమ్ మక్కా ముఅజ్జమ కూడా చేరివుంది.


మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: ఇఖ్బాల్ అహ్మద్



ప్రచురణ కర్త

ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ

12.2.825, అన్సార్ కాంప్లెక్స్, మెహిదీపట్నం, హైదరాబాద్ -500 028. ఆంధ్రప్రదేశ్.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను

సూరా నెం. 68 భాగం : 29

# "ముల్క్ సూరా"

మక్కాలో అవతరించబడింది

ఇందులో రెండు రుకూలు, ముప్పయి ఆయతులు ఉన్నాయి.

**ముల్క్ సూరా విశిష్టత :**

దైవ ప్రవక్త (సఅసం.) సెలవిచ్చారు.

దివ్య ఖుర్ఆన్ లో 30 ఆయతులుగల ఒక సూరా వుంది. దీనిని పఠించే వారి కోసం అది సిఫారసు చేస్తుంది. చివరకు అతడుక్షమించబడతాడు. అది తబారకల్లజీ బియదిహిల్ ముల్క్ (ముస్నద్ అహ్మద్)

దైవ ప్రవక్త (సఅసం.) సెలవిచ్చారు.

దివ్య ఖుర్ఆన్ లో ఒక సూరా వుంది. అది తనను పఠించే, తను కోరే వారి తరపున పోరాడి మరీ స్వర్గంలోకి పంపుతుంది. అది తబారకల్లజీ బియదిహిల్ ముల్క్ - అంటే సూరతుల్ ముల్క్ అన్న మాట. (తఫ్సీర్ ఇబ్నె కసీర్) హజ్రత్ జాబిర్ (రజి) ఉల్లేఖించారు. దైవ ప్రవక్త (సఅ.సం.) తన్జీల్ సూరయె సజ్దా మరియుముల్క్ పఠించనిదే నిద్రించేవారు కాదు. (తిర్మిజి, అబ్వాబు ఫజాయిలె ఖుర్ఆన్)

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఒకనితో ''వింటే సంతోషం కలిగించే విషయం చెప్పనా ?'' అన్నారు. ''తప్పక చెప్పండి'' అని అతడు పలికాడు. ఇబ్నె అబ్బాస్ (రజి) పలికారు, ''ముల్క్ సూరా పఠించు, నీ భార్యా పిల్లలకు, పొరుగువారికీ నేర్పించు. అది మోక్షం కలిగించే సూరా. అంతిమ దినాన ముల్క్‌సూరా పఠించేవారిని నరకాగ్ని నుండి రక్షించాలని అల్లాహ్‌తో తగవు పడుతుంది. ఈ సూరా సమాధి యాతన నుండి కూడా రక్షిస్తుంది.

దైవ ప్రవక్త (స.అ.సం.) సెలవిచ్చారు.

''నా ఉమ్మత్ లోని ప్రతి ఒక్కరూ ఈ సూరాను కంఠస్తం చేయాలని కోరుతున్నాను'' (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

ఇది మక్కీసూరా మక్కా జీవితపు, ఆరంభకాలంలో అవతరించబడింది. ఈ సూరా లక్ష్యం, మానవునికి ఇవ్వబడిన జీవితం, దైవాన్ని విశ్వసించి సత్కర్మలు చేయడం కోసమే. విశ్వాసం, సత్కర్మల ద్వారానే మానవుడు ఇహపరాలలో సాఫల్యం పొందగలడని విశద పర్చడం. ఇంకా ఏమారి వున్న వారిని జాగృత పర్చడం కూడా ఈ సూరా లక్ష్యం. భూమీ, ఆకాశాలలో వ్యాపించి వున్న నిదర్శనాలను పరిశీలించి, తౌహీద్ (ఏకత్వం) సందేశాన్ని గ్రహించాలి. దివ్య ఖుర్ఆన్, విజ్ఞానం ఆర్జించడానికి, నిదర్శనాల పరిశీలనకు పిలుపునిస్తోంది. నిదర్శనాల వెలుగులో రుజువు అయిన విషయాన్ని స్వీకరించాలి. మానవుడి అభివృద్ధి యావత్తు విజ్ఞానార్జన లోనూ, సృష్టిలోని వాస్తవాలను పరిశీలించడంలో ఇమిడి ఉంది. మన పతనానికి ఒక పెద్ద కారణం. విజ్ఞాన రంగంలో పరిశోధనా రంగంలో ఇతరుల కన్నా వెనుకబడి ఉండటమే. అంతిమ దినం నాడు నరకంలో పోయే వారుఅంటారు, ''అయ్యో! మనం బుద్ధిని ఉపయోగించి వుంటే, ఆలోచించి వుంటే ఈనాడు నరకానికి అర్హులము అయ్యేవారమేకాదు''. ఈనాడు ప్రాపంచిక విషయాలలో మానవుడు పరిశీలన పరిశోధన చేస్తున్నాడు. ఈ విషయం సరయినదా ? కాదా ? లాభకరమైనదా? నష్టదాయక మయినదా ? అని ఆలోచిస్తున్నాడు. కాని ధార్మిక విషయాలలో మనం శ్రద్ధగా పరిశీలన చేయడం

లేదు. ధర్మం పేరుతో మనం చేస్తున్న పనులు ఖుర్ఆన్, హదీస్ ల ప్రకారం రుజువు పర్చబడినవా ? లేదా ? ఈ విషయంలో కూడా మనం శ్రద్ధగా పరిశీలించవలసి వుంది. కాబట్టి ధర్మం విషయంలో మనం జాగరూకులం కావాలి. ఖుర్ఆన్ హదీస్‌ల ప్రకారం రుజువు పర్చబడిన ధార్మిక కార్యాలు చెయ్యాలి.

سُورَةُ الْمُلْكِ مَكِّيَّةٌ (٦٧) (٢٢)

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

تَبٰرَكَ الَّذِىْ بِيَدِهِ الْمُلْكُ وَهُوَ عَلٰى كُلِّ شَىْءٍ
قَدِيْرُ ۙ۝١ الَّذِىْ خَلَقَ الْمَوْتَ وَالْحَيٰوةَ لِيَبْلُوَكُمْ
اَيُّكُمْ اَحْسَنُ عَمَلًا ؕ وَهُوَ الْعَزِيْزُ الْغَفُوْرُ ۙ۝٢ الَّذِىْ
خَلَقَ سَبْعَ سَمٰوٰتٍ طِبَاقًا ؕ مَا تَرٰى فِىْ خَلْقِ الرَّحْمٰنِ
مِنْ تَفٰوُتٍ ؕ فَارْجِعِ الْبَصَرَ ۙ هَلْ تَرٰى مِنْ فُطُوْرٍ ۝٣
ثُمَّ ارْجِعِ الْبَصَرَ كَرَّتَيْنِ يَنْقَلِبْ اِلَيْكَ الْبَصَرُ
خَاسِئًا وَّهُوَ حَسِيْرٌ ۝٤ وَلَقَدْ زَيَّنَّا السَّمَآءَ الدُّنْيَا
بِمَصَابِيْحَ وَجَعَلْنٰهَا رُجُوْمًا لِّلشَّيٰطِيْنِ وَاَعْتَدْنَا لَهُمْ
عَذَابَ السَّعِيْرِ ۝٥

**1 నుండి 5 ఆయతుల అనువాదం**

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను రాజ్యాధికారం చేతుల్లో గల ఆయన ప్రతి వస్తువుపై అధికారం కలిగి వున్నాడు. (1) మీలో ఎవరు మంచి పనులు చేస్తారో మిమ్మల్ని పరీక్షించాలని.

ఆయనే జీవితాన్నీ మరణాన్నీ సృష్టించాడు. ఆయన అత్యంత బలశాలి. అమితంగా క్షమించేవాడు. (2) ఆయన ఒకదాని క్రింద ఒకటిగా సప్తాకాశాలను సృష్టించాడు. చూసేవారికి కరుణామయుడయిన ప్రభువు సృష్టితాలలో ఏదయినా లోపం కనబడుతోందా? (3) కాస్త కళ్ళుపైకెత్తి చూడు, ఆకాశంలో నీకేమయినా కనబడుతోందా ? ఇంకా పదేపదే నీదృష్టిని సారించు. నీ కళ్ళు అలసిపోయి చూపులు వెనక్కి మరలుతాయి. (ఇంత పెద్ద ఆకాశంలో ఏదయినా లోపం గాని దోషం గాని కనబడవు) (4) ఇంకా మేము మీ సమీప ఆకాశాన్ని బ్రహ్మాండమయిన దీపాలతో అలంకరించాము. వాటిని షైతానులను తరిమి వేసే సాధనాలుగా చేశాము. వాటికోసం భగభగమండే అగ్నిలో శిక్షను సిద్ధంగా వుంచాము. (5)

**వివరణ :** ఈ ఆయతులలో తెలుపబడుతున్న విషయం, ఓ మనిషీ నీవు జీవితం గడుతున్న ప్రపంచం ఎంతో సంఘటితయినది. ధృడమయినది. ప్రయోజన కరమైనది. దానిలో ఎంత వెదికినా ఏదయినా లోపం గానీ, దోషంగానీ దొరకవు. ఈ ప్రపంచాన్ని సృష్టించిన వాడు అల్లాహ్ యే. ఆయనే సృష్టిని నడిపిస్తున్నాడు. ఆయన ఈ సృష్టికి పాలకుడు. అంతా ఆయన చేతుల్లోనే వుంది. ఆయన తానుకోరిన దాన్ని చేయగలడు. అల్లాహ్ ఈ ప్రపంచాన్ని ఎటువంటి ప్రయోజనం, లక్ష్యం లేకుండా పుట్టించలేదు. అదేవిధంగా మానవుడ్నికూడా లక్ష్యరహితంగా పుట్టించలేదు. మనిషిని పరీక్షించేందుకు పుట్టించాడు. ఆ పరీక్షలలో మానవుడు ప్రయోజన కరమయిన సత్కార్మల ద్వారానే సఫలుడు కాగలడు. (5)

وَلِلَّذِيْنَ كَفَرُوْا بِرَبِّهِمْ عَذَابُ
جَهَنَّمَ ؕ وَبِئْسَ الْمَصِيْرُ ۝٦ اِذَآ اُلْقُوْا فِيْهَا سَمِعُوْا
لَهَا شَهِيْقًا وَّهِىَ تَفُوْرُ ۙ۝٧ تَكَادُ تَمَيَّزُ مِنَ الْغَيْظِ ؕ

**6 నుండి 11 ఆయుతుల అనువాదం.**

తమ ప్రభువును తిరస్కరించిన వారికి నరక శిక్షవుంది. అది బహు చెడ్డ నివాసం (6) వారు అందులో పడవేయబడినప్పుడు నరకంలోని భయంకర శబ్దాలువింటారు. అది (ప్రచండమయిన తీవ్రతతో) కంపించిపోతూ ఉంటుంది.(7) కోపంతో చిందులు

تَتُكُمۡ كُلَّمَا أُلۡقِيَ فِيهَا فَوۡجٞ سَأَلَهُمۡ خَزَنَتُهَآ أَلَمۡ يَأۡ
نَذِيرٞ ۝ قَالُواْ بَلَىٰ قَدۡ جَآءَنَا نَذِيرٞ فَكَذَّبۡنَا
وَقُلۡنَا مَا نَزَّلَ ٱللَّهُ مِن شَيۡءٍ إِنۡ أَنتُمۡ إِلَّا فِي
ضَلَٰلٖ كَبِيرٖ ۝ وَقَالُواْ لَوۡ كُنَّا نَسۡمَعُ أَوۡ نَعۡقِلُ مَا
كُنَّا فِيٓ أَصۡحَٰبِ ٱلسَّعِيرِ ۝ فَٱعۡتَرَفُواْ بِذَنۢبِهِمۡ
فَسُحۡقٗا لِّأَصۡحَٰبِ ٱلسَّعِيرِ ۝

తొక్కుతున్నట్లుగా. అందులో వారి సమూహం దేన్నయినా వేయబడినప్పుడు నరకదూతలు. ''మీ దగ్గరకు హెచ్చరించేవాడు ఎవరూ రాలేదా ?''' అని ప్రశ్నిస్తారు. (8) వారంటారు. ''ఎందుకు రాలేదు హెచ్చరించేవాడు తప్పక వచ్చాడు. కాని మేము అతడ్ని తిరస్కరించేము. దైవం దేనినీ అవతరింపచేయలేదు. నీవే అజ్ఞానంలో పడి వున్నావు.'' అని అన్నాము. (90) నరకంలో పొయ్యేవాళ్ళు ''అయ్యో మేము సత్యవాక్కును విని కాస్త వివేకంతో మెలగి వుంటే, నేడు భగభగమండే నరకాగ్నిలో ప్రవేశించే వాళ్ళమే కాదు గదా!'' అని అంటారు. (10) ఈ విధంగా వారు తమ తప్పును అంగీకరిస్తారు. ఆ నరక వాసులకు అల్లాహ్ అభిశాపం వారు సత్యాన్ని స్వీకరించలేదు. బుద్ధీ, ఆలోచలనలను ఉపయోగించలేదు. తాత ముత్తాల నుండి సంక్రమించిన విధానాన్నే ఆలోచించకుండా, అర్థం చేసుకోకుండా అనుసరించసాగారు. (11)

వివరణ : నరక ఆగ్రహం - దాని భయంకర శబ్దం అంతిమ దినం రావడాన్ని తిరస్కరించిన వారి కోసం మేము నరకాన్ని సిద్ధం చేశాము. అది వారిని దూరం నుండే చూసి, చూడగానే కోపావేశంతో వూగిపోతుంది. వారు దూరం నుండే దాని కోపాన్ని, పెనుకేకల్ని వింటారు. (ఫుర్ ఖాన్ :12)

నరకంలోని శబ్దం గాడిద శబ్దం లాగా కఠినంగా చెడ్డగా వుంటుంది. ముక్కలు ముక్కలు అయిపోతుందా అన్నట్లు చాలా కోపంతో వూగిపోతు వుంటుంది. ఈ ప్రపంచంలో జైళ్ళలో ఉపయోగించే థర్డ్ డిగ్రీ శిక్షలు కఠినాతి కఠినంగా వుంటాయి. అయినా అవి మానవులు విధించే శిక్షలే. నరక శిక్ష అయితే దైవం విధించే శిక్ష. మరి దైవం విధించే శిక్ష మానవులు విధించే శిక్ష కంటే, దైవం కల్పించే యాతన, మానవులు కల్పించే యాతన కంటే లక్షలాది కోట్లాది రెట్లు అధికంగా వుంటుంది. భయకరంగా వుంటుంది. కనుక దైవం విధించే శిక్షను తప్పించుకునే ప్రయత్నం చెయ్యాలి.

ఆయత్ సారాంశం :

దైవ తిరస్కారం (కుఫ్ర్) వలన కలిగే భయంకర దుష్పరిణామాలను గురించి తెలియజేయ బడింది. మానవుడ్ని హెచ్చరించడం జరిగింది. వారు కుఫ్ర్ మార్గాన్ని విడిచి పెట్టాలని లేకుంటే దాని భయంకర పరిణామాల్ని ఎదుర్కోవలసి వస్తుందని వార్నింగ్ ఇవ్వబడింది ప్రవక్తలు ప్రపంచానికి వచ్చి కుఫ్ర్ షిర్క్‌ల దుష్పరిణామాలను గురించి ప్రజలకు తెలియ చేశారు. ప్రవక్తల మాటను వినడం లోనే ప్రయోజనం వుంది. లేకుంటే ఇహపరాలలో బాధాకరమైన శిక్షకు అర్హులు అవుతారు.

إِنَّ ٱلَّذِينَ يَخۡشَوۡنَ
رَبَّهُم بِٱلۡغَيۡبِ لَهُم مَّغۡفِرَةٞ وَأَجۡرٞ كَبِيرٞ ۝ وَأَسِرُّواْ
قَوۡلَكُمۡ أَوِ ٱجۡهَرُواْ بِهِۦٓۖ إِنَّهُۥ عَلِيمُۢ بِذَاتِ ٱلصُّدُورِ ۝
أَلَا يَعۡلَمُ مَنۡ خَلَقَ وَهُوَ ٱللَّطِيفُ ٱلۡخَبِيرُ ۝ هُوَ

**12 నుండి 14 ఆయతుల అనువాదం.**

దైవాన్ని చూడకుండానే భయపడే వారికి మోక్షం గొప్ప ప్రతి ఫలం, పుణ్యం వున్నాయి (12) మీరు మీ మాటను దాచినా లేక దాన్ని బహిరంగ పర్చినా ఆయనకు

మనసులలోని మర్మాలు కూడా తెలుసు. (13) పుట్టించిన వాడు. రహస్య విషయాలను ఎరిగినవాడు ప్రతి విషయంలో తెలిసినవాడయిన ఆయన తెలుసుకోలేడా? (14)

**15 నుండి 30 ఆయతుల అనువాదం**

మీ కోసం భూమిని మెత్తగా చేసిన వాడు ఆయనే దాని దారులలో మీరు సంచరించాలని, దైవం ప్రసాదించిన ఆహారాన్ని తినాలని. ఇంకా మీరు తిరిగి బ్రతికింపబడి ఆయన వద్దకే మరలి పోవలసి వుంది (15) ఆయన కోరితే మిమ్మల్ని భూమిలో కూరుకుపోయేలా చేసి ఒక్కసారిగా భూమిని రాపాడగల ఆయనకు భయపడరా ? (16) ఆకాశంలో వున్న ఆయనకు మీరు భయపడరా ? ఆయన కోరితే మీ పై రాళ్ళనుకురిపించగల గాలి పంపగలడు. నేను భయపెట్టడం ఏమిటో మీకు తెలిసివస్తుంది. (17) వారికి పూర్వం వున్నవారు కూడా ధిక్కరించారు. మరి నా శిక్ష ఎంత కఠినమయినదొ తెలుసుకోండి (18) వారి తలలపై ఎగిరే పక్షులను వారు చూడలేదా ? అవి తమ రెక్కలను చాపి ఉంచుతాయి. ముడుచుకుంటూ కూడా వుంటాయి. దైవం తప్ప మరెవరూ వాటిని ఆపి వుంచగలవారు లేరు. నిస్సందేహంగా ఆయన ప్రతి దానికీ సంరక్షకుడు (19) దైవానికి వ్యతిరేకంగా మీకు సహాయ పడగల ఏ సైన్యం వుందో చెప్పండి. వాస్తవం ఏమంటే కాఫిర్లు మోసంలో పడి వున్నారు (20) మరి చెప్పండి. అల్లాహ్ ఉపాధిని ఆపివేస్తే మీకు ఉపాధి నిచ్చేది ఎవరు. కాని వీరు తలబిరుసు తనం, ద్వేషంలో మునిగి వున్నారు. (21) తలక్రిందులుగా నడిచేవ్యక్తి సరయిన మార్గం పొందగలడా లేక తలపైకెత్తి, తిన్నని చదునైన మార్గం పై నడుస్తూ వున్నవాడా ? (22) వారికి చెప్పండి, అల్లాహ్ యే మిమ్మల్ని పుట్టించాడు. మీకు చూసే, వినే శక్తుల్ని ఇచ్చాడు. ఆలోచించే, అర్థం చేసుకునే హృదయాన్ని ఇచ్చాడు. కాని మీరు కృతజ్ఞత చూపడం తక్కువే. (23)వారికి చెప్పండి. మిమ్మల్ని భూమిపై నివసింప చేసింది. అల్లాహ్‌యే.మరి ఆయన

الَّذِيْ جَعَلَ لَكُمُ الْاَرْضَ ذَلُوْلًا فَامْشُوْا فِيْ مَنَاكِبِهَا
وَكُلُوْا مِنْ رِّزْقِهٖ ؕ وَاِلَيْهِ النُّشُوْرُ ۝ ءَاَمِنْتُمْ مَّنْ
فِي السَّمَآءِ اَنْ يَّخْسِفَ بِكُمُ الْاَرْضَ فَاِذَا هِيَ
تَمُوْرُ ۝ اَمْ اَمِنْتُمْ مَّنْ فِي السَّمَآءِ اَنْ يُّرْسِلَ عَلَيْكُمْ
حَاصِبًا ؕ فَسَتَعْلَمُوْنَ كَيْفَ نَذِيْرِ ۝ وَلَقَدْ كَذَّبَ
الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ فَكَيْفَ كَانَ نَكِيْرِ ۝ اَوَلَمْ يَرَوْا
اِلَى الطَّيْرِ فَوْقَهُمْ صٰٓفّٰتٍ وَّيَقْبِضْنَ ؕۘ مَا يُمْسِكُهُنَّ
اِلَّا الرَّحْمٰنُ ؕ اِنَّهٗ بِكُلِّ شَيْءٍۢ بَصِيْرٌ ۝ اَمَّنْ هٰذَا
الَّذِيْ هُوَ جُنْدٌ لَّكُمْ يَنْصُرُكُمْ مِّنْ دُوْنِ الرَّحْمٰنِ ؕ
اِنِ الْكٰفِرُوْنَ اِلَّا فِيْ غُرُوْرٍ ۝ اَمَّنْ هٰذَا الَّذِيْ
يَرْزُقُكُمْ اِنْ اَمْسَكَ رِزْقَهٗ ۚ بَلْ لَّجُّوْا فِيْ عُتُوٍّ وَّ
نُفُوْرٍ ۝ اَفَمَنْ يَّمْشِيْ مُكِبًّا عَلٰى وَجْهِهٖٓ اَهْدٰٓى
اَمَّنْ يَّمْشِيْ سَوِيًّا عَلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۝ قُلْ هُوَ
الَّذِيْٓ اَنْشَاَكُمْ وَجَعَلَ لَكُمُ السَّمْعَ وَالْاَبْصَارَ
وَالْاَفْئِدَةَ ؕ قَلِيْلًا مَّا تَشْكُرُوْنَ ۝ قُلْ هُوَ الَّذِيْ
ذَرَاَكُمْ فِي الْاَرْضِ وَاِلَيْهِ تُحْشَرُوْنَ ۝ وَيَقُوْلُوْنَ
مَتٰى هٰذَا الْوَعْدُ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۝ قُلْ
اِنَّمَا الْعِلْمُ عِنْدَ اللّٰهِ ۪ وَاِنَّمَآ اَنَا نَذِيْرٌ مُّبِيْنٌ ۝
فَلَمَّا رَاَوْهُ زُلْفَةً سِيْٓـَٔتْ وُجُوْهُ الَّذِيْنَ كَفَرُوْا
وَقِيْلَ هٰذَا الَّذِيْ كُنْتُمْ بِهٖ تَدَّعُوْنَ ۝ قُلْ
اَرَءَيْتُمْ اِنْ اَهْلَكَنِيَ اللّٰهُ وَمَنْ مَّعِيَ اَوْ رَحِمَنَا ۙ

فَمَنْ يُّجِيْرُ الْكٰفِرِيْنَ مِنْ عَذَابٍ اَلِيْمٍ ﴿٢٨﴾ قُلْ هُوَ
الرَّحْمٰنُ اٰمَنَّا بِهٖ وَعَلَيْهِ تَوَكَّلْنَا ۚ فَسَتَعْلَمُوْنَ
مَنْ هُوَ فِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ﴿٢٩﴾ قُلْ اَرَءَيْتُمْ اِنْ
اَصْبَحَ مَآؤُكُمْ غَوْرًا فَمَنْ يَّاْتِيْكُمْ بِمَآءٍ مَّعِيْنٍ ﴿٣٠﴾

ఎదుట అంతిమ దినం నాడు హాజరు పరచబడతారు. (24) నీవు సత్యవంతుడవే అయితే అంతిమ దినం ఎప్పుడు వస్తుందో చెప్పు అని కాఫిర్లు అంటారు. (25) మీరు చెప్పేయండి. ''దాని జ్ఞానం అల్లాహ్ కు మాత్రమే వుంది. నా పనైతే కేవలం హెచ్చరించడమే'' (26) ఇక వీరు అంతిమ దినాన్ని దగ్గర నుండి చూసుకున్నప్పుడు అందరి ముఖాలూ వికృతమవుతాయి. తిరస్కరించిన వారితో అప్పుడు. ''మీరు కోరుతూ ఉండింది దీని నే అని చెప్పబడుతుంది. (27) ఓ ముహమ్మద్! (స.అ.సం) వారితో చెప్పండి. ఒక వేళ అల్లాహ్ నన్నూ నా అనుచరులనూ అంతం చేసి వేస్తే లేదా మా పై కరుణిస్తే కాఫిర్లను బాధాకరమయిన శిక్ష నుండి కాపాడేది ఎవరు ? (28) ఓ ముహమ్మద్! (స) చెప్పండి. ఏ దైవం పై నయితే మేము విశ్వాసం కలిగి వున్నామో ఆయన అమిత దయాళువు. మేము ఆయన్నే నమ్ముకున్నాము. మార్గభ్రష్టులు ఎవరో మీకు అతి త్వరలోనే తెలిసి వస్తుంది. (29) ఓ ముహమ్మద్! (స.అ.సం) వారితో చెప్పండి.'' మీ బావులలోని నీరు భూమిలో ఇంకి పోతే దైవం తప్ప మీ కోసం తియ్యని నీటి చెలమల్ని ప్రవహింప చేసేది ఎవరు ? (30)

వివరణ : ఈ ఆయతులలో మనిషిని ఆలోచనకు పురి గొల్పడం జరిగింది. నీవు తిరుగాడుతూ వున్న ఈ భూమిని చూడు దాని నుండి నీవు ఉపాధిని పొందుతున్నావు. దీనిని నీ కోసం ప్రయోజనకరంగా చేసిన వాడు అల్లాహ్ యే. లేకుంటే ఈ భూమిలో భూకంపం ఎప్పుడయినా రాగలదు. అది మిమ్మల్ని భూమిలో పూడ్చి పెట్టగలదు. లేక గాలి, పెనుతుఫాను తెచ్చి మిమ్మల్ని సర్వనాశనం చేసి వేయగలదు. మీ పై నుండి ఎగురుతున్న పక్షుల్ని చూడండి. అల్లాహ్ యే వాటిని గాలిలో నిలిపి వుంచాడు. మీకున్న అన్ని వనరుల్నీ పరిశీలించి చూడండి. అల్లాహ్ గనక మిమ్మల్ని యాతనకు గురి చేయదలిస్తే మిమ్మల్ని రక్షించ గలిగేది ఎవరు ? మీ ఉపాధిని ఆయన ఆపివేస్తే మీకు ఉపాధి నిచ్చేది ఎవరు ? కాస్త శ్రద్ధగా గమనిస్తే విషయం అర్థం కాగలదు. అల్లాహ్ తప్ప మరే ప్రభువూ లేడని, అల్లాహ్ తప్ప కోరికలు తీర్చే వాడు ఎవరూ లేరని, అల్లాహ్ తప్ప కష్టాలను తీర్చే వారు ఎవరూ లేరని గ్రహించగలరు. తౌహీద్ (దేవుని ఏకత్వం) మాత్రమే ఒక నిరూపించబడిన వాస్తవం. తౌహీద్ ను అమలు చేయండి. షిర్క్ ను విడనాడండి.

## సూర అల్ ఖలమ్

**ఇది మక్కాలో అవతరించబడినది. దీనిలో రెండు రుకూాలు, 52 ఆయతులు వున్నాయి.**

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు. అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

పరిచయం : ఇది ఖలమ్ సూరా మక్కాలో అవతరించబడినది. అవతరణా క్రమంలో ఇది రెండవ సూరా. దైవ ప్రవక్త (సఅసం) పట్ల వ్యతిరేకత తీవ్రరూపం దాల్చినప్పుడు ఈ సూరా అవతరించింది. తిరస్కారులు, బహుదైవా రాధకులు ఆయన (సఅసం) ను పిచ్చివాడని అనసాగారు. దానికి జవాబుగా అల్లాహ్ సెలవిస్తున్నాడు. ''ఖుర్ఆన్ వంటి గ్రంథాన్ని సమర్పిస్తున్న వ్యక్తి. దాన్ని వివరిస్తున్న వ్యక్తి పిచ్చివాడు కాగలడా ? ఎంత మాత్రం కాదు. ప్రపంచంలోని మేధావులందరూ ప్రపంచంలోని విద్యావంతులు అందరూ కలిసినా ఖుర్ఆన్ కు జవాబు ఇవ్వలేరు. ఇటువంటి గ్రంథాన్ని సమర్పించే వ్యక్తి ఎంత మాత్రం పిచ్చివాడు కాదు. ఖుర్ఆన్ దైవగ్రంథం. దాన్ని సమర్పిస్తున్న వాడు దైవ ప్రవక్త. కాబట్టి హజ్రత్ ముహమ్మద్ (సఅసం) ను తిరస్కారులు, ముష్రికులు పిచ్చివాడు అని అనడం శుద్ధ పొరపాటు.

అల్లాహ్ వివరించిన రెండవ విషయం హజ్రత్ ముహమ్మద్ (స.అ.సం) నైతికత లో ఉన్నత స్థానం అలంకరించారు. ఆయన స్వభావం చాలా మంచిది. హజ్రత్ ఆయిషా (రజి) తో ఆయన (స.అ.సం) స్వభావం గురించి ప్రశ్నించబడినప్పుడు ఆమె చెప్పారు. (కాన ఖలఖల్ ఖుర్ఆన్) ఆయన స్వభావం ఖుర్ఆన్ కు అనుగుణంగా వుంది. అంటే ఖుర్ఆన్ లో మనం ఏదయితే చదువుతున్నామో దానినే మేము దైవప్రవక్త (స.అ.సం) జీవితంలో చూస్తున్నాము. హజ్రత్ ఆయిషా (రజి) గారి ఈ జవాబు గొప్ప ప్రాణి గురించి పైన చెప్పబడిన రెండు భావార్థాల పై ఆవరించి వుంది. (సహీహ్ ముస్లిం, కితాబుల్ ముసాఫిరీన్) అప్పటి తిరస్కారులు, ముష్రికుల పెద్ద పెద్ద సర్దారులు, అవిశ్వాసులు, దుర్మదత కలవారు, మోసగాళ్ళు, ఖురైషుల పెద్ద సర్దారు వలీద్ బిన్ ముగీరా అటువంటి వాడే, వలీద్ అసలు తండ్రి ముగీరా కాదు మరెవరో. ముగీరా భార్యకు అక్రమ సంతానం. 18 ఏళ్ళ తర్వాత భార్య కొడుకుని తన కుమారుని గా చేసుకున్నాడు. ఆ పిల్లవాడు పెద్దవాడయ్యాక తండ్రి మరణానంతరం ఆస్తి అంతటికీ యజమాని అయి, మక్కాకు పెద్ద సర్దారు అయ్యాడు. వాడు ఖుర్ఆన్‌ను తిరస్కరించగా అల్లాహ్ అతడ్ని గురించి, వీడు గొప్ప అవిశ్వాసి, నీతి లేనివాడు.

వ్యభిచారి సంతానం అన్న వాస్తవాన్ని బయట పెట్టాడు. అప్పుడు వీడు తన తల్లి దగ్గరకు వచ్చి అడిగాడు 'ముహమ్మద్ నాలోని 9 దోషాలు వెల్లడించాడు. అవన్నీ ఇప్పుడు నాలో వున్నాయి. కాని నేను అక్రమ సంతానం అన్నది అవునా, కాదా నీవే చెప్పాలి. ఈ విషయంలో నిజం ఏమిటో చెప్పు. లేకుంటే నిన్ను చంపివేస్తాను'' అప్పుడు అతని తల్లి నిజాన్ని వెల్లడించింది. '' నీ తండ్రి నపుంసకుడు, చాలా ఆస్తిపాస్తులు గలవాడు. నాకు సంతానం కలుగక పోతే ఈ ఆస్తి అంతా ఇతరుల పాలవుతుందని భయపడ్డాను. అందుచేత ఒక పశువుల కాపరితో జత కట్టాను. నీవు ఆ పశువుల కాపరికి పుట్టినవాడివి'' ఈ విషయం అప్పటి దాకా ఎవరికీ తెలియదు. ఖుర్ఆన్ అవతరించిన తర్వాత అందరికీ తెలిసిపోయింది. (సఫ్వతు త్తఫాసిర్)

ఇక ప్రజలముందు రెండు నమూనాలు ఉన్నాయి.

1) ఒక నమూనా దైవ ప్రవక్త (స.అ.సం) ఉత్తమమ గుణాలది గాను గలది. (2) రెండవ నమూనా నీతి మాలిన వారు, విశ్వాసం లేని వారయిన ఖురైష్ సర్దారులది. ప్రజలు గనక ముహమ్మద్ (స.అ.సం) అడుగుజాడలలో నడిస్తే ఇహపరాలలో సాఫల్యం పొందగలరు. ఒక వేళ ప్రజలు ఖురైషు సర్దారుల అడుగు జాడలలో నడవ గోరితే ఇహపరాలలో నాశనం అయిపోతారు. చివరలో దైవ ప్రవక్త (స.అ.సం) కు అల్లాహ్ తీర్పు వెలువడే వరకూ ధర్మ ప్రచార మార్గంలో ఎదురయ్యే కష్టాలను సహనంతో సహిస్తూ వుండమని హజ్రత్ యూనుస్ (అలై) మాదిరిగా సహనం కోల్పోవద్దని , అల్లాహ్ మీకు తప్పక సహాయ పడతాడని బోధించబడింది.

**1 నుండి 4 ఆయతుల అనువాదం**

నూన్. కలము సాక్షిగా మరియు అవి వ్రాసే దాని సాక్షిగా (1) ఓ ముహమ్మద్! నీ ప్రభువు కారుణ్యం వలన నీవు పిచ్చివాడవు కావు. (2) నిస్సందేహంగా నీ కోసం ఎన్నటికీ తరిగిపోని ప్రతి ఫలం, పుణ్యం వున్నాయి. (3) నీవు నైతికత యొక్క ఉన్నత శిఖరం పై గౌరవ స్థానం కలవాడివి (4)

سُورَةُ الْقَلَمِ مَكِّيَّةٌ

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

نٓ وَالْقَلَمِ وَمَا يَسْطُرُونَ ۝١ مَآ أَنتَ بِنِعْمَةِ رَبِّكَ بِمَجْنُونٍ ۝٢ وَإِنَّ لَكَ لَأَجْرًا غَيْرَ مَمْنُونٍ ۝٣ وَإِنَّكَ لَعَلَىٰ خُلُقٍ عَظِيمٍ ۝٤

**వివరణ :** నూన్-ఇది హురూఫె ముఖత్తిఆత్‌లోనిది. అల్లాహ్ కలంపై ప్రమాణం చేశాడు. అల్లాహ్ ఈ సూరాలో కలం పై ప్రమాణం చేయడాన్ని బట్టి దీనికి ప్రాముఖ్యత వుంది. దీనిని బట్టికలానికి గొప్ప ప్రాముఖ్యత నిరూపించబడుతూ వుంది. వలీద్ బిన్ ఉబాద (రజి) తన తండ్రి నుండి ఉల్లేఖిస్తున్నారు.'' ముహమ్మద్ (సఅ.సం) ఇలా చెబుతుండగా నేను విన్నాను. '' అల్లాహ్ అందరికన్నా ముందు కలాన్ని పుట్టించాడు. దాన్ని ఆదేశించాడు. ''వ్రాయి'' అందుచేత కలం ఇప్పటి వరకూ జరిగే దాన్నంతా వ్రాసింది'' (తిర్మిజి) కొందరు వ్యాఖ్యాతలు 'వల్ ఖలమ్ వమాయస్తురూన్' అంటే ఖుర్ ఆన్ అని అర్థం, అంటున్నారు.

ఖుర్‌ఆన్ అవతరింపబడే సమయంలో, దైవ ప్రవక్త (సల్లం) సహాబాలను పిలిచి వ్రాయించేవారు కాబట్టి దివ్య ఖుర్‌ఆన్ ఒక సురక్షిత గ్రంథం. తిరస్కారులు, ముష్రికులు ముహమ్మద్ (సల్లం) పై కొన్ని ఆక్షేపణలు చేశారు. వాటికి జవాబు గా అల్లాహ్ ఖుర్‌ఆన్ ను ఇచ్చాడు. తిరస్కారులు, ముహమ్మద్ ( సల్లం) ను పిచ్చివాడు అని చెప్పగా హజ్రత్ ముహమ్మద్ (సల్లం) పిచ్చివారుకాదు. జ్ఞానం కలవారు. బుద్ధిమంతులు, ఖుర్‌ఆన్ గ్రంధాన్ని ఆయన సమర్పిస్తున్నారు. అది యుక్తి, జ్ఞానాలతో సంపన్న మయినది అని ఖుర్‌ఆన్ సాక్ష్యమిస్తోంది. హజ్రత్, ముహమ్మద్ (సల్లం) ఉద్యమం కొన్ని రోజులలోనే అంతం అయిపోతుంది. ఆయన సఫలురు కాజాలరు. అని తిరస్కారులు అంటున్నారు. హజ్రత్ ముహమ్మద్ (సల్లం) ఉద్యమం ఎన్నటికీ అంతం కాదు. పైగా నిలదొక్కుకుని స్థిరపడుతుంది. కోట్లాది మంది దాని బోధనలను అమలు పరుస్తారు. దాని ప్రతిఫలం, పుణ్యాం, అంతిమ దినం వరకూ ఆయనకు లభిస్తూ వుంటుంది. ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు నమాజ్ చేస్తున్నారు. నిస్సందేహంగా దాని పుణ్యాం, ప్రతిఫలం దైవ ప్రవక్తకు కూడా లభిస్తూ వుంటుంది. దైవ ప్రవక్త ద్వారానే ముస్లింలకు నమాజ్ లభించింది. అని ఖుర్‌ఆన్ సాక్ష్యమిస్తోంది. కవులు, హస్త సాముద్రికుల లాగే మీరూ ఒక మామూలు మనిషి అని తిరస్కారులు అంటున్నారు. హజ్రత్ ముహమ్మద్ (సల్లం) నైతికతలో ఉన్నత స్థానం అలంకరించారు. వజ్రం ఎప్పుడూ ప్రకాశిస్తూ వున్నట్లుగానే హజ్రత్ ముహమ్మద్ (సల్లం) ఖియామత్ వరకు ప్రకాశిస్తూ వుంటారు. అని ఖుర్‌ఆన్ సాక్ష్యమిస్తోంది. హజ్రత్ ముహమ్మద్ (సల్లం) పేరు ప్రపంచ వ్యాప్తంగా అల్లాహ్ పేరుతో పాటుగా పలుకబడుతోంది. అజాన్‌లో అష్‌అల్లాయిలాహ ఇల్లల్లాహు వ అష్ హదు అన్నముహమ్మద రసూలుల్లాహ్ అని పలుకబడుతోంది. దాని అర్థం. అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరని సాక్ష్యమిస్తున్నాను. హజ్రత్ ముహమ్మద్ దైవ ప్రవక్త అని సాక్ష్యమిస్తున్నాను.

**5 నుండి 7 ఆయతుల అనువాదం**

فَسَتُبْصِرُ وَيُبْصِرُوْنَ ۙ
بِاَيِّيكُمُ الْمَفْتُوْنُ ۝ اِنَّ رَبَّكَ هُوَ اَعْلَمُ بِمَنْ ضَلَّ
عَنْ سَبِيْلِهٖ ۖ وَهُوَ اَعْلَمُ بِالْمُهْتَدِيْنَ ۝

అతి త్వరలో మీరు తెలుసుకుంటారు. కాఫిర్లూ తెలుసుకుంటారు. (5) మీలో ఎవరు పిచ్చివాళ్ళో (6) దైవ మార్గం నుండి దారి తప్పి వున్న వారెవరో నీ ప్రభువుకు బాగా తెలుసు. సన్మార్గం పై వున్న వారినీ ఆయన బాగా ఎరుగు (7).

**వివరణ :** ఖలమ్ సూరా అవతరణా క్రమంలో రెండవ సూరా, ఈ సూరాలో ధర్మం, అధర్మాల ఫలితం అతి త్వరలోనే ముందుకు రాగలదనీ, ముస్లింలే (అల్లాహ్‌కు విధేయులే) సఫలురవుతారన్న ఛాలెంజ్ చెయ్యబడింది. దీనికి కారణం ముస్లింల లీడరు దైవ ప్రవక్త. సచ్ఛీలుడు. కాఫిర్ల లీడర్ విశ్వాసం లేనివాడు. దుశ్శీలుడు.

ముస్లింలు సిరాతె ముస్తఖీం పై అంటే ఖుర్‌ఆన్ చూపిన మార్గం పై, కాఫిర్లు షైతాన్ మార్గం పై నడుస్తున్నారు. ఫలితంగా, క్రమ క్రమంగా ముస్లింల బలం పెరగసాగింది. అరేబియాలో బలవంతులు, శక్తి శీలురు అయిన హజ్రత్

హమ్‌జహ్ హ(జత్ ఉమర్, ముస్లింలయ్యారు. అటు అబేసీనియా రాజు ముస్లింలకు మిత్రుడయ్యాడు. ఇటు మదీనాలో ఇస్లాం వేగంగా వ్యాపించసాగింది. 15 ఏళ్ళలోపునే 313 ముస్లింలు బదరు యుద్ధంలో కాఫిర్ల వెయ్యి మంది సైన్యాన్ని ఓడించారు. అంటే కేవలం 15 ఎళ్ళలో ధర్మం, అధర్మాల మధ్య తీర్పు జరిగిపోయింది. ముస్లింలు ధర్మం పై వున్నారు. వారే విజయులు అవుతారని తేలిపోయింది. ఈనాడు ముస్లింలుసఫలురు కావడం లేదు కారణమేమిటి?

దీనికి జవాబు ఇది. అప్పటి ముస్లింలు ఖుర్‌ఆన్ కు దగ్గరయ్యారు. ఇప్పటి ముస్లింలు ఖుర్‌ఆన్ కు దూరం అయ్యారు. అప్పటి ముస్లింలు ఖుర్‌ఆన్ ను పఠించేవారు. ఖుర్ ఆన్ ను ఎరిగిన వారు. నేడు అధిక భాగం ముస్లింలు ఖుర్‌ఆన్‌ను పఠించరు. ఖుర్‌ఆన్ లో ఏమున్నదో ఎరుగరు. అప్పటి ముస్లింలు ఖుర్ ఆన్ లో ఏమున్నదో ఎరుగరు. ఇప్పటి ముస్లింలు ఖుర్‌ఆన్ చూపిన మార్గాన్ని అనుసరించారు. కాని ఈనాటి ముస్లింలుఖుర్‌ఆన్ చూపిన మార్గాన్ని వదలి కోర్కెల మార్గం అనుసరిస్తూన్నారు. కాబట్టి సఫలురు కావడం లేదు.

అల్లామా ఇఖ్‌బాల్ ఎంత బాగా చెప్పాడు.

వో జమానే మె మొఅజిజ్ థె ముసల్మాహోకర్
ఔర్ హం ఖ్వార్ హుయె తారికె ఖుర్ ఆహోకార్

ఆకాలంలో వారు ముసల్మానులయి గౌరవనీయులయ్యారు. మరి మనం ఖుర్‌ఆన్ విడిచి పరాభవ పాలయ్యాం. అప్పటి ముస్లింలు ఖుర్‌ఆన్ చూపిన సన్మార్గం పై ఆచరించసాగారు. మరి మనం ఖుర్‌ఆన్ చూపిన మార్గం, దాని బోధనలను విడిచి పెట్టాం. ఆ కారణంగా నేడు మనం అవమాన భరిత జీవితం గడుపుతున్నాం. రాబోయే మాటలు ఎంత నమ్మకంగా చెప్పబడుతున్నాయంటే, దాన్ని బట్టి ఖుర్ ఆన్ అల్లాహ్ గ్రంథం అనీ, దాని బోధనలు విజయవంతం అనడం లో సందేహంలేదనీ తెలుస్తోంది.

**8 నుండి 33 ఆయులు అనువాదం**

ఓ ముహమ్మద్! (సల్లం) నీవు ధిక్కరించే వారి మాట వినకు. (8) నీవు మెతక ధోరణి అవలంబిస్తే వారు మెత్తబడాలని కోరుతున్నారు. (9) అనేక ప్రమాణాలు చేసే నీచుడి మాటలలో చిక్కుకోవద్దు (10) తప్పులు వెదికే వాడూ, చాడీలు చెప్పేవాడు. (11) పరమ పిసినారి, హద్దు మీరిన హింసాదౌర్జన్యాలకు పాల్పడేవాడు (12) తలబిరుసు వాడు, నీచజాతి వాడు (13) అతడు బాగా ధనవంతుడు. చాలా మంది కుమారులు గలవాడయి నప్పటికీ (14) మా ఆయతులను చదివి వినిపించినప్పుడల్లా, ఇవన్నీపాతతరం వారి గాథలు అనేవాడు. (15) అతి త్వరలో మేము వాడి ముక్కున వాతబెడతాము. (16) తోటవాళ్ళను పరీక్షించినట్లుగానే మేము వాళ్ళనూ పరీక్షించాము. ఉదయం కాగానే పళ్ళుకోసుకుందాం

فَلَا تُطِعِ
الْمُكَذِّبِيْنَ ۞ وَدُّوْا لَوْ تُدْهِنُ فَيُدْهِنُوْنَ ۞ وَلَا
تُطِعْ كُلَّ حَلَّافٍ مَّهِيْنٍ ۞ هَمَّازٍ مَّشَّآءٍ بِنَمِيْمٍ ۞
مَّنَّاعٍ لِّلْخَيْرِ مُعْتَدٍ اَثِيْمٍ ۞ عُتُلٍّ بَعْدَ ذٰلِكَ
زَنِيْمٍ ۞ اَنْ كَانَ ذَا مَالٍ وَّبَنِيْنَ ۞ اِذَا تُتْلٰى عَلَيْهِ
اٰيٰتُنَا قَالَ اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ ۞ سَنَسِمُهٗ عَلَى
الْخُرْطُوْمِ ۞ اِنَّا بَلَوْنٰهُمْ كَمَا بَلَوْنَآ اَصْحٰبَ الْجَنَّةِ
اِذْ اَقْسَمُوْا لَيَصْرِمُنَّهَا مُصْبِحِيْنَ ۞ وَلَا يَسْتَثْنُوْنَ ۞
فَطَافَ عَلَيْهَا طَآئِفٌ مِّنْ رَّبِّكَ وَهُمْ نَآئِمُوْنَ ۞
فَاَصْبَحَتْ كَالصَّرِيْمِ ۞ فَتَنَادَوْا مُصْبِحِيْنَ ۞
اَنِ اغْدُوْا عَلٰى حَرْثِكُمْ اِنْ كُنْتُمْ صٰرِمِيْنَ ۞
فَانْطَلَقُوْا وَهُمْ يَتَخَافَتُوْنَ ۞ اَنْ لَّا يَدْخُلَنَّهَا

అని వారు ప్రమాణాలు చేసి మరీ చెప్పారు. (17) ఇన్షా అల్లాహ్(దైవం కోరితే)అని అనలేదు. (18) వారు నిద్రించి వుండగా నీ ప్రభువు తరపునుండి ఒక శాపంతోటకు తగిలింది. (19) అది కోయబడిన చేను వలె అయిపోయింది. (20) ఉదయం కాగానే వారు ఒకరినొకరు పిలువసాగారు.(21) మీరు పళ్ళు కోయాలంటే ఉదయాన్నే తోటకు చేరుకోండి. (22) ఇకవారు పరస్పరం గుసగుస లాడుతూ, తోటకు బయలు దేరారు. (23) ఈ రోజు ఫకీరు ఎవరూ తోటలో మీ వద్దకు రాకుండా చూసుకోండి. (24) (ఫకీర్లకు) ఏమీ ఇవ్వకూడదు. అని నిర్ణయించుకుని ఉదయాన్నే త్వరత్వరగా పళ్ళుకోయడం తమ వశంలోని పనే అన్నట్లుగాఅక్కడకువెళ్ళారు (25). కాని వారు తోటను చూసి మనం దారి తప్పాం. అనసాగారు. (26) లేదు దూరం చేయబడ్డారు. (27) వారిలో పుణ్యశీలుడయిన ఒకడు. ''మీరు దైవ నామ స్తోత్రం (తస్బీహ్)ఎందుకు పఠించరు ? అని మిమ్మల్ని అడిగాడు కదా ! (28) అప్పుడు చెప్పసాగారు. మన ప్రభువు పవిత్రుడు. నిస్సందేహంగా మనమే తప్పు చేశాము. (29) ఇక వారిలో ఒకరినొకరు నిందించుకోసాగారు. (30) మా పరిస్థితి విచారకరం. మేము తలబిరుసువార మయ్యాము అనడంలో సందేహం లేదు. (31) మా ప్రభువు, దీనికి బదులుగా మాకు ఇంతకంటే మేలయిన తోటను అనుగ్రహిస్తాడని ఆశిస్తున్నాం. మేము మా ప్రభువు వైపు మరలుతున్నాం. (32) చూడండి శిక్ష అంటే ఇలా వుంటుంది. పరలోక శిక్ష ఇంతకన్నా మించినది.
మీరు తెలుసుకుంటే ఎంతబాగుండేది (33)

الْيَوْمَ عَلَيْكُم مِّسْكِينٌ ۝ وَغَدَوْا عَلَىٰ حَرْدٍ قَادِرِينَ ۝
فَلَمَّا رَأَوْهَا قَالُوا إِنَّا لَضَالُّونَ ۝ بَلْ نَحْنُ
مَحْرُومُونَ ۝ قَالَ أَوْسَطُهُمْ أَلَمْ أَقُل لَّكُمْ لَوْلَا
تُسَبِّحُونَ ۝ قَالُوا سُبْحَانَ رَبِّنَا إِنَّا كُنَّا ظَالِمِينَ ۝
فَأَقْبَلَ بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ يَتَلَاوَمُونَ ۝ قَالُوا
يَا وَيْلَنَا إِنَّا كُنَّا طَاغِينَ ۝ عَسَىٰ رَبُّنَا أَن يُبْدِلَنَا
خَيْرًا مِّنْهَا إِنَّا إِلَىٰ رَبِّنَا رَاغِبُونَ ۝ كَذَٰلِكَ
الْعَذَابُ ۖ وَلَعَذَابُ الْآخِرَةِ أَكْبَرُ ۚ لَوْ كَانُوا
يَعْلَمُونَ ۝

వివరణ :

**తోటవాళ్ళ గాథ**

తోటవాళ్ళ గాథ ఇది. వారి తండ్రి తోటలో పండిన పంటను మూడు భాగాలు చేసేవాడు. ఒక భాగం పేదలకు దానం చేసేవాడు. రెండో భాగం ఇంటి వారికి వుంచుకొని మూడో భాగాన్ని తిరిగి పంట వేయడానికి ఖర్చు చేసేవాడు.

తండ్రి మరణానంతరం పిల్లలు ఇలా ఆలోచించారు. మనం పేదలకు ఎందుకివ్వాలి ? మనం పేదలకు ఇవ్వము. మనం జకాత్ ఇవ్వకూడదు. పంట అంతా మనమే అనుభవిద్దాం. వారిలోఒక సోదరుడు పుణ్యశీలి. ఇటువంటి నిర్ణయం సరికాదు. మన భాగం మనం తీసుకుని పేదల భాగాన్ని పేదలకు ఇవ్వాలి. మనం పేదల హక్కును కొల్లగొడితే అల్లాహ్ మన నుండి మన ఉపాధిని లాక్కుంటాడు. అన్నాడు. కాని అతని మాటను ఎవరూ పట్టించుకోలేదు. ఇలా సంప్రదించుకుని వీరు ఇటు ఇళ్ళలో నిద్రిస్తుండగా అటు తోటలో రాత్రి అల్లాహ్ శాపం అవతరించింది. తోట మొత్తం సర్వనాశనమయింది.

ఈ గాథను ప్రస్తావించి అల్లాహ్ సెలవిస్తున్నాడు. మక్కా వాసులారా ? అల్లాహ్ మిమ్మల్ని సుఖంగా వుంచాడు. వర్తకులుగా చేశాడు. సంపన్నులను చేశాడు. ఈ ఉపకారాలకు బదులుగా మీరు అల్లాహ్‌కు కృతజ్ఞులు అవ్వండి. అల్లాహ్‌ను ఆరాధించిచండి. అల్లాహ్‌కు సాటి కల్పించకండి.

హజ్రత్ ముహమ్మద్ (సల్లం) ఈ విషయాన్నే తెలియ చేస్తున్నారు. ఇందులోనే మీకు మేలు వుంది. మీరు గనక ముహమ్మద్ (సల్లం) మాటవినకపోతే, షిర్క్ బిద్అత్‌ల పనులు చేస్తూ పోతే మీరు ఇహపరాలలో సర్వనాశనం అవుతారు. తోటవాళ్ళు, పుణ్యశీలుడయిన తమ సోదరునిమాటను వినకుండా ఏవిధంగా నాశన మయ్యారో అదే విధంగా ముహమ్మద్ (సల్లం) మాటను వినకుండా మీరు నాశనం కాగలరు.

**34 నుండి 41 ఆయతుల అనువాదం.**

إِنَّ لِلْمُتَّقِينَ عِندَ رَبِّهِمْ جَنَّٰتِ
النَّعِيمِ ۝ أَفَنَجْعَلُ الْمُسْلِمِينَ كَالْمُجْرِمِينَ ۝
مَا لَكُمْ كَيْفَ تَحْكُمُونَ ۝ أَمْ لَكُمْ كِتَٰبٌ فِيهِ
تَدْرُسُونَ ۝ إِنَّ لَكُمْ فِيهِ لَمَا تَخَيَّرُونَ ۝ أَمْ لَكُمْ
أَيْمَٰنٌ عَلَيْنَا بَٰلِغَةٌ إِلَىٰ يَوْمِ الْقِيَٰمَةِ إِنَّ لَكُمْ
لَمَا تَحْكُمُونَ ۝ سَلْهُمْ أَيُّهُم بِذَٰلِكَ زَعِيمٌ ۝
أَمْ لَهُمْ شُرَكَاءُ فَلْيَأْتُوا بِشُرَكَائِهِمْ إِن كَانُوا
صَٰدِقِينَ ۝

నిస్సందేహంగా దైవానికిభయపడి జీవితం గడిపే వారి కోసం వారి ప్రభువు వద్ద వరాలతో కూడిన స్వర్గాలు వున్నాయి. విధేయులయిన వారి పర్యవసానం, అవిధేయుల మాదిరిగా చేయుమంటావా? (35) మీకేమి అయిపోయింది ? మీరెటువంటి నిర్ణయం తీసుకుంటున్నారా ? (36) మీ దగ్గర గ్రంథం ఏదయినా వుంది. దానిలో మీరిది చదువుతున్నారా ? (37) అందులో మీకు మీరు కోరినట్లుగానే లభిస్తుందని (38) లేక మరి మీరు ఆజ్ఞాపిస్తున్నదే మీకు లభించడానికి రుజువుగా మీ కోసం అంతిమ దినం నాడు మాతో ఒప్పందం ఏదయినా వుందా?(39) వారిని అడగండి, దానికి జామీను మీలో ఎవరున్నారు ? (40) లేక వారు సాటిగా నిలబెట్టిన వారెవరైనా వారి బాధ్యత వహించారా? అలా అయితే మీ భాగస్వాములను తీసుకురండి. మీరే గనక సత్యవంతులే అయితే (41)

వివరణ :

**ఈ విషయం న్యాయ విరుద్ధం**

మంచి వారి మరియు చెడ్డవారి పర్యవసానం ఒకే విధంగా ఉండటం బుద్ధికీ న్యాయానికీ వ్యతిరేకం. ఎవరు ఎటువంటి కర్మలు చేస్తారో అటువంటి ప్రతిఫలాన్నే పొందుతారు. విశ్వాసం, పుణ్యకార్యాల వాళ్ళు స్వర్గానికి పాపకార్యాలు చేసిన వాళ్ళు నరకానికి అర్హులు అవుతారు. ముహమ్మద్ (సల్లం) సందేశం అల్లాహ్ ఎదుట తలవంచడం, ఆయన్ని ఆరాధించడం అన్నదే. అల్లాహ్‌ను ఆరాధించడానికి ఆయన ఆజ్ఞకు తలవంచడానికి సిద్ధపడిన వారే ముస్లిములు. వారే ఇహపరాలలో సాఫల్యం పొందగలరు. ఇంకా ముహమ్మద్ (సల్లం)గారి ఈ సందేశాన్నిఅంగీకరించని వారు. ఇహపరాలలో అపజయం, విఫలతకు గురి అవుతారు. ఎందుకంటే, అల్లాహ్‌ను ఆరాధించే వారి మరియు విగ్రహాల్ని పూజించేవారి, అల్లాహ్‌కు కృతజ్ఞులయినవారి మరియు తిరస్కరించేవారి, అల్లాహ్‌కు విధేయులయిన వారి మరియు అల్లాహ్‌కు అవిధేయులయిన వారి పర్యవసానం ఒకేలా వుండదు.

### 42, 43 ఆయతుల అనువాదం

గడ్డురోజు వచ్చినప్పుడు, ప్రజలను సజ్దా చేయడానికి పిలువబడినప్పుడు వీరు సజ్దా చేయలేకపోతారు. (42) వీరి చూపులు వాలిపోయి వుంటాయి. అవమానం వారిని ఆవరిస్తూ వుంటుంది. వీరు ప్రపంచంలో సుఖసంతోషాలతో వున్నప్పుడు వీరిని సజ్దా చేయమని పిలుబడేది. కాని వీరు తిరస్కరిస్తూ వుండేవారు. (43)

يَوْمَ يُكْشَفُ عَنْ سَاقٍ وَّيُدْعَوْنَ
إِلَى السُّجُوْدِ فَلَا يَسْتَطِيْعُوْنَ ﴿٤٢﴾ خَاشِعَةً أَبْصَارُهُمْ
تَرْهَقُهُمْ ذِلَّةٌ ۖ وَقَدْ كَانُوْا يُدْعَوْنَ إِلَى السُّجُوْدِ
وَهُمْ سٰلِمُوْنَ ﴿٤٣﴾

**వివరణ :**

దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారని హజ్రత్ అబూసయీద్ ఖుద్రీ (రజి) తెలియచేస్తున్నారు. ''అంతిమ దినంనాడు అల్లాహ్‌ను చూసి విశ్వాసులయిన స్త్రీపురుషులు సజ్దాహ్‌లో పడి పోతారు. ఇతరులకు ప్రదర్శించడానికి, పేరు ప్రఖ్యాతుల కోసం సజ్దాలు చేస్తూ వుండిన వారు మాత్రమే మిగిలిపోతారు. వారు సజ్దా చేయాలనుకుంటారు. కాని వారి వీపులు బిగుసుకుపోతాయి.

**(బుఖారీ, కితాబుత్తఫ్సీర్, ముస్లిం కితాబుల్ ఈమాన్)**

ఖుర్ఆన్ మరియు హదీస్‌ల ద్వారా తెలుస్తోంది. ప్రపంచంలో అల్లాహ్‌ను చిత్తశుద్ధితో ఆరాధించిన వారు వెంటనే సజ్దాలో పడిపోతారు. ఇతరులలో ఆ శక్తి వుండదు. వారి ఆరాధనలో చిత్తశుద్ధి లేదు కేవలం ప్రదర్శన మాత్రమే. కనుక వారు అలాగే నిలబడి పోయి వుంటారు. కనుక మనం చేసే నమాజులలో ప్రదర్శనా బుద్ధితో, పేరుకోసం చేయడం కాక కేవలం అల్లాహ్ కోసమే చేయాలి. మనము కూడా ఇతరులకు ప్రదర్శించడం కోసం గనక చేసినట్లయితే అంతిమ దినం నాడు ఇతరులకుపట్టిన గతే మనకూ పడుతుంది.

### 44 నుండి 52 ఆయత్‌ల అనువాదం

కనుక, ఓ ప్రవక్తా ! ఈ గ్రంథాన్నిధిక్కరించే వారి విషయాన్ని నాకు వదిలేయ్. మేము క్రమక్రమంగా వారిని వినాశం వైపుకు వారికి ఏ మాత్రం తెలియకుండా తీసుకుపోతాను. (44) ఇంకా వారికి నేను గడువు మీద గడువు ఇస్తూ పోతాన. నా ఎత్తుగడ చాలా గొప్పది (45) వారి నుండి ధనం కోరుతున్నావా? వారిపై దాని భారం పెరుగుతూ పోతుండటానికి (46) లేక వీరు వ్రాస్తున్నట్లుగా వీరి వద్ద అగోచరజ్ఞానం వున్నదా (47) ఓ ముహమ్మద్ ! నీ ప్రభువు తీర్పువచ్చే వరకు ఓపిక పట్టు. హజ్రత్ యూనూస్ లాగా అయిపోకు అతడు విచారంలో మునిగి వుండి తన ప్రభువుకు మొరపెట్టుకున్నాడు. (48) అతని ప్రభువు అనుగ్రహం అతడ్ని ఆదుకోకపోయి వుంటే అతడు నింద్యార్హమయిన

فَذَرْنِيْ وَمَنْ يُّكَذِّبُ بِهٰذَا
الْحَدِيْثِ ۖ سَنَسْتَدْرِجُهُمْ مِّنْ حَيْثُ لَا يَعْلَمُوْنَ ﴿٤٤﴾ وَ
أُمْلِيْ لَهُمْ ۚ إِنَّ كَيْدِيْ مَتِيْنٌ ﴿٤٥﴾ أَمْ تَسْئَلُهُمْ أَجْرًا
فَهُمْ مِّنْ مَّغْرَمٍ مُّثْقَلُوْنَ ﴿٤٦﴾ أَمْ عِنْدَهُمُ الْغَيْبُ
فَهُمْ يَكْتُبُوْنَ ﴿٤٧﴾ فَاصْبِرْ لِحُكْمِ رَبِّكَ وَلَا تَكُنْ
كَصَاحِبِ الْحُوْتِ ۘ إِذْ نَادٰى وَهُوَ مَكْظُوْمٌ ﴿٤٨﴾ لَوْلَآ
أَنْ تَدٰرَكَهٗ نِعْمَةٌ مِّنْ رَّبِّهٖ لَنُبِذَ بِالْعَرَآءِ وَهُوَ
مَذْمُوْمٌ ﴿٤٩﴾ فَاجْتَبٰهُ رَبُّهٗ فَجَعَلَهٗ مِنَ الصّٰلِحِيْنَ ﴿٥٠﴾

وَإِن يَكَادُ الَّذِينَ كَفَرُوا لَيُزْلِقُونَكَ بِأَبْصَارِهِمْ لَمَّا سَمِعُوا الذِّكْرَ وَيَقُولُونَ إِنَّهُ لَمَجْنُونٌ ۝ وَمَا هُوَ إِلَّا ذِكْرٌ لِّلْعَالَمِينَ ۝

స్థితిలో విశాల మైదానంలో విసిరివేయబడేవాడు. (49) చివరకు అతని ప్రభువు అతనిని తన ప్రియతమునిగా చేసుకున్నాడు. అతడ్ని తన పుణ్యశీలురయిన దాసులలో చేర్చుకున్నాడు. (50) తిరస్కారులు ఈ హితబోధ అంటే ఖుర్‌ఆన్‌నువిని, నిన్ను వారి దృష్టి నుండి మరల్చుకునేవారు. ఇతడు నిజంగానే పిచ్చివాడు అంటారు. (51) వాస్తవానికి ఈ ఖుర్‌ఆన్ సకల ప్రపంచానికే ఒక హితబోధ. (52)

వివరణ :

అల్లాహ్‌యే గనక యూనుస్ (అ) కు తౌబాచేసే వేడుకునే సద్బుద్ధి నివ్వకపోతే, ఆయనప్రార్థనను స్వీకరించకపోతే ఆయన నీడ, ఆహారం కోసం లతలతో కూడిన చెట్లు నాటబడిన సముద్ర తీర ప్రాంతం బదులు ఏదయినా బంజరు నేలపై విసరి వేయబడేవారు. ఇంకా అల్లాహ్ దృష్టిలో ఆయన స్థాయి కూడ తగ్గిపోయి వుండేది. దుఆ స్వీకరించబడిన తర్వాత ఆయన మహమూద్ అయ్యాడు. అంటే ఆయన్ని ఆరోగ్యవంతునిగా దృఢంగా తయారు చేశాక తిరిగి ప్రవక్త పదవిని అనుగ్రహించి తన జాతివారి వైపుకు పంపడం జరిగింది.
(సూరయే సాఫ్ఫాత్ 147 వ పేజి చూడండి)
అందుచేత దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు, ''ఏ వ్యక్తీ, నేనుయూనుస్ బిన్ మతా కన్నా ఉత్తముడినని చెప్పకూడదు.
(సహీ ముస్లిం, కితాబ్ ఫజాయిల్, బాబ్ జిక్రెయూనుస్)
వలఖద్ ఫజ్జల్‌నా బఅజన్నబయ్యీన అలా బఅజ్ (బనీఇస్రాయయీల్ - ఆయత్ 55) మేము కొందరు ప్రవక్తలకుకొందరి పై విశిష్ఠతను ప్రసాదించాము'' కాబట్టి ఈ వాస్తవం గురించి కూడ ఎటువంటి అనుమానం లేదు. అయితే దైవప్రవక్త (సల.సం) సెలవిచ్చారు. ''(లా తఖయ్యరు ఫీ మిం బైనిల్ అంబియా)
సహీహ బుఖారీ, కితాబుత్తఫ్సీర్, సూరయె ఆరాఫ్)
''మీరు నాకు ప్రవక్తలలో శ్రేష్ఠత నివ్వకండి'' అందువలన ఒకరిపై మరొకరికి గల శ్రేష్ఠతనుతిరస్కరినట్లు కాదు. కాని ఇది, ఉమ్మత్‌కు దైవ ప్రవక్తలపట్ల వినయం, గౌరవం ప్రకటించడం కొరకు నేర్పబడింది. మీకు అన్న విషయాలు తెలియవు. ఏయే తేడాల కారణంగావారిలో ఒకరిపై మరొకరికి విశిష్ఠత లభించిందో దానికి సంబంధించిన పూర్తి జ్ఞానం మీకు లేదు. కాబట్టి నా విశిష్ఠతను కూడా ఇతర ప్రవక్తలను అగౌరవపరచే విధంగా ప్రకటించకండి.
(ఫత్‌హుల్ ఖదీరుల్ షౌకానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్, పేజి, 145, అల్‌బఖరహ్)
అనంతకరుణామయుడు, అపారకృపాశీలుడు అయినఅల్లాహ్‌పేరుతో ప్రారంభిస్తున్నాను.

# సూరతుల్‌హాఖ

**ఇది మక్కాలో అవతరించబడినది. దీనిలో రెండు రుకూలు, 52 ఆయతులు వున్నాయి.**

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు. అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

పరిచయం : ఇది మక్కీసూరా, మక్కా జీవితపు ఆరంభకాలంలో అవతరించబడినది.

అల్‌హాఖ అంటే అంతిమ దినం. దానికి సంబంధించిన అగోచర వార్తలన్నీ ఆరోజు నిరూపించబడతాయి. స్వయంగా అంతిమ దిన ఉనికిని నిరూపించబడుతుంది. దాసుల కర్మలకు ప్రతిఫలం ఆరోజు తప్పనిసరి అని రుజువుచేయబడుతుంది.

కొందరు వ్యాఖ్యాతలు వ్రాశారు. అరబ్బులు ఎదుటి వాని హృదయంలో ఒక విషయాన్ని తెలుసుకునే ఆసక్తిపుట్టించగోరితే వారు మొదట ఆ విషయాన్నిముక్తసరిగా ప్రస్తావిస్తారు. తర్వాత దానిని వివరంగా తెలుపుతారు. తద్వారా ముందుగా ప్రస్తావించబడుతున్న విషయం చాలా గొప్ప విషయం అన్న సంగతి అతడి మస్తిష్కంలో నాటుకోవాలి. ఆ తర్వాత దాని భావన అతడి మనోమస్తిష్కాలను హత్తుకు పోయేల దాన్ని వివరంగా ప్రస్తావించాలి. ఇక్కడ కూడా ఖియామత్ ప్రస్తావన ముందు ముక్తసరిగా ఆ తర్వాత సవివరంగా వచ్చింది. ఈ లక్ష్యం కోసమే.

''అల్‌ఖారిఅ'' కూడా ప్రళయదినంపేరే. అది తన భయంకరమయిన సంఘటనల ద్వారా ప్రజల్ని అల్లకల్లోల పరుస్తుంది. గడగడలాడిస్తుంది. కొందరు వ్యాఖ్యాతల దృష్టిలో ఖారిఅ అంటే దివ్యఖుర్‌ఆన్. అందువల్లదైవ ప్రవక్త (సల్లం). దీని ఆయతులు చదివి ప్రజలను భయపెట్టేవారు. వారి ఏమరుపాటుకు వారిని కుదిపి వేసేవారు.

తిరస్కారులు, ఖురైషుల వలెనే సమూద్ జాతి, ఆద్ జాతి వారు కూడ ప్రళయదినాన్ని ధిక్కరించారు. సమూద్ జాతి వేరు ఒక పెద్ద కేకతో నాశనంచేయబడ్డారు. ఈ జాతి వారు సిరియా మరియు హిజాజ్‌ల మధ్య హజజ్ అనే పేరుగల ప్రాంతంలో నివసించారు. అది ఇప్పుడు మద్‌యనె సాలిహ్ పేరుతో పిలువబడుతోంది. సౌదీ అరేబియా పట్టణం ''అల్‌అలా'' కు కేవలం కొన్ని మైళ్ళ దూరంలో వుంది. ఆద్‌జాతి తీవ్రమయిన తుఫాను ద్వారా నాశనం చెయ్యబడింది. వీరు అమ్మాన్ మరియు హజర్ మౌతే (యమన్) మధ్యగల ఎడారి ప్రాంతం ''అహ్‌ఖాఫ్'' లో నివసించారు. (తయ సరుర్రహ్మాన్ లి బయానుల్ ఖుర్‌ఆన్, 1631 వ పేజి) నిశ్చయంగా జరగనున్నది.

**1 నుండి 12 ఆయతుల అనువాదం**

(1) ఆ నిశ్చయంగా జరిగేది ఏమిటి ?(2)ఆ నిశ్చయంగా జరిగేది ఏమిటో నీకేమి తెలుసు (3) సమూద్, ఆద్ (జాతులు)... యాతనను ధిక్కరించారు. (4) సమూద్ జాతి ఒక బ్రహ్మాండమయిన పిడుగు పాటుకు నాశనం అయ్యారు. (5) ఇక ఆద్ జాతిఅయితే ఒక పెనుతుఫానుకు నాశనం అయ్యారు. (6) అల్లాహ్ ఆ యాతనను ఎడతెగకుండా ఏడు రాత్రులు, ఎనిమిది పగళ్ళు, వారిపై కొనసాగించాడు. నీవు అక్కడ వుండి

(٦٩) سُورَةُ الْحَاقَّةِ مَكِّيَّةٌ (٨٠)

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الْحَاقَّةُ ۝ مَا الْحَاقَّةُ ۝ وَمَا أَدْرٰىكَ مَا الْحَاقَّةُ ۝

كَذَّبَتْ ثَمُوْدُ وَعَادٌ بِالْقَارِعَةِ ۝ فَأَمَّا ثَمُوْدُ

فَأُهْلِكُوْا بِالطَّاغِيَةِ ۝ وَأَمَّا عَادٌ فَأُهْلِكُوْا بِرِيْحٍ

صَرْصَرٍ عَاتِيَةٍ ۝ سَخَّرَهَا عَلَيْهِمْ سَبْعَ لَيَالٍ وَّثَمٰنِيَةَ

أَيَّامٍ حُسُوْمًا فَتَرَى الْقَوْمَ فِيْهَا صَرْعٰى كَأَنَّهُمْ

أَعْجَازُ نَخْلٍ خَاوِيَةٍ ۝ فَهَلْ تَرٰى لَهُمْ مِّنْ

بَاقِيَةٍ ۝ وَجَآءَ فِرْعَوْنُ وَمَنْ قَبْلَهٗ وَالْمُؤْتَفِكٰتُ

వుంటే చూసేవాడివి. నరకబడిన ఖర్జూరపు మొద్దుల వలె చెల్లాచెదురుగా పడి వున్నారు. (8) ఫిరౌన్ మరి యు అతని ముందు గతించిన వారు, తిరగబడి పోయిన బస్తీల వారు పెద్ద నేరానికి పాల్పడ్డారు. (9) వారు తమ ప్రభువు పంపిన ప్రవక్తల పట్ల అవిధేయత చూపారు. అందువల్ల అల్లాహ్ వారిని కఠిన శిక్ష కు పట్టుకున్నాడు. (10) తుఫాను వచ్చి నీరు బాగా వచ్చినప్పుడు మేము మిమ్మల్ని నావలో ఎక్కించాము. (11) తద్వారా అది మీకొక జ్ఞాపికగా చేయాలని మరియు గుర్తించుకునే చెవులు దానిని గుర్తుంచుకోవాలని (12)

بِالْخَاطِئَةِ ۝ فَعَصَوْا رَسُوْلَ رَبِّهِمْ فَاَخَذَهُمْ اَخْذَةً
رَّابِيَةً ۝ اِنَّا لَمَّا طَغَا الْمَآءُ حَمَلْنٰكُمْ فِي الْجَارِيَةِ ۝
لِنَجْعَلَهَا لَكُمْ تَذْكِرَةً وَّتَعِيَهَآ اُذُنٌ وَّاعِيَةٌ ۝

**వివరణ :** ఈ ఆయతుల ఉద్దేశ్యం ప్రళయ దినభయంకరత్వం, శిక్షను గురించి, భయం పుట్టించడం. ప్రజలు మేల్కొల్పబడి శిక్షా బహుమానాలను విశ్వసించసాగాలి ప్రళయ దినం గురించి చెప్పబడింది. ప్రజలారా ! ప్రళయ దినాన్ని మీరు తిరస్కరించకండి. అది తప్పక వచ్చి తీరుతుంది. ప్రళయ దినాన్నీ, ప్రవక్తనూ తిరస్కరించిన వారు ఎంతో బాధాకరమయిన గుణపాఠంతో కూడిన శిక్షతో నాశనం చెయ్యబడ్డారు. మీ పర్యవసానం కూడ ఆ విధంగానే అవుతుందేమో జాగ్రత్త. అరబ్ జాతి పరమ అజ్ఞానం, పరలోకం, పరలోకం పట్ల తీవ్ర ఏమరుపాటుకు గురయిన జాతి, నిర్లక్ష్య వైఖరి గల జాతి, ప్రళయ దినం గురించి పదే పదే నిరంతరం ప్రస్తావించడం అవసరం అయింది. వారిలో భయం పుట్టుకు రావాలి. ఒక జాతిని సజీవం, చైతన్యవంతం చేసి ఆచరణకు పురిగొల్పాలంటే భయం అవసరం. భయం లేకుండా ఒక జాతి సంస్కరణ సాధ్యం కాదు.

### 13 నుండి 24 ఆయతుల అనువాదం

తిరిగి మరొకసారి శంఖం ఊదబడినప్పుడు (13) భూమి, పర్వతాలకు ఎత్తి ఒక దెబ్బతో నుజ్జునుజ్జు చేసి వేయడం జరుగుతుంది. (14) ఆరోజు నిశ్చయంగా జరుగబోయేది (ప్రళయం) సంభవిస్తుంది. (15) ఆకాశం బద్దలవుతుంది. దాని బంధనాలు వదులులయిపోతాయి. (16) మరియు దైవదూతలు దాని అంచులపై దిగి వస్తారు. మీ ప్రభువు పీఠాన్ని (అర్ష్) ఆ రోజు 8 మంది దూతలు ఎత్తుకుంటారు. ఆ రోజు మీరంతా ప్రజల ముందు నిలుపబడుతారు. (17) సారం లేని మీ మాట ఏదీ దాచబడదు. (18) అప్పుడు తన కర్మల పత్రాన్ని కుడి చేతి ఇవ్వబడిన వాడు అంటాడు. ''చూడండి, నాకర్మల పత్రాన్ని చదవండి. (19) నా లెక్కలు చూపవలసి వస్తుందని నేను నమ్మేవాడిని. అంతిమ దినం రోజు లెక్క తీసుకోవడం తప్పక జరుగుతుందని నమ్మేవాడిని (20)

فَاِذَا نُفِخَ فِي الصُّوْرِ نَفْخَةٌ وَّاحِدَةٌ ۝ وَّ حُمِلَتِ
الْاَرْضُ وَالْجِبَالُ فَدُكَّتَا دَكَّةً وَّاحِدَةً ۝
فَيَوْمَئِذٍ وَّقَعَتِ الْوَاقِعَةُ ۝ وَانْشَقَّتِ السَّمَآءُ فَهِيَ
يَوْمَئِذٍ وَّاهِيَةٌ ۝ وَّالْمَلَكُ عَلٰٓى اَرْجَآئِهَا ۚ وَيَحْمِلُ
عَرْشَ رَبِّكَ فَوْقَهُمْ يَوْمَئِذٍ ثَمٰنِيَةٌ ۝ يَوْمَئِذٍ
تُعْرَضُوْنَ لَا تَخْفٰى مِنْكُمْ خَافِيَةٌ ۝ فَاَمَّا مَنْ اُوْتِيَ
كِتٰبَهٗ بِيَمِيْنِهٖ ۙ فَيَقُوْلُ هَآؤُمُ اقْرَءُوْا كِتٰبِيَهْ ۝
اِنِّيْ ظَنَنْتُ اَنِّيْ مُلٰقٍ حِسَابِيَهْ ۝ فَهُوَ فِيْ عِيْشَةٍ
رَّاضِيَةٍ ۝ فِيْ جَنَّةٍ عَالِيَةٍ ۝ قُطُوْفُهَا دَانِيَةٌ ۝
كُلُوْا وَاشْرَبُوْا هَنِيْٓـًٔا بِمَآ اَسْلَفْتُمْ فِي الْاَيَّامِ
الْخَالِيَةِ ۝

ఇక అతడు పసందయిన సుఖభోగాలలో వుంటాడు. ఇక అతడు పసందయిన సుఖభోగాలలో వుంటాడు. (21) వైభవోపేతమయిన స్వర్గంలో (22) దానిలో పండ్ల గుత్తులు వ్రేలాడుతూ వుంటాయి. (23) జీవితంలో నీవు చేసిన కర్మలకు ఫలితంగా హాయిగా తిను. త్రాగు. అని చెప్పబడుతుంది. (24)

**వివరణ :** సహీహ హదీసుల ద్వారా తెలుస్తోంది. అందరికన్నా ముందు అల్లాహ్ మాత్రమే ఉన్నాడు. మిగిలినదంతా శూన్యం. తర్వాత ఒక సమయం వచ్చింది. దైవ పీఠం నీటిపై వుంది ఆయన పీఠం ఎంత పెద్దదంటే అదిభూమి ఆకాశాలను ఆవరించివుంది. మరి దాన్ని ప్రళయ దినం నాడు ఎత్తుకునే దైవ దూతలుఎక్కడ నిలబడతారు? ఈ విషయాలన్నింటి గురించి మీరు హైరానా పడనవసరం లేదు. హైరానాపడినా ఏమీ ప్రయోజనం లేదు. మీ మేధకు అంత స్తోమత లేదు. మనం కేవలం అల్లాహ్ తెలిపిన విషయాన్ని విశ్వసిస్తున్నాం. దానిలో హెచ్చుతగ్గులు చేయవలసిన అవసరం లేదు. ఎటువంటి అర్థాన్నికల్పించవలసిన పనీ లేదు.

హజ్రత్ అబు జర్ (రజి) తెలియచేస్తున్నారు. ''నేను దైవప్రవక్త (సల్లం) తో అడిగాను. దైవ ప్రవక్తా ! మన ప్రభువయినదైవం ప్రాణుల్ని పుట్టించకముందు ఏమి ఉండేది'' అని. ఆయన సల్లం సెలవిచ్చారు. ''అమా'' దానిక్రింద ఏమీ లేదు. దాని పైనా ఏమి లేదు. అపుడు ఆయన తన పీఠాన్ని నీటిపై సృష్టించాడు. ఉల్లేఖకుడు తెలియచేస్తున్నారు.''అమా'' అంటే అర్థం దానితో పాటు మరే వస్తువూ లేదు. (అహ్మద్, తిర్మిజి.)

ఆయన (సల్లం) సెలవిచ్చారని ఉమర్‌బిన్ హుసైన్ (రజి) అంటున్నారు. అల్లాహ్ ఉన్నాడు. అంతకుముందు ఏదీ లేదు. ఆయన పీఠం నీటిపై వుంది. ఆయన ప్రతి దానినీ (లూహె మహ్‌ఫూజ్ పై ) సురక్షితమైన చోట వ్రాసివుంచాడు. తర్వాత ఆయనభూమీ ఆకాశాలను సృష్టించాడు. (బుఖారి)

కుడిచేతిలో కర్మల పత్రం లభించడం అంటే దైవ దర్బారులో విముక్తి పొందాడు. దైవ కారుణ్యానికి అర్హుడు అయ్యాడు. అతడు సంతోషం గా తన రిజల్టును చూపిస్తాడు. (తయస్సురుల్ ఖుర్‌ఆన్ 579 వ పేజి)

అల్లాహ్ మన ప్రభువు సృష్టికర్త, యజమాని ఆయనే. మనకు ఎన్నో వరాలను ఆయనే ఇచ్చాడు. అనేక యోగ్యతలను ఇచ్చాడు. మరి ఇచ్చేవాడు మా యోగ్యతలనుఎలా వుపయోగించావు ? కృతజ్ఞత చూపావా ? లేక తిరస్కరించావా ? జీవితాన్ని విధేయతలో గడిపావా? అవిధేయతలోగడిపావా ? లెక్కచూపు అని అడుగడా ? అల్లాహ్ ఎదుట లెక్క చూపవలసి వుంది. బాధ్యతాయుతంగా జీవితం గడిపిన వ్యక్తి తప్పక మంచి పనులు చేస్తాడు. అల్లాహ్‌నుసంతోష పరుస్తాడు. అల్లాహ్ అతనిని స్వర్గంలో ప్రవేశింప చేస్తాడు.

25 నుండి 37 ఆయతుల అనువాదం.

కర్మల పత్రాన్ని ఎడమ చేతికి ఇవ్వబడిన వాడు, ''అయ్యో నా కర్మల పత్రం ఇవ్వక పోయినా బాగుండేది'' అంటాడు. (25) నా లెక్క ఏమిటో నాకు తెలియక పోయేది. (26) నా మరణం నా తీర్పు చెప్పేస్తే బాగుండేది. అంటే తిరిగి బ్రతికింపబడక పోయేవాణ్ణి. (27) ఈనాడు నాఆస్తి నాకు పనికి రాకుండా పోయింది. (28) అయ్యో నా రాజ్యం మట్టిలో కలిసిపోయ్యింది. (29) అతడ్ని పట్టుకొని మెడలో ఇనుప గొలుసు వేయమని ఆజ్ఞాపించబడుతుంది. (30)

وَاَمَّا مَنْ اُوْتِيَ كِتٰبَهٗ بِشِمَالِهٖ ۙ
فَيَقُوْلُ يٰلَيْتَنِيْ لَمْ اُوْتَ كِتٰبِيَهْ ۚ وَلَمْ اَدْرِ مَا
حِسَابِيَهْ ۚ يٰلَيْتَهَا كَانَتِ الْقَاضِيَةَ ۚ مَا
اَغْنٰى عَنِّيْ مَالِيَهْ ۚ هَلَكَ عَنِّيْ سُلْطٰنِيَهْ ۚ
خُذُوْهُ فَغُلُّوْهُ ۙ ثُمَّ الْجَحِيْمَ صَلُّوْهُ ۙ ثُمَّ فِيْ
سِلْسِلَةٍ ذَرْعُهَا سَبْعُوْنَ ذِرَاعًا فَاسْلُكُوْهُ ۚ

إِنَّهُۥ كَانَ لَا يُؤْمِنُ بِٱللَّهِ ٱلْعَظِيمِ ۝ وَلَا يَحُضُّ عَلَىٰ طَعَامِ ٱلْمِسْكِينِ ۝ فَلَيْسَ لَهُ ٱلْيَوْمَ هَٰهُنَا حَمِيمٌ ۝ وَلَا طَعَامٌ إِلَّا مِنْ غِسْلِينٍ ۝ لَّا يَأْكُلُهُۥٓ إِلَّا ٱلْخَٰطِـُٔونَ ۝

తర్వాత అతడ్ని నరకాగ్ని లోకి నెట్టడం జరుగుతుంది. (31) ఇంకా అతడ్ని 70 గజాల పొడవయిన సంకెలలో బంధించండి. (32) ఈ వ్యక్తి అల్లాహ్‌ను విశ్వసించేవాడు కాదు. (33) దీనుడి (నిరుపేద) కి అన్నం పెట్టమని ప్రోత్సహించేవాడు కాదు(34) కాబట్టి ఇక్కడ కూడా అతనిపట్ల జాలి చూపే వాడూ ఎవరూ లేరు. (35) అతడి కోసం చీము తప్ప మరే ఆహారము లేదు.(36) దానిని పాపులు తప్ప మరెవరూ తినరు. (37)

**వివరణ**

స్వర్గంలో వేర్వేరు తరగతుల స్వర్గాలు వుంటాయి. ప్రతి తరగతికి మధ్య ఎంతో దూరం వుంటుంది. ముజాహిద్‌ల గురించి దైవ ప్రవక్త(సల్లం)సెలవిచ్చారు. ''స్వర్గంలో వంద తరగతులున్నాయి. అవి దైవ మార్గంలో జిహాద్ చేసిన వారి కోసం సిద్ధం చెయ్యబడ్డాయి. రెండు తరగతుల మధ్య భూమ్యాకాశాలంత దూరం వుంటుంది.''
(సహీహ్ ముస్లిం కితాబుల్ అమారహ్, సహీహ్ బుఖారీ కితాబుల్ జిహాద్)

అరబ్బులు, తిరస్కారం మరియు పరలోకం పట్ల ఏమరుపాటు కారణంగా ఎంతో కఠిన హృదయులు, జాలి లేని వారు అయిపోయారు. పేదలు, నిరాధారులు, అనాధల కోసం వారి హృదయాలలో ఆవగింజంత అయినాచోటులేదు. అల్లాహ్ వారికి గట్టి వార్నింగ్ ఇచ్చాడు. వారు నరకంలో అగ్నిలో మాడ్చబడుతూ ఏడుస్తూ, బ్రతిమాలుతూ ఉన్నప్పుడు వారిపై ఎవరూ జాలి దల్చరు. ఎందుకంటే ప్రపంచలో వారు ఏ నిరుపేద అన్నం పెట్టలేదు. ఏ అనాధ పట్ల కూడా జాలి చూపలేదు. నిరాశ్రయులయిన వారికి వారు ఆశ్రయం ఇవ్వలేదు. సిరిసంపదల పూజారులు, హోదాలను కోరుకునే వారు. మానవత్వం పట్ల వారికి ఏ మాత్రం అభిమానం లేదు. ఈ నరకం, దాని శిక్ష ఇటువంటి రాతి గుండె కల వారి కోసమే వున్నాయి. ఈ ఆయతుల ద్వారా అల్లాహ్ ప్రజలలో ప్రేమాభిమానాలు జనింపచేయగోరుతున్నాడు. తద్వారా ఒక మనిషి పై మరో మనిషి జాలి చూపాలని.

**38 నుండి 43 ఆయతుల అనువాదం**

فَلَآ أُقْسِمُ بِمَا تُبْصِرُونَ ۝ وَمَا لَا تُبْصِرُونَ ۝ إِنَّهُۥ لَقَوْلُ رَسُولٍ كَرِيمٍ ۝ وَمَا هُوَ بِقَوْلِ شَاعِرٍ ۚ قَلِيلًا مَّا تُؤْمِنُونَ ۝ وَلَا بِقَوْلِ كَاهِنٍ ۚ قَلِيلًا مَّا تَذَكَّرُونَ ۝ تَنزِيلٌ مِّن رَّبِّ ٱلْعَٰلَمِينَ ۝

లేదు. మీరు చూస్తున్న వాటిపై ప్రమాణం చేస్తున్నాను. (30) ఇంకా మీరు చూడని వాటి పై కూడా (39) ఈ ఖుర్‌ఆన్ ఒక మహనీయ ప్రవక్త తెచ్చిన సందేశం (40) ఏ కవి చెప్పిన మాటా కాదు. మీరు విశ్వసించేది చాలా తక్కువ (41) ఇంకా ఇది ఏ జ్యోతిష్కుని మాటా కాదు. మీరు శ్రద్ధ వహించేది చాలా తక్కువ. (42) ఇది సకల లోకాల ప్రభువు తరపున నుండి అవతరింప చేయబడింది. (43)

**వివరణ :**

ఈ దివ్య ఖుర్‌ఆన్ ఎవరైనా కవి, జ్యోతిష్కుని వాక్కు కాదు. సకాలలోకాల ప్రభువు వాక్కు . గౌరవనీయుడయిన దైవప్రవక్త దానిని మీ ఎదుటకు దైవ వాణిగా సమర్పిస్తున్నాడు. ఇందుకోసం సృష్టి లోని అన్ని వస్తువుల పై ప్రమాణం చేయబడుతూ వుంది. కాబట్టి మనిషి ఈ విషయాలలో శ్రద్ధ చూపాలి. ఖుర్‌ఆన్ ను గౌరవించాలి. వస్సద్

అహ్మద్ లో హ(జత్ ఉమర్ (రజి) ఉల్లేఖనం వుంది. ఇస్లాం స్వీకరించక ముందు ఒక రోజు నేను దైవ ప్రవక్తనుసతాయించడానికి ఇంటి నుండి బయలు దేరాను. ఆయన నాకంటే ముందు మస్జిదె హరాం అంటే కాబాలో ప్రవేశించి వున్నారు. నేను చేరే సరికి ఆయన నమాజులో సూరయె హాఖ పఠిస్తున్నారు. నేను ఆయన వెనుక నిలబడ్డాను. ఆయన పఠిస్తున్నది వినసాగాను. ఖుర్ఆన్ వంటి గొప్ప వాణిని విని ఆశ్చర్యపోతున్నాను.

ఆకస్మాత్తుగా, ఖురైషులు చెపుతున్నట్లుగా ఈ మనిషి తప్పకుండా కవి అయి ఉంటాడు. అని మనసుకు తట్టింది. వెంటనే దైవ ప్రవక్త నోటి నుండి ఈ పదాలు వెలువడ్డాయి. ''ఇది దైవప్రవక్త వాక్కు ఏ కవి యొక్క వాక్కూ కాదు'' నేను మనసులో అనుకున్నాను. ఒక వేళ ఇతడుకవి కాకపోతే తప్పకుండా జ్యోతిష్యుడు అయివుంటాడు. తిరిగి అప్పుడే దైవప్రవక్త నోటి నుండి ఈ పదాలు వెలువడ్డాయి'' ఇంకా ఇది ఏ జ్యోతిష్యుని వాక్కు కాదు. మీరు చాలా తక్కువ ఆలోచిస్తారు. ఇదైతే సకల లోకాల ప్రభువు తరపునుండి అవతరించబడింది.''ఇదివిన్న తర్వాత నా మనస్సు పై ప్రభావం పడింది నేను కాస్తంత ప్రభావితుడ్ని అయ్యాను.''

హ(జత్ ఉమర్ (రజి) గారి ఈ ఉల్లేఖనం ద్వారా ఈ సూరా ఆయన ఇస్లాం స్వీకరించక ముందే అవతరించబడిందని తెలుస్తోంది. ఎందుకంటే ఈ సంఘటన జరిగిన కొంత కాలం వరకూ ఆయన విశ్వాసం ప్రకటించలేదు. ఇటువంటి సంఘటనలే ఆయన్ని ఇస్లాం పట్ల ప్రభావితం చేస్తూ వచ్చాయి. చివరికి ఆయన సోదరి ఇంట్లోనే ఆయన హృదయం పై చివరి దెబ్బపడింది. దానితో మూసుకుపోయి వున్న ఆయన హృదయ కవాటాలు తెరుచుకున్నాయి. ఆయన కలిమా పఠించి ముస్లిం అయ్యారు.

**44-47 ఆయతుల అనువాదం**

ఇంకా ఈ ప్రవక్త (సల్లం) గనుక ఏదయినా అబద్ధాన్ని కల్పించి మాకు ఆపాదిస్తే (**44**) మేమతని కుడి చేయిని పట్టుకుంటాము. (**45**) అతని మెడ నరాన్ని కోసి వేస్తాము. (**46**) ఇక మిమ్మల్ని ఈ పని నుండి ఆపేవాడు మీలో ఎవరూ ఉండరు (**47**).

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ
الْاَقَاوِيْلِ ۙ لَاَخَذْنَا مِنْهُ بِالْيَمِيْنِ ۙ ثُمَّ
لَقَطَعْنَا مِنْهُ الْوَتِيْنَ ۖ فَمَا مِنْكُمْ مِّنْ اَحَدٍ
عَنْهُ حٰجِزِيْنَ

చెప్పదలచుకున్న అసలు విషయం ఏమంటే దైవప్రవక్త (సల్లం) కు తన తరపు నుండి వహీ (దైవ సందేశం) లో ఏమయినా హెచ్చుతగ్గులు చేసే అధికారం లేదు. ఒక వేళ ఆయన అలా చేసినట్లయితే మేము ఆయనను కఠినంగా శిక్షిస్తాము, అన్నదే. కాని ఈ విషయాన్ని ఈ ధోరణిలో చెప్పడం జరిగింది. దాని వల్ల కళ్ళెదుట ఈ దృశ్యం మెదులుతుంది. ఒక బాదుషా చే నియమింపబడిన అధికారి బాదుషా పేరుతో ఏదయినా మోసం చేసినట్లయితే బాదుషా అతడి చేయి పట్టుకుని అతడి తల తీయించేస్తాడు. కాబట్టి దైవ ప్రవక్త తన తరపున ఏ మాటా చెప్పడు. వచ్చిన వహీని యథాతథంగా వినిపిస్తాడు.

**48-52 ఆయతుల అనువాదం**

మరియు ఈ ఖుర్ఆన్ భయపడేవారికి హితబోధ (**48**) ఇంకా మీలో కొందరు దానిని ధిక్కరించే వారన్న విషయం మాకు తెలుసు (**49**) అటువంటి కాఫిర్లకు నిస్సందేహంగా ఇది దుఃఖ కారకం (**50**)

وَاِنَّهٗ لَتَذْكِرَةٌ لِّلْمُتَّقِيْنَ
وَاِنَّا لَنَعْلَمُ اَنَّ مِنْكُمْ مُّكَذِّبِيْنَ ۝ وَاِنَّهٗ
لَحَسْرَةٌ عَلَى الْكٰفِرِيْنَ ۝ وَاِنَّهٗ لَحَقُّ الْيَقِيْنِ
فَسَبِّحْ بِاسْمِ رَبِّكَ الْعَظِيْمِ

**నిస్సందేహంగా ఇది సత్యం, ఖచ్చితమయిన విషయం (51) కనుక మీరు మీ గొప్ప ప్రభువు పవిత్రతను ప్రకటించండి. (52)**

**వివరణ :** ఖుర్ఆన్ పేర్కొంటున్న అంతిమ దినం రానున్నది అనే ఈ విషయం తప్పనిసరిగా జరిగి తీరుతుంది. పరలోక శిక్ష నుండి తప్పించుకో గోరేవారు, ఖుర్ఆన్ మాట వింటారు. నరక బాధ నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తారు. ఇంకా ఖుర్ఆన్ మాటను తప్పుగా అబద్ధంగా భావించిన వారు పరలోకం పట్ల ఏమరుపాటుకు గురి అవుతారు. పరలోక దినం వచ్చిన తర్వాత నరకాన్ని, దాని యాతననూ తమ కళ్ళారా చూసి, కాఫిర్లు విచారిస్తారు. ఖుర్ఆన్ ను విశ్వసించక, పరలోకం కోసం తయారీ చేయక తాము పెద్ద తప్పు చేశామని చింతిస్తారు. పరలోక దినం నాడు విచారించి ప్రయోజనం లేదు.

# సూరతుల్ మ ఆరిజ్

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

మక్కాలో అవతరించింది.

ఇందులో 2 రుకూలు 44 ఆయతులు ఉన్నాయి.

అవతరణా కాలం

ఈ సూరా మక్కా జీవితంలోని ఆరంభకాలంలో అవతరించింది.

ఈ సూరా లో తిరస్కారులకు హెచ్చరిక, హితబోధ వున్నాయి. వారు అంతిమ దినం, పరలోకం, స్వర్గం, నరకం గురించిన వార్తల్ని హేళన చేసేవారు. నిన్ను ధిక్కరించి మేము నరకయాతనకు అర్హులం అయినట్లయితే, ఏదీ నీవు భయపెడుతూ వున్న అంతిమ దినాన్ని తీసుకురా అని దైవ ప్రవక్త (సల్లం) ను ఛాలెంజ్ చేసేవారు. ఈ సురా పూర్తిగా ఈ ఛాలెంజ్‌కు జవాబుగా అవతరించింది. హదీసు ద్వారా నిరూపించబడింది.

నసాయి, హాకిమ్ వగైరా ఇబ్నుఅబ్బాస్ (రజి) నుండి ఉల్లేఖిస్తున్నారు. ఈ ఆయతులో 'సాయిల్'' అంటే ప్రశ్నించేవాడు. అంటే అర్థం నజర్ బిన్ హారిస్ అన్న మాట. ఇతడు అల్లాహ్‌ను తిరస్కరించే వారితో కలసి, నరక శిక్షను పరిహాసిస్తూ అన్నాడు. ''ఓ అల్లాహ్ ! నీ తరపు నుండి ఈ విషయమే సత్యం అయితే మా పై ఆకాశం నుండి రాళ్ళ వర్షం కురిపించు లేక మరేదయినా బాధా కరమయిన శిక్షను మా పై అతరింప చెయ్యి నజర్ బిన్ హారిస్ చెప్పిన ఈ విషయాన్ని అల్లాహ్ సూరతుల్ అన్ఫాల్ లో 32 వ ఆయత్ లో వివరించాడు. (అల్లాహుమ్మ ఇన్ కాన హాజా హువల్ హఖ్ఖ మిన్ఇన్‌దిక ఫఅమ్ తిర్ అలైనా హిజారతమ్మిన స్సమాఇ అవిన్‌తినా బి అజాబిన్ అలీమ్ం

కనుక అల్లాహ్ ఈ సురాలోని 1,2 ఆయతులలో అందుకు జవాబిచ్చాడు. ఒక ప్రశ్నించేవాడు. ఆ శిక్ష గురించి ప్రశ్నించాడు అది సంభవించడం తథ్యం. వారి తిరస్కారం కారణంగా ఆ శిక్ష తిరస్కారుల కోసం వుంది.

దానికి సంబంధించిన నిర్ణయం అల్లాహ్ తరపున జరిగిపోయింది. ఇక దానిని ఎవరూ తప్పించలేరు. అల్లాహ్ సూరతుల్ హజ్ ఆయత్ 47 లో సెలవిచ్చాడు. (వయస్త-జిలూనక బిల్ అజాబి వలన్‌య్యుఖ్లిఫల్లాహు వఅదహ్) మక్కా బహు దైవారాధకులు ఆయన (సల్లం) కు శిక్షను తీసుకు రమ్మని తొందర పెడుతున్నారు. అల్లాహ్ తన వాగ్దానానికి వ్యతిరేకంగా ఎంత మాత్రం చెయ్యడు. పైగా దాన్ని పూర్తి చేస్తాడు. నజర్ బిన్ హారిస్ బదరు మైదానంలో ఘోర మరణం పాలయ్యాడని ప్రామాణిక ఉల్లేఖనాలలో నిరూపించబడింది. (తయస్సురు ర్రహ్మాన్ లిబయానుల్ ఖుర్ఆన్ **1637 వ పేజి**)

(٧٠) سُورَةُ الْمَعَارِجِ مَكِّيَّةٌ (٧٩)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

سَاَلَ سَآئِلٌۢ بِعَذَابٍ وَّاقِعٍ ۝ لِّلْكٰفِرِيْنَ لَيْسَ
لَهٗ دَافِعٌ ۝ مِّنَ اللّٰهِ ذِي الْمَعَارِجِ ۝ تَعْرُجُ
الْمَلٰٓئِكَةُ وَالرُّوْحُ اِلَيْهِ فِيْ يَوْمٍ كَانَ مِقْدَارُهٗ
خَمْسِيْنَ اَلْفَ سَنَةٍ ۝ فَاصْبِرْ صَبْرًا جَمِيْلًا ۝
اِنَّهُمْ يَرَوْنَهٗ بَعِيْدًا ۝ وَّنَرٰىهُ قَرِيْبًا ۝

**1 నుండి 7 ఆయతుల అనువాదం**

కోరేవాడు, శిక్షను కోరాడు. అది తప్పక జరిగి తీరనున్నది. (1) ఆ శిక్ష కాఫిర్లకు విధించబడనున్నది. దాన్ని ఎవరూ తప్పించలేరు. (2) ఆ శిక్ష ఉన్నత స్థానాలు గల ప్రభువు తరపునుండి అవతరించబడుతుంది. (3) దైవ దూతలు మరియు జిబ్రియీల్ ఒక రోజు ప్రయాణించి ఆయన దగ్గరకు వెళతారు. ఆ ఒక రోజు పరిమాణం 50 వేల సంవత్సరాలు (4) ఓ ప్రవక్తా ! నీవు కాఫిర్ల మాటలకు నిరుత్సాహపడకుండా సహించు (5) పరలోకం దూరంగా వుందని వీరు అనుకుంటున్నారు. (6) మేము దగ్గరలో అది వుందని భావిస్తున్నాము. (7)

వివరణ : కోరేవాడు అల్లాహ్ నుండి శిక్షను కోరుతున్నాడు. ఓ ముహమ్మద్ ! అల్లాహ్ దగ్గర దమ్ము ఉంటే శిక్షను తెచ్చి చూపు అంటున్నాడు. అల్లాహ్ బలహీనుడు, ఏమీ చెయలేడు. ఇక శిక్షను ఏమి తెస్తాడు? అతడి వశంలో ఏమీ లేదు. అనుకుంటున్నాడు. అల్లాహ్ దానికి జవాబిస్తూ అంటున్నాడు. అల్లాహ్ అంటే సామాన్యుడు కాడు. ఆయన అత్యంత గొప్పవాడు, ఉన్నత స్థానం కలవాడు.

ఎంత ఉన్నతుడంటే దైవదూతలు, జిబ్రియీల్ కు కూడ ఆయన్ని చేరుకోడానికి యాభయి వేల సంవత్సరాలు పడుతుంది. జిబ్రియీల్ కు ఎగిరే శక్తి అయితే ఒక సెకండులో కోట్లాది మైళ్లు దాటి పోతారు. దైవం దగ్గరకు వచ్చిపోవడానికి జిబ్రియీల్ కు లక్ష సంవత్సరాలు పడుతుంది. దీన్ని బట్టి అల్లాహ్ ఎంత గొప్పవాడు. ఎంత ఉన్నతుడో అంచనా వేయగలరు. మరి ఇంత గొప్పవాడు ఉన్నత స్థానం గలవాడు అయిన దైవం తిరస్కారికి శిక్ష వేయలేడా ? పరలోకాన్ని తీసుకు రాలేడా ? తప్పకుండా అల్లాహ్ పరలోకాన్ని తీసుకురాగలడు. తిరస్కారులకు కఠినాతి శిక్ష విధించగలడు. ఒక అంతిమ దినం ఏమిటి, అల్లాహ్ కోరితే అటువంటి వెయ్యి అంతిమ దినాల్ని తీసుకురాగలడు. అల్లాహ్ ప్రతి దానిపై అధికారం కలిగి వున్నాడు ఆయన ఏమయినా చేయగలడు.

దీనితో పాటు ఇబ్నె కసీర్ చెప్పిన మరో విషయం వుంది. ఆయన తెలియచేస్తున్నారు. ఇది అంతిమ దిన పరిమాణం అంటే కాఫిర్లకు ఈ లెక్కల దినం యాభయి వేల సంవత్సరాల భారంగా గడుస్తుంది. కాని విశ్వాసి ఒక నమాజ్ చేయడానికి పట్టే సమయం కన్నా ముక్తసరిగా వుంటుంది. (ముస్నద్ అహ్మద్)

హదీసులు దీనిని సమర్థిస్తున్నాయి. ఒక హదీసులో జకాత్ చెల్లించని వారికి అంతిమ దినం నాడు ఇవ్వబడే శిక్షను వివరిస్తూ దైవప్రవక్త (సఅసం) సెలవిచ్చారు. (హత్తాయఖ్ హకుమల్లహు బైన ఇబాదిహీ ఫీ యౌమిన్ కాన మిఖ్దారుహూ ఖమ్సీన అల్ఫసనతి మ్మిమ్మా తవుద్దూన్)
(సహీహ్ ముస్లిం, బాబ్ ఇస్మి మానియిజ్జకాత్)

చివరికి అల్లాహ్, పరిమాణంలో మీ లెక్క ప్రకారం యాభయివేల సంవత్సరాలు ఉండే ఆరోజున తన దాసుల మధ్య తీర్పు చెబుతాడు. ఈ వ్యాఖ్యానం ప్రకారం (రోజుకు) శిక్షతో సంబంధం ఉంటుంది. అంటే సంభవించనున్న ఆ శిక్ష అంతిమ దినం నాడుసంభవిస్తుంది. అది కాఫిర్లుకు యాభయి వేల సంవత్సరాల వలె భారంగా గడుస్తుంది. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ 1340)

**8-18 ఆయతుల అనువాదం**

ఆకాశం కరిగింపబడిన రాగి వలె అయిపోయినప్పుడు (8) పర్వతాలు ఏకిన ఉన్ని లేక దూది వలె అయిపోయినప్పుడు (9) ప్రాణ స్నేహితుడు తన మిత్రుడ్ని పట్టించుకోనప్పుడు (10) వాస్తవానికి ఒకరికొకరు అంతిమ దినం నాడు ఎదురెదురుగా చూస్తూ వుంటారు. ఆ రోజు పాపి అయిన నేరస్తుడు, ఆనాటి శిక్షనుండి తప్పించుకోవడానికి తన సంతానాన్ని (11) తన భార్యనూ, తన సోదరుణ్ణి (12) ఇంకా తాను వుండే కుటుంబాన్ని (13) ఇంకా భూమండలంలోని వారందరినీ బదులుగా యిచ్చి తాను శిక్ష నుండి తప్పించుకో గోరతాడు (14) కాని ఇలా ఎన్నటికీ జరగదు. అది (ప్రజ్వరిల్లుతున అగ్ని (15) తోలు వలిచేస్తుంది (16) సత్యం నుండి మొగం త్రిప్పుకున్న వారిని, వెన్ను చూపిన వారిని తన వైపుకు పిలుస్తుంది. (17) ధనాన్ని కూడ బెట్టి భద్రంగా వుంచుకున్న వారిని కూడా (అంటే దైవ మార్గంలో ఖర్చు చెయ్యని వారిని 18)

يَوْمَ
تَكُوْنُ السَّمَآءُ كَالْمُهْلِ ﴿٨﴾ وَتَكُوْنُ الْجِبَالُ كَالْعِهْنِ ﴿٩﴾
وَلَا يَسْئَلُ حَمِيْمٌ حَمِيْمًا ﴿١٠﴾ يُّبَصَّرُوْنَهُمْ ؕ يَوَدُّ
الْمُجْرِمُ لَوْ يَفْتَدِىْ مِنْ عَذَابِ يَوْمِئِذٍۭ بِبَنِيْهِ ﴿١١﴾
وَصَاحِبَتِهٖ وَ اَخِيْهِ ﴿١٢﴾ وَفَصِيْلَتِهِ الَّتِىْ تُـْٔوِيْهِ ﴿١٣﴾
وَمَنْ فِى الْاَرْضِ جَمِيْعًا ۙ ثُمَّ يُنْجِيْهِ ﴿١٤﴾ كَلَّا ؕ
اِنَّهَا لَظٰى ﴿١٥﴾ نَزَّاعَةً لِّلشَّوٰى ﴿١٦﴾ تَدْعُوْا مَنْ اَدْبَرَ
وَتَوَلّٰى ﴿١٧﴾ وَجَمَعَ فَاَوْعٰى ﴿١٨﴾

**వివరణ :** ఈ ఆయతులలో ఖియామత్ అంటే క్రీడావినోదాల వస్తువు కాదు అన్న విషయం తెలుపబడుతోంది. ప్రత్యేకించి అల్లాహ్‌కు అవిధేయులు అయిన వారికి, పాపులకు అయితే అది శిక్ష. అది వచ్చిందో ఇక నేరస్తులకు బాధాకరమయిన గతి పడుతుంది. అప్పుడు వారు ఎలాగయినా సరే బాధాకరమయిన నరక శిక్షనుండి తప్పించుకోవాలి అని కోరుకుంటారు. తమకు బదులుగా తమ సంతానం నరకంలోకి పోయినా, భార్యా, సోదరుడు నరకానికి పోయినా, తమ కుటుంబం యావత్తు నరకానికి పోయినా, అంతే కాదు ప్రపంచ ప్రజలందరూ నరకానికి పోయినా తాను మాత్రం బాధాకరమయి నరక యాతన నుండి తప్పించుకోవాలని అనుకుంటాడు. కాని అల్లాహ్‌కు అవిధేయుడు నరక శిక్ష నుండి తప్పించుకో జాలడు అది ప్రజ్వరిల్లే అగ్ని, చర్మం వలిచేస్తుంది.

నేరస్తుడు చెప్పే ఈ మాటలను బట్టి, ఆ అగ్ని ఎంత భయంకరమయినదో, ఆనరకం ఎంత విషపూరితమో మీరు అంచనా వేయగలరు. మనిషి ఎలాగయినా నరకయాతన నుండి తప్పించుకోవాలని కోరుకుంటాడు. ఇప్పుడు అతనికి తప్పించుకునే దారి ఏదీ లేదు. ఈ నరకాగ్ని సత్యవచనాన్ని స్వీకరించని వాని కోసం. ఈ అగ్ని ధనాన్ని కూడబెట్టి వుంచుకుని పేదలకు సహాయం చెయ్యని, దైవ ధర్మ ప్రచారానికి ఖర్చు చెయ్యని వాని కోసం.

**19-35 ఆయతుల అనువాదం**

నిస్సందేహంగా మానవుడు నిరుత్సాహపరుడు (19) అతనికి కష్టం కలిగినప్పుడు గాభరా పడతాడు (20) సంపన్నత ప్రాప్తమయితే పిసినారి అయిపోతాడు. (21) కాని, నమాజ్ చేసేవారు ఇలా అవరు. (22) వారు హమేషా తమ నమాజును వేళ తప్పక ఆచరిస్తారు. (23)

اِنَّ الْاِنْسَانَ خُلِقَ
هَلُوْعًا ﴿١٩﴾ اِذَا مَسَّهُ الشَّرُّ جَزُوْعًا ﴿٢٠﴾ وَّاِذَا مَسَّهُ
الْخَيْرُ مَنُوْعًا ﴿٢١﴾ اِلَّا الْمُصَلِّيْنَ ﴿٢٢﴾ الَّذِيْنَ هُمْ عَلٰى
صَلَاتِهِمْ دَآئِمُوْنَ ﴿٢٣﴾ وَالَّذِيْنَ فِىْٓ اَمْوَالِهِمْ حَقٌّ
مَّعْلُوْمٌ ﴿٢٤﴾ لِّلسَّآئِلِ وَالْمَحْرُوْمِ ﴿٢٥﴾ وَالَّذِيْنَ يُصَدِّقُوْنَ

بِيَوْمِ الدِّيْنِ ۝ وَالَّذِيْنَ هُمْ مِّنْ عَذَابِ رَبِّهِمْ
مُّشْفِقُوْنَ ۝ اِنَّ عَذَابَ رَبِّهِمْ غَيْرُ مَاْمُوْنٍ ۝
وَالَّذِيْنَ هُمْ لِفُرُوْجِهِمْ حٰفِظُوْنَ ۝ اِلَّا عَلٰٓى
اَزْوَاجِهِمْ اَوْ مَا مَلَكَتْ اَيْمَانُهُمْ فَاِنَّهُمْ غَيْرُ
مَلُوْمِيْنَ ۝ فَمَنِ ابْتَغٰى وَرَآءَ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ
الْعٰدُوْنَ ۝ وَالَّذِيْنَ هُمْ لِاَمٰنٰتِهِمْ وَ عَهْدِهِمْ
رٰعُوْنَ ۝ وَالَّذِيْنَ هُمْ بِشَهٰدٰتِهِمْ قَآئِمُوْنَ ۝ وَ
الَّذِيْنَ هُمْ عَلٰى صَلَاتِهِمْ يُحَافِظُوْنَ ۝ اُولٰٓئِكَ
فِيْ جَنّٰتٍ مُّكْرَمُوْنَ ۝

ఇంకా వారి సొమ్ము లో ఒక భాగం నిర్ణయించబడింది.
(24) చెయ్యి చాపి అడిగే వారి, మరియు అవకాశం
దక్కని వారి కోసం, అంటే నిరాధారులు అయిన వారి
కోసం (25) ఇంకా వారు ప్రతిఫల దినాన్ని అంటే
పరలోకాన్ని సత్యం అని నమ్మేవారు. (26) మరియు
తమ ప్రభువు శిక్షకు హమేషా భయపడతూ
వుంటేవాడు. (27) వారి ప్రభువు శిక్షయే,
నిర్భయులు కాజాలనంత ప్రమాదకరమయినది. అంటే
శిక్ష ఎంత ప్రమాదకర మయినదంటే దానికి
భయపడుతూ వుండటంలోనే మేలు వుంది. (28)
ఇంకా తమ మర్మాంగాలను కాపాడుకొనేవారు (29)
కాని తమ భార్యలు, బానిసల వద్దకు పోయినందు వల్ల
వారిని నిందించడం జరగదు. (30) అయితే వారిని
తప్పు మరెవరి నయినా కోరితే, హద్దు మీరే వారు వారే.
(31) ఇంకా తమ అమానతులను, వాగ్దానాలను చెల్లించే వారు, తమ సాక్ష్యం పై కట్టుబడి వుండేవారు. (33)
ఇంకా తమ నమాజును రక్షించుకునేవారు. (34) వీరే స్వర్గ వనాలలో గౌరవ మర్యాదలతో వుంటారు. (33)

వివరణ : ఈ ఆయతులలో విశ్వాసుల లక్షణాలు వివరించబడ్డాయి. ఈ లక్షణాలు ఎలాంటివి అంటే ఈనాటికయినా ఈ లక్షణాలను ప్రోది చేసుకుంటే మనం ప్రపంచంలో సఫలత, గౌరవం, సంపద, ప్రపంచ నాయకత్వం లభిస్తాయి. ఇవి సజీవ జాతి లక్షణాలు, విజయవంతమయిన జాతి లక్షణాలు. ఉదాహరణకు దైవభీతి, దైవానికి భయపడే వారి మనోమస్తిష్కాలలోను, వారి జీవితాలలోనూ వ్యాపించి వుంది. చెడు లన్నింటినీ విడిచిపెట్టిన జాతి, తప్పక విజయం సాధిస్తుంది. ఇంకా అమానతు దారీ, వాగ్దానం, ఒప్పందాల పాటింపు మరియు సత్య సాక్ష్యం ఇచ్చే జాతి, అమానుతు దారు అయిన జాతి, వాగ్దానాలు ఒప్పందాలకు కట్టుబడే జాతి తప్పక విజయం సాధిస్తుంది. ఈనాడు మనం విశ్వాసం కలవారమని ప్రకటించుకుంటున్నాం, కాని విశ్వాస లక్షణాలు మనలో లోపించాయి. విశ్వాసిలో ఉండవలసిన దీక్ష, ఉత్సాహం మనలో లేకపోయాయి. విశ్వాసి జీవితం మొత్తంలో దైవ భీతికి ప్రమేయం ఉండాలి. కాని మన జీవితాలలో దైవభీతి కాస్త అయినా లేదు. విశ్వాసులు అమానుతుదారులు, వాగ్దానాలను పాలించేవారుగా వుంటారు. కాని ఇవి మన దగ్గర లేవు. విశ్వాసులు నమాజును సంరక్షించుకుంటారు. కాని మనం నమాజును విడిచిపెడుతున్నాం. ఫజర్ నమాజు లేదు. జొహర్ నమాజు లేదు. అసర్ నమాజ్ లేదు, మగ్రిబ్ లేదు. ఇషా లేదు. అన్ని నమాజుల్నీ తరచు ముస్లిం విడిచిపెడుతున్నారు. ఆకారణం చేత నేడు ముస్లింలు, విఫలురు, అపజయం పాలు అవుతున్నారు. దైవప్రవక్త (సల్లం) సెలవిచ్చారు. హజ్రత్ అనస్ (రజి) ఉల్లేఖించారు. ''కబీరా గునాహ్ (పెద్దపాపాలు) ఇవి. అల్లాహ్‌కు సాటి కల్పించడం. (షిర్క్) అన్యాయంగా, హత్య చేయడం, తల్లిదండ్రుల పట్ల అవిధేయత, మరియు అబద్ధపు సాక్ష్యం (బుఖారీ)

**36–41 ఆయతుల అనువాదం :**

فَمَالِ الَّذِينَ كَفَرُوا
قِبَلَكَ مُهْطِعِينَ ﴿٣٦﴾ عَنِ الْيَمِينِ وَعَنِ الشِّمَالِ
عِزِينَ ﴿٣٧﴾ أَيَطْمَعُ كُلُّ امْرِئٍ مِّنْهُمْ أَن يُدْخَلَ جَنَّةَ
نَعِيمٍ ﴿٣٨﴾ كَلَّا إِنَّا خَلَقْنَٰهُم مِّمَّا يَعْلَمُونَ ﴿٣٩﴾ فَلَا
أُقْسِمُ بِرَبِّ الْمَشْرِقِ وَالْمَغْرِبِ إِنَّا لَقَٰدِرُونَ ﴿٤٠﴾ عَلَىٰ
أَن نُّبَدِّلَ خَيْرًا مِّنْهُمْ وَمَا نَحْنُ بِمَسْبُوقِينَ ﴿٤١﴾

ఓ ప్రవక్తా ! ఈ కాఫిర్లు పరుగుతో వస్తున్నారు. కారణమేమిటి ? **(36)** కుడి వైపు నుండి, ఎడమ వైపు నుండి గుంపులు గుంపులుగా నీ దగ్గరకు తరలి వస్తున్నారు. **(37)** ఏమిటి ? వారిలో ప్రతి వాడూ, వరాలతో నిండిన స్వర్గంలో ప్రవేశ పెట్టబడతాడని ఆశిస్తున్నాడా ? **(38)** ఎంత మాత్రం కాదు. మేము వారిని వీర్యపు బిందువుతో పుట్టించావము వారు స్వయంగా ఈ విషయాన్ని ఎరిగి వున్నారు. **(39)** తూర్పు, పడమరల యజమాని సాక్షి! మేము శక్తి కలిగి వున్నాం, **(40)** వారి స్థానంలో వారి కన్నా ఉత్తము లయిన వారిని తీసుకురాగల శక్తి కలిగి వున్నాం. ఈ విషయంలో మేము దయనీయ స్థితిలో లేము. (41)

వివరణ : ఈ ఆయతులలో, దైవ ప్రవక్త (సల్లం) సందేశం, ప్రచారం, దివ్య ఖుర్ఆన్ వాణిని విని నాలుగు వైపుల నుండి దైవ ప్రవక్త చుట్టూ చేరి అల్లరి చేస్తూ కేకలు వేస్తూ ప్రజలను ఖుర్ఆన్ ను వినవద్దనీ, ముహమ్మద్ కవి అనీ, పిచ్చివాడనీ హేళన చేస్తున్న వారి ప్రస్తావన వుంది. అల్లాహ్ వారితో అంటున్నాడు. మీ పుట్టుక గురించి కాస్త ఆలోచించండి. తుచ్ఛమయిన వీర్యపు బిందువుతో పుట్టిన మీరు దైవం, దైవ ప్రవక్తను గర్వం, అహంకారం తో వ్యతిరేకించడం మీకు శోభించదు. ఇంకా అల్లాహ్ ప్రమాణం చేసి చెబుతున్నాడు. మీ పై శిక్షను అవతరింపచేసి నాశనం చేసేసి, దైవాన్ని, దైవ ప్రవక్తను, గౌరవించే ఖుర్ఆన్ కు వినమ్రులు అయ్యే మరికొందరిని పుట్టించగల శక్తి కలవాడిని మీరు విశ్వసించడం లోనే మీ శ్రేయస్సు వుంది.''

**42–44 ఆయతుల అనువాదం :**

فَذَرْهُمْ يَخُوضُوا وَيَلْعَبُوا حَتَّىٰ يُلَٰقُوا يَوْمَهُمُ
الَّذِي يُوعَدُونَ ﴿٤٢﴾ يَوْمَ يَخْرُجُونَ مِنَ الْأَجْدَاثِ
سِرَاعًا كَأَنَّهُمْ إِلَىٰ نُصُبٍ يُوفِضُونَ ﴿٤٣﴾ خَاشِعَةً
أَبْصَٰرُهُمْ تَرْهَقُهُمْ ذِلَّةٌ ذَٰلِكَ الْيَوْمُ الَّذِي
كَانُوا يُوعَدُونَ ﴿٤٤﴾

కాబట్టి వారిని వ్యర్థమయిన మాటలలో ఆటల్లో వుండనివ్వు. చివరకు వారు వాగ్దానం చెయ్యబడిన దినాన్ని కళ్ళారా చూసుకుంటారు. **(42)** వారు సమాధుల నుండి లేచి, ఒక లక్ష్యం వైపుకు పరుగెడుతున్నట్లుగా పరుగుతీసే రోజున **(43)** వారి చూపులు వాలి పోయి వుంటాయి. అవమానం వారిని ఆవరించి వుంటుంది. వారికి వాగ్దానం చేయబడుతూ వచ్చిన దినం ఇదే **(44)**

వివరణ : ప్రళయ దినం వస్తుందనీ ప్రజలు తిరిగి బ్రతికింపబడతారనీ రుజువు అయిపోయినప్పుడు ఇంకా మక్కా బహు దైవారాధకులు దైవ గ్రంథం మరియు దైవ ప్రవక్తా సందేశాన్ని ధిక్కరించి ప్రళయ దినాన్ని తిరస్కరించడంలో మునిగి వుంటే, ఓ నా ప్రవకా ! మీరు వారి మానాన వారిని వదలి వెయ్యండి. ప్రపంచంలో తప్పుడు విశ్వాసాలు, ధర్మ వ్యతిరేకంగా గుసగుసలు చేయడంలో నిమగ్నులయ్యి వున్నారు. తిని, త్రాగి రుములు మరిగారు. షిర్క్

మరియు ధర్మ వ్యతిరేకతకు పాల్పడుతూ వచ్చారు. చివరకు వారికి శిక్షలభించే వాగ్దానం చెయ్యబడిన ఆ దినం వచ్చేస్తుంది.

ఆ రోజున పరిస్థితి ఎలా వుంటుందంటే వారు తమ సమాధుల నుండి లేచి, తప్పిపోయిన అడుగుజాడలను చూసుకుని వాటి వైపు వేగంగా పరుగెత్తే వారి వలె, పిలచేవాని పిలుపు వైపుకు వేగంగా పరుగు తీస్తారు. వారి చూపులు అవమానంతో పరాభవంతో వాలి పోయి వుంటాయి. వారు నిలువునా అవమాన భారంతో క్రుంగిపోయి వుంటారు. కళ్ళు వాలిపోయి వుంటాయి. వారి శరీరాల్లో చలనం వుండదు. చేష్టలు దక్కి వుంటారు. గొంతు మూగబోతుంది. వారికి ప్రపంచంలో వాగ్దానం చెయ్యబడిన దినం ఇదే అని వారికి చెప్పబడింది.
(తయసీరుర్రహ్మాన్ లిబయానుల్ ఖుర్ఆన్)

# నూహ్ సూరా

**ఇది మక్కాలో అవతరించబడిన సూరా. దీనిలో రెండు రుకూలు, 28 ఆయతులు వున్నాయి.**

**నూహ్ సూరా పరిచయం.**

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

ఈ సూరా మక్కాలో, దైవ ప్రవక్త నల్లలను మక్కా తిరస్కారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పుడు అవతరించబడింది. ఈ సూరాలో హజ్రత్ నూహ్ ( అలైహిస్సలామ్) తన జాతి వారిని తౌహీద్ (ఏకత్వం) వైపు ఆహ్వానించారు. కాని జాతి వారు దాన్ని వ్యతిరేకించారు. ఆ కారణం చేత వారిపై శిక్ష విరుచుకుపడింది. వారంతా నీటిలో మునిగి పొయ్యారు. ఈ సూరాలో హజ్రత్ నూహ్ (6) పట్ల ఆయన జాతి వారు అవలంబించిన ధోరణినే మీరు ముహమ్మద్ (సల్లం) పట్ల అవలంబిస్తున్నారు. మీరు గనుక ఈ ధోరణిని మార్చుకోకుంటే మీ పై కూడా శిక్ష వచ్చి పడగలదు. అని మక్కా తిరస్కారులను హెచ్చరించడం జరిగింది.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

إِنَّآ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِۦٓ أَنْ أَنذِرْ قَوْمَكَ مِن
قَبْلِ أَن يَأْتِيَهُمْ عَذَابٌ أَلِيمٌ ۝١ قَالَ يَٰقَوْمِ
إِنِّى لَكُمْ نَذِيرٌ مُّبِينٌ ۝٢ أَنِ ٱعْبُدُوا۟ ٱللَّهَ وَٱتَّقُوهُ
وَأَطِيعُونِ ۝٣ يَغْفِرْ لَكُم مِّن ذُنُوبِكُمْ وَيُؤَخِّرْكُمْ إِلَىٰٓ
أَجَلٍ مُّسَمًّى ۚ إِنَّ أَجَلَ ٱللَّهِ إِذَا جَآءَ لَا يُؤَخَّرُ ۖ
لَوْ كُنتُمْ تَعْلَمُونَ ۝٤

**1-4 ఆయతుల అనువాదం**

మేము హజ్రత్ నూహ్ (అ) ను తన జాతి వారిని వారి పై ఒక బాధాకరమయిన శిక్ష రాక మునుపే హెచ్చరించమని అతని జాతి వారి వద్దకు పంపాము. (1) నా జాతి వారలారా ! నేను మీకు స్పష్టంగా హితబోధ చేస్తున్నాను. అని ఆయన అన్నారు. (2) దైవాన్ని ఆరాధించమని ఆయనకు భయపడమని, తాను చెప్పేది వినమని (3) ఆయన మీ పాపాలను క్షమిస్తాడు మీకు మరణం వరకూ గడువునిస్తాడు, దైవం నిర్ణయించిన సమయం వచ్చిందంటే ఆలస్యం జరగదు. మీరే గనుక తెలుసుకుంటే (4)

**వివరణ :**

హజ్రత్ నూహ్ అందరికన్నా ముందటి ప్రవక్త. ఆయన కాలం నాటి దారి తప్పిన మానవులకు ఆయన ఇచ్చిన సందేశం ఇక్కడ మూడు మాటలలో వివరించబడింది. అంటే ఆరాధన, దైవభీతి (తఖ్వా), ప్రవక్త అనుసరణ. వివరంగా చెప్పాలంటే దైవేతరుల ఆరాధన మానుకొని అల్లాహ్‌ను ఆరాధించడం. ప్రపంచంలో అల్లాహ్‌కు భయపడి

జీవితం గడపడం. ప్రతి వ్యవహారంలోనూ దైవ ప్రవక్త ఆదర్శాన్ని నమూనా గా భావించడం. అన్ని కాలాలలోనూ ప్రవక్తలందరి సందేశమూ ఇదే. దివ్య ఖుర్ఆన్ అసలు సందేశమూ ఇదే. విశ్వాసం ప్రకటించిన పక్షంలో మీ మరణానికి నిర్ణయించబడిన గడువును పొడిగించి మీకు మరింత వ్యవధి ప్రసాదిస్తాడు. విశ్వసించని కారణంగా మీ కోసం విధించబడిన శిక్ష నుండి దూరం చేస్తాడు. కనుక ఈ ఆయతు నుండి రుజువు చేస్తూ చెప్పడం జరిగింది. విధేయత, సత్కార్యం సద్ వ్యవహారణల వల్ల ఆయుర్దాయంలో వాస్తవంగా పెరుగుదల జరుగుతుంది. హదీస్‌లో కూడ ఉంది. (సిలతుర్రహమ్ సజీద్ ఫీ అల్ అమ్ర్ సహీ అల్ జామి అల్ సగీర్ రఖమ్ 3766)

సద్ వ్యవహారణ, ఆయుస్సు, పెరుగుదలకు కారణం అవుతుంది. ఆలస్యం అంటే శుభం అనే భావాన్ని కొందరు సూచించారు. (అల్ సహీయతుల్ అల్‌బాని రఖం 1908)

విశ్వాసం వలన ఆయుస్సులో వృద్ధి కలుగుతుంది. విశ్వసించక పోయినట్లయితే ఈ శుభాన్ని కోల్పోతారు.

**5-14 ఆయతుల అనువాదం :**

قَالَ رَبِّ اِنِّيْ دَعَوْتُ قَوْمِيْ
لَيْلًا وَّنَهَارًا ۙ فَلَمْ يَزِدْهُمْ دُعَآءِيْۤ اِلَّا فِرَارًا ۝
وَاِنِّيْ كُلَّمَا دَعَوْتُهُمْ لِتَغْفِرَ لَهُمْ جَعَلُوْۤا اَصَابِعَهُمْ
فِيْۤ اٰذَانِهِمْ وَاسْتَغْشَوْا ثِيَابَهُمْ وَاَصَرُّوْا وَاسْتَكْبَرُوا
اسْتِكْبَارًا ۚ ثُمَّ اِنِّيْ دَعَوْتُهُمْ جِهَارًا ۙ ثُمَّ اِنِّيْۤ
اَعْلَنْتُ لَهُمْ وَاَسْرَرْتُ لَهُمْ اِسْرَارًا ۙ فَقُلْتُ
اسْتَغْفِرُوْا رَبَّكُمْ ۗ اِنَّهٗ كَانَ غَفَّارًا ۙ يُّرْسِلِ السَّمَآءَ
عَلَيْكُمْ مِّدْرَارًا ۙ وَّيُمْدِدْكُمْ بِاَمْوَالٍ وَّبَنِيْنَ وَ
يَجْعَلْ لَّكُمْ جَنّٰتٍ وَّيَجْعَلْ لَّكُمْ اَنْهٰرًا ۗ مَا لَكُمْ
لَا تَرْجُوْنَ لِلّٰهِ وَقَارًا ۚ وَقَدْ خَلَقَكُمْ اَطْوَارًا ۝

ప్రజలు ఒప్పుకోలేదు. అప్పుడు నూహ్ దైవానికి విన్నవించుకున్నాడు. నా ప్రభూ ! నేను నా జాతిని రాత్రింబగళ్ళు పిలుస్తూ వచ్చాను. (5) కాని నా పిలుపుకు వారు మరింత దూరంగా పారిపోతున్నారు. (6) నీవు వారిని క్షమించగలవని వారిని పిలిచాను. వారు చెవులలో వ్రేళ్ళు దూర్చుకున్నారు. తమ వస్త్రాలతో ముఖం కప్పుకున్నారు. తమ మొండి పట్టు వదల లేదు. అహంకారం ప్రదర్శించారు. (7) తర్వాత నేను బహిరంగంగానూ పిలుస్తూ వున్నాను. (8) ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్ని విధాలా నచ్చజెపుతున్నాను. (9) మీ ప్రభువును క్షమా భిక్ష వేడుకోండి, ఆయన గొప్ప క్షమించేవాడు అని చెప్పాను. (10) ఆకాశాన్నుండి మీ పై వర్షాన్ని బాగా కురిపిస్తాడు. (11) మిమ్మల్ని సిరిసంపదలతో అనుగ్రహిస్తాడు. ఇంకా మీకు తోటలని ఇస్తాడు. వాటిల్లో కాలువలు ప్రవహింపజేస్తాడు. (12) మీకేమయిపోయింది. మీరు దేవుని ఘనతను నమ్మరేమిటి ? (13) వాస్త వానికి ఆయన మిమ్మల్ని రకరకాలుగా పుట్టించాడు. (14)

వివరణ : ఆయతు (10) పశ్చాత్తాపానికి గొప్ప శ్రేష్ఠత వుందని రుజువు అయ్యింది. దాసుడు మనస్ఫూర్తిగా అల్లాహ్ ఎదుట తన పాపాలను ఒప్పుకుని, తప్పులకు క్షమాపణ కోరుకుని, భవిష్యత్తులో పాపాలు చేయకూడదని నిర్ణయించుకుంటే, అల్లాహ్ అతడి పాపాలను తప్పక క్షమిస్తాడు. అతని కోసం తన కారుణ్య ద్వారాలను తెరుస్తాడు. ఇస్తిగ్‌ఫార్ లోని శుభం వల్ల కరువు తొలగిపోయి ఉపాధిలో విస్తృతత వస్తుంది. సిరిసంపదలలో వృద్ధికలుగుతుంది. ఈ శుభవార్తలన్నీ ఇస్తగ్ ఫార్ చేసేవారి కోసమే. దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు. ''నా ప్రభువుని మోక్షం కోరుతూ వున్నప్పటికీ ప్రతి రోజు డెబ్బయి సార్లు ఇస్తెగ్ ఫార్ చేస్తుంటాను. (తఫ్సీరె నసాయి)

కొందరు ఉలేమా ఇదే ఆయత్ (10) కారణంగా నమాజె ఇస్తెస్ఖా (వర్షం కోసం చేసే నమాజు) లో నూహ్ సూరా పఠించడాన్ని ముస్తహబ్ (కోరదగినది) గాభావిస్తారు. ఉల్లేఖనంలో ఇలా వుంది. హజ్రత్ ఉమర్ (రజి) కూడ ఒకసారి నమాజె ఇస్తెస్ఖా కోసం మింబరు పైకి ఎక్కినప్పుడు ఇస్తగ్ఫార్ ఆయతులు పఠించారు. వాటిల్లో ఈ ఆయతు కూడ వుంది. పఠించిన తర్వాత మింబరు నుండి దిగి సెలవిచ్చారు. . ఆకాశంలో వున్న మార్గాల నుండి, ఏ మార్గాల నుండి అయితే వర్షం భూమి పై పడుతుందో, ఆ వర్షం కురిసే మార్గాల నుండి నేను వర్షం కోరాను. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

హజ్రత్ హసన్ బస్రీ గురించి చెప్పబడింది. ఒకరు వచ్చి ఆయనను కరువు పరిస్థితులను ఆరోపించగా ఆయన ''ఇస్తగ్ ఫార్ చదువు'' అన్నారు. మరొకరు ఆకలి దప్పుల గురించి షికాయతు చేయగా ఆయన అతడికి కూడా ఇస్తగ్ ఫార్ పఠించమన్నారు. మూడవ వ్యక్తి తన తోట ఎండి పోయిందని షికాయతు చేయగా అతడికి కూడా ఇస్తగ్ ఫార్ పఠించమన్నారు. నాలుగో వ్యక్తి తన యింట సంతానం లేదని అంటే అతడిని కూడా ఆయన ఇస్తగ్ ఫార్ పఠించు. నీ ప్రభువును నీ పాపాలకు క్షమాభిక్ష వేడుకో మన్నారు.

ఆయన్ని ఎవరో అడిగారు. '' మీరు ప్రతి వ్యక్తికీ ఇస్తగ్ ఫార్ చదవ మని ఎందుకు చెబుతున్నారు ? హజ్రత్ హసన్ బస్రీ (రహ్మాలై). సూరయె నూహ్ ఆయత్ **10** నుండి **15** వరకు చదివి విన్పించారు. ఇలా అన్నారు. నా తరపున చెప్పలేదు. ఈ సూత్ర అల్లాహ్ చూపినదే. (అయ్సర్ తఫాసిర్)

**అనువాదం 15-25 :**

దైవం సప్తాకాశాలను పైనా క్రిందా ఎలా చేశాడో నీవు చూడలేదా (15) చంద్రుడ్ని వాటిల్లో భూమికి వెలుగుగా చేశాడు. సూర్యుణ్ణి దీపంగా చేశాడు. (16) దైవమే మిమ్మల్ని భూమి నుండి అంటే మట్టి నుండి పుట్టించాడు. (17) తిరిగి దానిలోకే మిమ్మల్ని త్రిప్పి పంపుతాడు. ఇంకా దాని నుండి మిమ్మల్ని తీసి నిలబెడతాడు. (18) దైవమే భూమిని మీ కోసం పాన్పుగా చేశాడు. (19) తద్వారా దానిలోని పెద్ద పెద్ద విశాలమైన దారులలో సంచరించాలని, (20). ఆ తరువాత నూహ్ విన్నవించుకున్నాడు. నా ప్రభూ ! వీళ్ళు నేను చెప్పినట్లు వినడం లేదు. ఇంకా తమ సంపద, సంతానం తమకు నష్టం తప్ప మరేమీ ఇవ్వడం జరగని వారికి తలవంచారు. (21) పెద్ద పెద్ద పన్నాగాలు పన్నారు. (22) మన దేవతల్ని ఎంత మాత్రం విడిచిపెట్టకండి. సువాయగూస్ యువూఖ్ మరియు నసర్ లను కూడా విడవకండి అని చెప్పసాగారు. (23) ఓ ప్రభూ ! వీరు చాలా మందిని మార్గభ్రష్టుల్ని

أَلَمْ تَرَوْا كَيْفَ خَلَقَ اللَّهُ سَبْعَ سَمَاوَاتٍ طِبَاقًا ﴿١٥﴾
وَجَعَلَ الْقَمَرَ فِيهِنَّ نُورًا وَجَعَلَ الشَّمْسَ سِرَاجًا ﴿١٦﴾
وَاللَّهُ أَنْبَتَكُمْ مِنَ الْأَرْضِ نَبَاتًا ﴿١٧﴾ ثُمَّ يُعِيدُكُمْ
فِيهَا وَيُخْرِجُكُمْ إِخْرَاجًا ﴿١٨﴾ وَاللَّهُ جَعَلَ لَكُمُ
الْأَرْضَ بِسَاطًا ﴿١٩﴾ لِتَسْلُكُوا مِنْهَا سُبُلًا فِجَاجًا ﴿٢٠﴾
قَالَ نُوحٌ رَبِّ إِنَّهُمْ عَصَوْنِي وَاتَّبَعُوا مَنْ لَمْ
يَزِدْهُ مَالُهُ وَوَلَدُهُ إِلَّا خَسَارًا ﴿٢١﴾ وَمَكَرُوا
مَكْرًا كُبَّارًا ﴿٢٢﴾ وَقَالُوا لَا تَذَرُنَّ آلِهَتَكُمْ وَلَا
تَذَرُنَّ وَدًّا وَلَا سُوَاعًا وَلَا يَغُوثَ وَيَعُوقَ
وَنَسْرًا ﴿٢٣﴾ وَقَدْ أَضَلُّوا كَثِيرًا وَلَا تَزِدِ
الظَّالِمِينَ إِلَّا ضَلَالًا ﴿٢٤﴾ مِمَّا خَطِيئَاتِهِمْ أُغْرِقُوا
فَأُدْخِلُوا نَارًا فَلَمْ يَجِدُوا لَهُمْ مِنْ دُونِ
اللَّهِ أَنْصَارًا ﴿٢٥﴾

చేసేశారు. నీవు వారిని మరింత మార్గభ్రష్టుల్నిగా చెయ్యి (24) చివరకు వారు తమ పాపాల కారణంగానే నీట ముంచబడ్డారు తర్వాత అగ్నిలో వెయ్యబడ్డారు. తర్వాత వారు దైవం తప్ప వేరెవరినీ సహాయకునిగా పొందలేదు. (25)

**వివరణ :** హజ్రత్ నూహ్ (అలై) పిలుపును, ఆయన ఇచ్చిన ఏకత్వ సందేశాన్ని ప్రజలు ఎందుకు తిరస్కరించారు? అందుకు కారణం ప్రజలకు హజ్రత్ నూహ్ కన్నా, ప్రాపంచికంగా పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న వారి మాట లే ఎక్కువ పరిగణింప దగ్గవిగాతోచాయి. అప్పటి గొప్ప గొప్ప సర్దారులు తమ పెద్దరికపు అహంకారంతో సత్యసందేశాన్ని తిరస్కరించారు. తమ పెద్దలు తిరస్కరిస్తున్న కారణంగా చిన్న సర్దారులు కూడా తిరస్కరించారు. హజ్రత్ నూహ్ అలై) వ్యతిరేకులు, ఆయనకు వ్యతిరేకంగా పెద్ద పెద్ద కుట్రలు చేశారు. అందులో ప్రత్యేకించి చెప్పుకోదగిన కుట్ర ఇది. నూహ్ (అలై) మా ఔలియాలు అయిన, వద్. సువా, యగూజ్, యవూఖ్, నస్ర్. లకు వ్యతిరేకంగా చెబుతారు అని వారన్నారు. ఈ అయిదుగురు ప్రాచీన కాలంలోని సత్పురుషులు. మహానుభావులు, తర్వాత వారు ప్రజల దృష్టిలో పవిత్రులు అయిపోయారు. చివరకు వారిని పూజించసాగారు. వారిని ఆరాధించసాగారు. ఆ ఔలియాల పేరు మీద, ఆ పెద్దల పేరు మీద హజ్రత్ నూహ్ (అలై) కు వ్యతిరేకంగా హజ్రత్ నూహ్ ఔలియా అల్లాహ్ కు శత్రువు అని ప్రజలను రెచ్చగొట్టడం సులభం.

అందువలన ఆసర్దారులు ఇలాంటి మాటలు చెప్పి హజ్రత్ నూహ్ (అలై) ను , ఆయన ఏకత్వ సందేశం పట్ల సందేహాలు కల్పించారు. నూహ్ (అలై) మన శత్రువు, దేవుని ఏకత్వ సందేశం, తప్పుడు సందేశం.

ఈయనకు ఔలియాల ఆరాధన అంటే తగని మంట. ఈ విధంగా సాధారణ ప్రజలు, ఎక్కువ మంది నూహ్ (అలై) కు వ్యతిరేకులయ్యారు. ఆయన సందేశాన్ని స్వీకరించడానికి తిరస్కరించారు. (తఫ్సీర్ నూహ్, సహీహ్‌బుఖారీ)

**అనువాదం 26-28**

وَقَالَ نُوحٌ رَّبِّ لَا تَذَرْ عَلَى
الْأَرْضِ مِنَ الْكَافِرِينَ دَيَّارًا ۝ إِنَّكَ إِن
تَذَرْهُمْ يُضِلُّوا عِبَادَكَ وَلَا يَلِدُوا إِلَّا فَاجِرًا
كَفَّارًا ۝ رَّبِّ اغْفِرْ لِي وَلِوَالِدَيَّ وَلِمَن دَخَلَ
بَيْتِيَ مُؤْمِنًا وَلِلْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ ۖ وَلَا تَزِدِ
الظَّالِمِينَ إِلَّا تَبَارًا ۝

తర్వాత నూహ్ (అలై) ఈ దుఆ చేశారు నా ప్రభూ! ఏ తిరస్కారినీ భూమి పై బ్రతికించి వుంచకు (26) నీవు గనక వారినిభూమిపై వుండనిస్తే, వారునీ దాసులను మార్గభ్రష్టులను చేస్తారు. వారి వలన కలిగిన సంతానంకూడ దుర్నడత గలవారు. కృతజ్ఞత చూపని వారు అవుతారు. (27) ఓ ప్రభూ ! నన్నూ, నా తల్లిదండ్రులను, ఇంకా విశ్వసించి నాయింటికి వచ్చిన వారిని, మరియు విశ్వసించిన స్త్రీ పురుషులను క్షమించివెయ్యి. దుష్టులకు వినాశంలో అభివృద్ధి చెయ్యి (28)

**వివరణ :** హజ్రత్ నూహ్ (అ) 950 సంవత్సరాల వరకు ప్రతి రోజు, రాత్రింబగళ్ళునిరంతరం తౌహీద్ సందేశం ఇస్తూ వచ్చారు. షిర్క్ నుండి వారిస్తూ వచ్చారు. కానిప్రజలు నిరంతరం తిరస్కరించారు. అల్లాహ్ వారిని నాశనం చేయుగాక, అని శపించారు.కాబట్టి అల్లాహ్ ఆజ్ఞతో భూమి నుండినీరుఉబికిరాసాగింది. ఆకాశం నుండి నీరు కురవసాగింది. ఇది అల్లాహ్ విధించిన శిక్ష కనుక తిరస్కారులందరూ. ఈ శిక్షలో మునిగిపొయ్యారు విశ్వసించిన కొద్దిమంది నావలో ఎక్కారు. వారు మాత్రమే మిగిలారు. (రక్షించబడ్డారు.) హజ్రత్ నూహ్ (6) భార్య, ఆయన కుమారుడు కూడ విశ్వసించని కారణంగాదైవ శిక్షకు గురయ్యారు.

# సూరయె జిన్

**72 వ సూరా, మక్కాలో అవతరించబడింది. ఇందులో 28 ఆయతులు, రెండు రూకూలు వున్నాయి.**

**అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.**

ఇది మక్కాలోఅవతరించబడిన సూరా. దైవ ప్రవక్త (సల్లం) తన సహబాల వెంట అకాజ్ బజారుకు వెలుతూ, దారిలో నఖ్ల అనే చోట ఉదయం నమాజ్ చేయించారు. అప్పుడు జిన్నుల సమూహం ఒకటి అటువైపుగా పోతూ వుంది. ఖుర్ ఆన్ పఠనం జరుగుతుండగా విని ఆగిపోయారు. శ్రద్ధగా ఖుర్ఆన్ ను వినసాగారు. విన్న తర్వాత ప్రభావితులయి విశ్వసించారు. తమ వారి వద్దకు తిరిగివెళ్ళి ఇస్లాం సందేశం ఇవ్వసాగారు. (బుఖారీ) సూరయె జిన్‌కు ముందు సూరయె నూహ్ వుండి. అందులో హజ్రత్ నూహ్ ( అ) తన జాతి వారిని తౌహీద్ (దైవ ఏకత్వం) మరియు పరలోకం వైపు ఆహ్వానించసాగారు. రాత్రింబగళ్ళు 950 ఏళ్ళ వరకు హితబోధ నిస్తూ వచ్చారు. కాని జాతి ప్రజలు నిరంతరం సత్యాన్ని తిరస్కరిస్తూ వచ్చారు. హజ్రత్‌నూహ్ (అ) దై వవాణి వినిపిస్తూ వుంటే వారు తమ చెవులలో వ్రేళ్ళు జొప్పించేవారు. వారి చెవులకు వినబడాలని బిగ్గరగా పలికేవారు. కానివీరు అక్కడ్నించి పరుగు తీసేవారు. హజ్రత్ నూహ్ ( అ) వారి వెంట పరుగెత్తే వారు. హితబోధ చేసేవారు. కాని జాతి ప్రజలు నిరంతరం సత్యాన్ని తిరస్కరించారు. చివరకు దైవశిక్ష వచ్చి పడింది. అల్లాహ్ వారందరినీ నీట ముంచి వేశాడు. నూహ్ (అ) జాతి వారి పర్యవసానాన్ని ఉటంకిస్తూ ఖురైషులతో అల్లాహ్ అంటున్నాడు. హజ్రత్ నూహ్ ను తిరస్కరించిన కారణంగా ఆయన జాతి నాశనం అయిందన్న విషయం మీకు తెలుసు.

ఇదే విధంగా హజ్రత్ ముహమ్మద్ (సల్లం) నుతిరస్కరించి మీరునాశనం అవుతారు. మీ ధోరణి మార్చుకోండి. జిన్నులను చూడండి. వారు ఖుర్ఆన్‌ను విని వెంటనే విశ్వసించారు. తమ జాతి వద్దకు తిరిగి వెళ్ళి, ఖుర్ఆన్ బోధనల్ని ప్రచారం చేస్తున్నారు. మీరు మాత్రం ఖుర్ఆన్ ను, ప్రవక్తను ద్వేషిస్తూన్నారు. ఖుర్ఆన్ వినడానికి ఇష్టపడటం లేదు. దైవ ప్రవక్త ఖుర్ఆన్‌ను పఠిస్తున్నప్పుడు మీరు అరుపులు, కేకలు వేస్తున్నారు. ఖుర్ఆన్ వాణిని వినపడనీయకూడదని ఇలాచేస్తున్నారు. మీరు మానవులయి వుండి జిన్నుల కంటే హీనులయిపోయారా ? లేక నూహ్ జాతి వారి లాగా ప్రవక్తను తిరస్కరించి నాశనం కాగోరుతున్నారా ?
ఖురైషులారా ? మీరు ఖుర్ఆన్ ను విశ్వసించడంలోనే మీ మేలు వుంది.

**అనువాదం 1–7 :**

ఓ ముహమ్మద్ ! ప్రజలకు చెప్పండి. జిన్నుల ఒక సమూహం ఈ గ్రంథాన్ని విన్నప్పుడు, వే మొక అపూర్వమయిన ఖుర్ఆన్ ను విన్నామని చెప్పసాగారని నాకు వహీ వచ్చింది. (1) అది శ్రేయస్కర మార్గాన్ని చూపుతుంది. అందుచేత మేమంతా దానిని విశ్వసించాము. ఇక మేము మా ప్రభువుతో పాటు ఎవరినీ సాటి కల్పించము (2) ఇంకా ఆయన ఎంతో ఘనత కలవాడు. ఆయనకు భార్యగానీ సంతానం గానీ

(٧٢) سُوْرَةُ الْجِنِّ مَكِّيَّةٌ (٤٠)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

قُلْ اُوْحِيَ اِلَيَّ اَنَّهُ اسْتَمَعَ نَفَرٌ مِّنَ الْجِنِّ فَقَالُوْٓا
اِنَّا سَمِعْنَا قُرْاٰنًا عَجَبًا ۙ يَّهْدِيْٓ اِلَى الرُّشْدِ
فَاٰمَنَّا بِهٖ ۭ وَلَنْ نُّشْرِكَ بِرَبِّنَآ اَحَدًا ۙ وَّاَنَّهٗ
تَعٰلٰى جَدُّ رَبِّنَا مَا اتَّخَذَ صَاحِبَةً وَّلَا وَلَدًا ۙ
وَّاَنَّهٗ كَانَ يَقُوْلُ سَفِيْهُنَا عَلَى اللّٰهِ شَطَطًا ۙ

وَّاَنَّا ظَنَنَّآ اَنْ لَّنْ تَقُوْلَ الْاِنْسُ وَالْجِنُّ عَلَى اللّٰهِ
كَذِبًا ۙ وَّاَنَّهٗ كَانَ رِجَالٌ مِّنَ الْاِنْسِ يَعُوْذُوْنَ
بِرِجَالٍ مِّنَ الْجِنِّ فَزَادُوْهُمْ رَهَقًا ۙ وَّاَنَّهُمْ ظَنُّوْا
كَمَا ظَنَنْتُمْ اَنْ لَّنْ يَّبْعَثَ اللّٰهُ اَحَدًا ۙ

ఎవరూ లేరు. (3) మరియు మాలోని మూర్ఖులు అల్లాహ్ గురించి ధర్మ విరుద్ధమయిన మాటలు చెప్పేవారు. (4) మా అభిప్రాయంలో మానవులు, జిన్నులు దైవం విషయంలో అబద్ధమాడరు. (5) ఇంకా, కొందరు మానవులు కొందరు జిన్నుల బారి నుండి అల్లాహ్ శరణు కోరుతుండే వారు. ఆ కారణంగా, ప్రజలు తమను ఆరాధిస్తున్నారని జిన్నులు మరింత గర్వంతో వూగిసలాడుతున్నారు. (6) మరియు మరణించిన తర్వాత ఎవరినీ తిరిగి బ్రతికించడు అని మానవులు కూడ మీ జిన్నుల వలె అనుమానంలో పడ్డారు. (7)

**వివరణ :** జిన్నుల సమూహం, ఖుర్ఆన్ ను విన్నప్పుడు ఎంతటి మధురమయిన, ఎంత గొప్పవాణి ! అది ధర్మం సత్యతల వైపు దారి చూపుతోంది. అని దానిని ప్రశంసించసాగారు. వెంటనే వారు ఖుర్ఆన్ ను విశ్వసించారు. విశ్వసించి ఊరకే కూర్చోలేదు. తమ వారి దగ్గరకు వెళ్ళి ఖుర్ఆన్ ను ప్రచారం చేయసాగారు. మన జాతి వారలారా! మేము ఒక గ్రంథాన్ని విన్నాము. దాని పేరు ఖుర్ఆన్. అది హజ్రత్ మూసా (అ) తర్వాత అవతరించబడింది. ఈ ఖుర్ఆన్ సన్మార్గం చూపుతోంది. జిన్నులారా ! మీరు కూడా మాలాగే ఖుర్ఆన్ ను, హజ్రత్‌ముహమ్మద్ (సల్లం) ను విశ్వసించండి, అని జిన్నులు ఖుర్ఆన్ గురించి ప్రచారం చేస్తున్నాయి. కాని మనం మానవులమై వుండి. ఖుర్ఆన్ ను ప్రచారం, ప్రమరణ ల పట్ల ఏమారి వుండటం విచారకరం.
జిన్నుల ఒక సమూహం ఖుర్ఆన్‌ను ఆలకిస్తోందనీ, విశ్వసించిందనీ దైవప్రవక్త (సల్లం) ఎరుగరు. ఈ విషయాలను అల్లాహ్ వహీ ద్వారా తెలియపర్చాడు. దీనిని బట్టి జిన్నులు మానవుల భాష ఎరిగి వున్నాయని అర్థమవుతోంది వారు అరబ్ జిన్నులు కనుక వారు అరబీ భాష ఎరిగి వున్నారు. మన ప్రాంతం లోని జిన్నులు మన భాష ఎరిగి వుండవచ్చు. మన ప్రసంగాలు విని ప్రభావితులవుతూ వుండవచ్చు.

**అనువాదం 8-15**

وَّاَنَّا لَمَسْنَا
السَّمَآءَ فَوَجَدْنٰهَا مُلِئَتْ حَرَسًا شَدِيْدًا وَّشُهُبًا ۙ
وَّاَنَّا كُنَّا نَقْعُدُ مِنْهَا مَقَاعِدَ لِلسَّمْعِ ؕ فَمَنْ
يَّسْتَمِعِ الْاٰنَ يَجِدْ لَهٗ شِهَابًا رَّصَدًا ۙ وَّاَنَّا لَا
نَدْرِيْۤ اَشَرٌّ اُرِيْدَ بِمَنْ فِى الْاَرْضِ اَمْ اَرَادَ بِهِمْ
رَبُّهُمْ رَشَدًا ۙ وَّاَنَّا مِنَّا الصّٰلِحُوْنَ وَمِنَّا دُوْنَ
ذٰلِكَ ؕ كُنَّا طَرَآئِقَ قِدَدًا ۙ وَّاَنَّا ظَنَنَّآ اَنْ لَّنْ
نُّعْجِزَ اللّٰهَ فِى الْاَرْضِ وَلَنْ نُّعْجِزَهٗ هَرَبًا ۙ وَّاَنَّا
لَمَّا سَمِعْنَا الْهُدٰۤى اٰمَنَّا بِهٖ ؕ فَمَنْ يُّؤْمِنْ بِرَبِّهٖ
فَلَا يَخَافُ بَخْسًا وَّلَا رَهَقًا ۙ وَّاَنَّا مِنَّا الْمُسْلِمُوْنَ

మరియు మేము ఆకాశాన్ని వెదకి చూశాము. దానిని దృఢమయిన కావలి వారితో, అగ్ని జ్వాలలతో నిండి వుండటం చూశాము. (8) ఇంతకు పూర్వం అక్కడ మేము అనేక చోట్ల అక్కడి సంగతులు వినడానికి కూర్చునే వాళ్ళం. ఇప్పుడు ఎవరయినా వినగోరితే తమ కోసం అగ్నిజ్వాల తయారుగా వుండటం చూసేవాళ్లం (9) అందువలన భూలోక వాసుల కోసం కీడునిర్ణయింపబడిందో లేక వారి ప్రభువు వారికి మేలు చేయగోరుతున్నాడా ? అనే విషయం మేమెరుగము. (10) మరియు మాలో కొందరు సద్వర్తనులువున్నారు. మరికొందరు మరో రకమయిన వారున్నారు. మేము అనేక రకాలుగా విభజింపబడి వున్నాము. (11) మేము భూమి పై ఎక్కడ వున్నప్పటికీ

వَمِنَّا الْقٰسِطُوْنَ ط فَمَنْ اَسْلَمَ فَاُولٰٓئِكَ تَحَرَّوْا

رَشَدًا ﴿١٤﴾ وَاَمَّا الْقٰسِطُوْنَ فَكَانُوْا لِجَهَنَّمَ حَطَبًا ﴿١٥﴾

దైవాన్ని ఓడించడం గానీ, పరుగెత్తి ఆయన్ని అలసిపోయేలా చేయడం గానీ చేయలేమని మాకు నమ్మకం కుదిరింది. (12) మేము హితబోధ నిచ్చే గ్రంథం అంటేఖుర్‌ఆన్‌ను విని విశ్వసించాము. ఇక ఎవరయినా తమ ప్రభువుని విశ్వసించిన వారికి నష్టం కలుగుతుందన్న భయం గానీ జులుం చేయబడే భయంగానీ లేవు. (13) మరియు మాలో కొందరు విధేయులు వున్నారు. మరి కొందరు అవిధేయులు, పాపులువున్నారు. విధేయులయిన వారు సన్మార్గం పై నడవాలి. (14) అపరాధులు నరకానికి ఇంధనం అవుతారు. అంటే నరకానికి పోతారు. (15)

**వివరణ :** ముహమ్మద్ సల్లం వద్దకు ఒక జిన్ వచ్చి ఈ వాణిని వినిపిస్తాడు, దాన్ని హజ్రత్ ముహమ్మద్ సల్లం దైవవాణి అని వినిపిస్తున్నారు. అని తిరస్కారులు అభ్యంతరం తెలియ చేస్తున్నారు. ఇప్పుడు జిన్నులు స్వయంగాఒప్పుకుంటున్నారు. మేము ఇంతకు పూర్వం ఆకాశంలోని కబుర్లు తెలుసుకోవాలని ఆకాశాలలో వెళ్ళి కూర్చునేవారము. కాని ఇప్పుడు మేము ఆకాశంలో అన్ని వైపులా ఎక్కడకు వెళ్ళినా లక్షలాదిగాఅగ్నిబాణాలు వర్షించబడటం చూస్తున్నాము. ఆకాశం లోని ఈ పరిస్థితిని చూసి ప్రపంచంలో ఒక కొత్త సంఘటన జరిగిందని మేము గ్రహించాము. మానవుడి పట్ల అల్లాహ్ మంచిగా లేకచెడుగా ఎలా వ్యవహరిస్తాడో తెలియదు.

జిన్నులు ఆకాశంలో దెబ్బతిని, భూమి పై వ్యాపించినప్పుడు, మక్కా మరియు తాయెఫ్ ల మధ్య బతెనె నఖ్‌ల అనే ప్రాంతంలో దైవ ప్రవక్త సల్లం ఉదయం నమాజ్ చదువుతుండగా చూశారు. నమాజ్‌లో ఆయన ఖుర్‌ఆన్ పారాయణం చేస్తున్నారు. జిన్నులు ఖుర్‌ఆన్‌ని శ్రద్ధగా విన్నారు. దానిని విశ్వసించారు. ఖుర్‌ఆన్ భద్రత కోసం తద్వారా ఏ జిన్ అయినా, ఏషైతాన్‌అయినా ఖుర్‌ఆన్ లో ఆటంకం కలిగించరాదని ఈఏర్పాట్లన్నీ చేయబడ్డాయని జిన్నులు గ్రహించారు. ఖుర్‌ఆన్ దైవవాణి అనీ, హజ్రత్ ముహమ్మద్ (సల్లం) దైవప్రవక్త అనీ ఖుర్‌ఆన్‌నూ, ప్రవక్తనూ విశ్వసించిన వారు సాఫల్యం చెందుతారని జిన్నులు గ్రహించారు.

**అనువాదం 16-22 :**

وَّاَنْ لَّوِ اسْتَقَامُوْا عَلَى الطَّرِيْقَةِ لَاَسْقَيْنٰهُمْ مَّآءً

غَدَقًا ﴿١٦﴾ لِّنَفْتِنَهُمْ فِيْهِ ط وَمَنْ يُّعْرِضْ عَنْ ذِكْرِ رَبِّهٖ

يَسْلُكْهُ عَذَابًا صَعَدًا ﴿١٧﴾ وَّاَنَّ الْمَسٰجِدَ لِلّٰهِ فَلَا

تَدْعُوْا مَعَ اللّٰهِ اَحَدًا ﴿١٨﴾ وَّاَنَّهٗ لَمَّا قَامَ عَبْدُ اللّٰهِ

يَدْعُوْهُ كَادُوْا يَكُوْنُوْنَ عَلَيْهِ لِبَدًا ﴿١٩﴾ قُلْ اِنَّمَآ

اَدْعُوْا رَبِّيْ وَلَآ اُشْرِكُ بِهٖٓ اَحَدًا ﴿٢٠﴾ قُلْ اِنِّيْ

لَآ اَمْلِكُ لَكُمْ ضَرًّا وَّلَا رَشَدًا ﴿٢١﴾ قُلْ اِنِّيْ لَنْ

يُّجِيْرَنِيْ مِنَ اللّٰهِ اَحَدٌ ۙ وَّلَنْ اَجِدَ مِنْ دُوْنِهٖ

مُلْتَحَدًا ﴿٢٢﴾

మరియు ఓ ముహమ్మద్ ! (సల్లం) ఈ విషయం కూడ వారికి చెప్పండి. వీరు గనక సన్మార్గం పై ఉంటే మేము వారికి త్రాగేందుకు పుష్కలంగా నీరు ఇస్తాము. (16) తద్వారా వారిని పరీక్షించాలని, తన ప్రభువును స్మరించడానికి విముఖత చూపేవాడిని ఆయన కఠిన శిక్షకు లోను చేస్తాడు. (17) మరియు మస్జిదులు అల్లాహ్ కోసమే వున్నాయి. కాబట్టి వాటిల్లో అల్లాహ్ తో పాటు ఇతరులు ఎవ్వరినీ పిలవకండి (18) ఇంకా దైవదాసుడు అయిన ముహమ్మద్ (సల్లం), దైవాన్ని ఆరాధించడానికి నిలబడినప్పుడు తిరస్కారులు నలువైపుల నుండి ఆయన్ని చుట్టు ముట్టారు (19) చెప్పివేయండి '' నేను నా ప్రభువునే ఆరాధిస్తాను. ఆయనతో పాటు ఎవరినీ షరీకు చేయను. (20) ఇది

కూడ చెప్పండి. మీ విషయంలో ఏదయినా లాభం గాని, నష్టం గాని కలిగించే అధికారం నాకు లేదు. (21) ఇది కూడ చెప్పండి. ''దైవ శిక్ష నుండి నన్ను ఎవరూ రక్షించలేరు. ఆయన తప్ప శరణు లభించే చోటు నేను ఎరుగను. (22)

**వివరణ :** షిర్క్ కారణంగా, విగ్రహాల మెహర్బానీ వల్ల మేము క్షేమంగావున్నామని తిరస్కారులు, ముష్రికులు భావించేవారు. అందుకు జవాబుగా అల్లాహ్ అంటున్నాడు. '' షిర్క్ చేయడం (దైవానికి సాటి కల్పించడం) పాపం. అందులోనష్టమే నష్టం వుంది. విగ్రహాలయితే ప్రాణం లేని రాళ్ళు. అవి మీపై ఏం మెహర్బానీ చేస్తాయి ? ఖురైషులారా ! మీరు గనక దైవ భక్తి పరులు అయినట్లయితే, షిర్క్ చేయకపోయినట్లయితే మేముమీకు పుష్కలంగానీరు ఇస్తాము. మరి వర్షాలు బాగా కురిస్తే పంటలు బాగా పండుతాయి. పంట గింజలు సమృద్ధిగా పండినందు వలన బాగా డబ్బు లభిస్తుంది. మరి, డబ్బుతో భూమి, జాగీరు. ప్రపంచనాయకత్వం, భార్య పిల్లలు ఇల్లు వాకిలీ, సమస్తం లభిస్తాయి. అంటే సర్వ శుభాలు ఒకే దేవుని ఆరాధన చేయడంలోనే వున్నాయి. కాబా దైవ గృహం, అల్లాహ్ గృహంలో అల్లాహ్ నే ఆరాధించాలి. దానికి బదులుగా మీరు కాబాలో విగ్రహాల్ని పూజిస్తున్నారు. విగ్రహాల పేరిట సమర్పణలు మొక్కుబడులు చేస్తున్నారు. విగ్రహాలకు సజ్దాలు చేస్తున్నారు. విగ్రహాలకు ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇవన్నీ తప్పుడు పనులు. హజ్రత్ ముహమ్మద్ సల్లం దైవ గృహంలో దైవారాధన కోసం నిలబడితే మీరంతా ఆయనను చూసి నవ్వుతూ పరిహాసాలు చేస్తున్నారు. ఆయన్ని బాధించడానికి సిద్ధపడుతున్నారు. ఇది చాలా చెడ్డపని. చూడండి, ఖుర్ఆన్ పట్ల విముఖత చూపిన వాడికి మేము శిక్షకు గురి చేస్తాము. అది క్రమంగా పెరుగుతూ పోతుంది. తప్ప తగ్గటం గానీ, అంతం అవటం గానీ వుండవు. అతడి యాతనే యాతన, ప్రపంచ జీవితంలోనూ సమాధిలోనూ పరలోకంలోనూ.

**అనువాదం 23-28:**

అవును, దైవంతరఫు నుండి వచ్చిన సందేశాన్ని ఆదేశాలను అందించడమే నాబాధ్యత. దైవం, దైవ ప్రవక్త (సల్లం) కు అవిధేయతచూపిన వాడికి నరకాగ్ని సిద్ధంగా వుంది. అతడు శాశ్వతంగా దానిలోనే వుంటాడు. (23) చివరికి వారు, తమకు వాగ్దానం చేయబడుతూ వచ్చిన ఆ దినాన్ని చూసుకుంటారు. అప్పుడు వారికి, ఎవరి సహాయకులు బలహీనులో ఎవరి సైన్యం స్వల్పమయినదో తెలిసి వస్తుంది. (24) (ఓ ప్రవక్తా!) చెప్పి వేయండి, వాగ్దానం చెయ్యబడుతున్న రోజు, సమీపంలో వుందో లేక నా ప్రభువు దాని కోసం సుదీర్ఘమయిన గడువు ఏదయినా నిర్ణయించాడో నాకు తెలియదు. (25) ఆయనే అగోచర విషయాలను ఎరిగిన వాడు ఎవరికీ అగోచర విషయాలను వ్యక్తం చేయడు. (26) అయితే తాను ఇష్టపడిన ప్రవక్తకు అగోచర విషయాలను ఎరుక పరుస్తాడు. అతడికి ముందూ వెనుకా కావలి వాళ్లనునియమిస్తాడు. (27)

إِلَّا بَلَٰغًا مِّنَ ٱللَّهِ وَرِسَٰلَٰتِهِۦ ۚ وَمَن
يَعْصِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَإِنَّ لَهُۥ نَارَ جَهَنَّمَ خَٰلِدِينَ
فِيهَآ أَبَدًا ۝ حَتَّىٰٓ إِذَا رَأَوْا۟ مَا يُوعَدُونَ فَسَيَعْلَمُونَ
مَنْ أَضْعَفُ نَاصِرًا وَأَقَلُّ عَدَدًا ۝ قُلْ إِنْ
أَدْرِىٓ أَقَرِيبٌ مَّا تُوعَدُونَ أَمْ يَجْعَلُ لَهُۥ
رَبِّىٓ أَمَدًا ۝ عَٰلِمُ ٱلْغَيْبِ فَلَا يُظْهِرُ عَلَىٰ غَيْبِهِۦٓ
أَحَدًا ۝ إِلَّا مَنِ ٱرْتَضَىٰ مِن رَّسُولٍ فَإِنَّهُۥ
يَسْلُكُ مِنۢ بَيْنِ يَدَيْهِ وَمِنْ خَلْفِهِۦ رَصَدًا ۝
لِّيَعْلَمَ أَن قَدْ أَبْلَغُوا۟ رِسَٰلَٰتِ رَبِّهِمْ وَأَحَاطَ
بِمَا لَدَيْهِمْ وَأَحْصَىٰ كُلَّ شَىْءٍ عَدَدًۢا ۝

.వారు తమ ప్రభువు సందేశాన్ని అందచేశారా, అని తెలుసుకోవాలని ఆయన పర్యావరణాన్నంతటినీ ఆవరించి వున్నాడు. ప్రతి ఒక దానిని ఆయన లెక్కించి వుంచాడు. (28)

వివరణ : అగోచరాన్ని అల్లాహ్ తప్ప ఎవరూ ఎరుగరు, ఆయన తన ప్రవక్తకు కొన్ని అగోచర విషయాల్ని తెలుపుతాడు. స్వర్గానికి సంబంధించిన విషయాలు, నరకంలోని పరిస్థితులు, హష్ర్ మైదానంలో ఏమి జరుగుతుంది, వంటి కొన్నివిషయాలు అన్న మాట. మరో విషయం, అల్లాహ్ తన ప్రవక్తకు ముందూ వెనుకా కొందరు దూతల పహారా ఏర్పాటు చేస్తాడు. ప్రవక్తలు తమ ప్రభువు సందేశాన్ని యథాతథంగా ప్రజలకు అందచేశారా ? లేదా ? అని ఆయన గమనిస్తాడు. అల్లాహ్ తన ప్రవక్తకు ఇచ్చిన అప్పగింతను పూర్తిగా తన పర్యవేక్షణలో వుంచుతాడు. ఒక్కొక్క వస్తువూ లెక్కించబడి వుంటుంది. ఖుర్ఆన్ లో ఆయతులు ఎన్ని వున్నాయి ? అక్షరాలు ఎన్ని వున్నాయి జేర్ లు ఎన్ని వున్నాయి. జబర్లు ఎన్నివున్నాయి ? పేష్లు ఎన్ని వున్నాయి ? అతి స్వల్ప విషయం కూడ తప్పిపోయే ఆస్కారమే లేదు.

# సూరయె ముజ్జమ్మిల్

ఇది మక్కాలో అవతరించబడిన సూరా. దీనిలో 20 ఆయతులు రెండు రుకూలు వున్నాయి.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఉల్లేఖించారు. సూరయె ముజ్జమ్మిల్'' మక్కాలో అవతిరంచబడింది. నహాస్, హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) నుండి ఉల్లేఖించారు. సూరయె ముజ్జమ్మిల్ మక్కాలో అవతరించబడింది. చివరి ఆయత్ తప్ప. ఇన్న రబ్బక య-లము అన్నక తఖూము అద్నా, అన్నది మదీనాలో అవతరించబడింది. జాబిర్ బిన్ అబ్దుల్లా (రజి) ఉల్లేఖించారు దైవ ప్రవక్త (సల్లం) పై మొట్టమొదటి వహీ అవరించినప్పుడు హిరాకొండ గుహ నుండి తిరిగి వస్తూ జిబ్రియీల్ (అ) ను ఆకాశంలో చూసి గడ గడ వణికి పోయారు. ఇల్లు చేరగానే హజ్రత్ ఖదీజా (రజి) తో వెంటనే కంబలి కప్పు అన్నారు. అందువల్లనే అల్లాహ్ ఈ సూరాలో ఆయన (సల్లం) ను ప్రేమాతిశయంతో ''ముజ్జమ్మిల్'' అని సూరయె ముద్దస్సిర్ లో ''ముద్దస్సిర్'' అని సంబోధించాడు. (బుఖారీ, ముస్లిం, తిర్మిజీ).

కొందరు వ్యాఖ్యాతలు ఇందుకు కారణం ఇలా వ్రాశారు. వహీ ఆరంభ సమయంలో జిబ్రియీల్ (అ) ఆయన (సల్లం) వద్దకు వచ్చినప్పుడు వహీ యొక్క గంభీరత కారణంగా ఆయన (సల్లం) కు వణుకు పుట్టేది. ఆయన (సల్లం) కంబలి కప్పుకున్నారు. అందుచేత ఆయనకు ముజ్జమ్మిల్'' అని బిరుదు ఇవ్వబడింది. కొన్ని దినాల తర్వాత ఈ పరిస్థితి మారిపోయింది అల్లాహ్ ఆయన (సల్లం) కు ప్రశాంతత ప్రసాదించాడు.

**అల్లాహ్ ఈ సూరా లో దైవ ప్రవక్త (సల్లం) కు మొదట నమాజ్ చేయడం గురించి, తర్వాత సందేశ ప్రచార కార్యంలో తన జాతి వారి నుండి ఎదురయ్యే బాధలను సహించడం గురించి ఆదేశించాడు. చివరలో ఆయన (సల్లం) ను మీరు మీ సందేశాన్ని బహిరంగంగా ప్రచారం చేయుమని ఆదేశించాడు.**

**అనువాదం 1-9**

(٣) سُوْرَةُ الْمُزَّمِّلِ مَكِّيَّةٌ (٧٣) — اٰيَاتُهَا ٢٠ — رُكُوْعَاتُهَا ٢

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يٰٓاَيُّهَا الْمُزَّمِّلُ ۝١ قُمِ الَّيْلَ اِلَّا قَلِيْلًا ۝٢ نِّصْفَهٗٓ
اَوِ انْقُصْ مِنْهُ قَلِيْلًا ۝٣ اَوْ زِدْ عَلَيْهِ وَرَتِّلِ
الْقُرْاٰنَ تَرْتِيْلًا ۝٤ اِنَّا سَنُلْقِيْ عَلَيْكَ قَوْلًا ثَقِيْلًا ۝٥
اِنَّ نَاشِئَةَ الَّيْلِ هِيَ اَشَدُّ وَطْاً وَّاَقْوَمُ قِيْلًا ۝٦
اِنَّ لَكَ فِي النَّهَارِ سَبْحًا طَوِيْلًا ۝٧ وَاذْكُرِ اسْمَ رَبِّكَ
وَتَبَتَّلْ اِلَيْهِ تَبْتِيْلًا ۝٨ رَبُّ الْمَشْرِقِ وَالْمَغْرِبِ
لَآ اِلٰهَ اِلَّا هُوَ فَاتَّخِذْهُ وَكِيْلًا ۝٩

ఓ కంబళి కప్పుకున్నవాడా ! (1) రాత్రి సమయంలో లేచి కొంత సేపు నమాజ్ చెయ్యి (2) అర్థరాత్రి, లేక అందులో కొంత సమయం తగ్గించి (3) లేక అర్థరాత్రి కంటే కొంత సమయం పెంచి మరియు ఆగి ఆగి ఖుర్ఆన్ పఠించు (4) అతి త్వరలో మేము నీపై ఒక భారీ విషయాన్ని మోపనున్నాము. (5) నిస్సందేహంగా రాత్రి లేపడం. ఏకాగ్రతకు ఖుర్ఆన్ ను గ్రహించడానికి చాలా మంచిది. (6) అందులోనూ బాగా తస్బీహ్ చేసే అవకాశం వుంది (7) నీ ప్రభువు నామ స్తోత్రం చెయ్యి. ఆయనవైపు ఏకాగ్రతతో మరలు (8) ఆయనే తూర్పుపడమరల ప్రభువు. ఆయన తప్ప ఆరాధనీయుడు ఎవరూ లేరు. నీవు ఆయననే నీ కార్యసాధకునిగా చేసుకో (9)

**వివరణ :** ఈనాడు అల్లాహ్ దైవ ప్రవక్త (సల్లం) ను సంబోధించి, ''కంబళి కప్పుకొని నిద్రించే వాడా ! లే, రాత్రి నమాజ్ చెయ్యి'' అంటున్నాడు. ఇంకా, మీరు ప్రజల చేత బాధించబడినట్లయితే, అల్లాహ్ వైపు మరలండి. అంటున్నాడు. దాని విధానం ఇలా చూపబడింది. రాత్రి తహజ్జుద్ నమాజ్ చేయండి. ఖుర్ఆన్ ను ఆగి ఆగి పఠించండి. హజ్రత్ ఉమ్మె సల్మా (రజి) ఉల్లేఖిస్తున్నారు. దైవ ప్రవక్త (సల్లం) ఖిరాత్ (పఠించే విధానం) విడి విడి గా పఠించేవారు ఆయన (సల్లం) అల్‌హందులిల్లాహ్ రబ్బిల్ ఆలమీన్ పఠించి ఆగేవారు. తర్వాత అర్రహ్మా నిర్రహీమ్ పఠించి ఆగేవారు. తర్వాత ఇయ్యాక నబుదు వ ఇయ్యాక నస్తయీన్ పఠించేవారు. (తిర్మిజి)

నమాజ్ చేయడం వలన మనిషి దైవానికి చేరువ అవుతాడు. ఖుర్ఆన్ పఠనం వలన మనిషికి అల్లాహ్ కు గల శక్తి, బలం, ఘనత, వైభవం, గ్రహించే అవకాశం లభిస్తుంది. ఇంకా, ఖుర్ఆన్ పఠనం వలన మనిషిలో దీక్ష, ఉత్సాహం జనిస్తాయి. నేను ఒంటరివాణ్ణి కాను. నా వెంట అల్లాహ్ వున్నాడు. ఆయన సకల ప్రపంచానికి పాలకుడు. ఈ విధంగా, దైవప్రవక్త సల్లంకు, మీరు రాత్రి వేళ లేచి అల్లాహ్ ను ఆరాధించండి. తద్వారా మీలో దైవ దౌత్య భారాన్ని మోసే, దాని బాధ్యతలు నెరవేర్చే శక్తి వుండాలి. అని సూచించడం జరిగింది.

**అనువాదం 10-14:**

وَاصْبِرْ عَلٰى مَا
يَقُوْلُوْنَ وَاهْجُرْهُمْ هَجْرًا جَمِيْلًا ۝١٠ وَذَرْنِيْ وَ
الْمُكَذِّبِيْنَ اُولِي النَّعْمَةِ وَمَهِّلْهُمْ قَلِيْلًا ۝١١ اِنَّ لَدَيْنَآ
اَنْكَالًا وَّجَحِيْمًا ۝١٢ وَّطَعَامًا ذَا غُصَّةٍ وَّعَذَابًا
اَلِيْمًا ۝١٣ يَوْمَ تَرْجُفُ الْاَرْضُ وَالْجِبَالُ وَكَانَتِ
الْجِبَالُ كَثِيْبًا مَّهِيْلًا ۝١٤

వీరు చెప్పే మాటలకు మీరు ఓర్పు వహించండి. వారిని పట్టించుకోకండి. (10) ధిక్కరించే ఆ సంపన్నుల విషయం నాకు వదిలేయండి. వారికి మరికాస్త గడువు ఇవ్వండి. (11) వారి కోసం మా దగ్గర బేడీలు వున్నాయి. నరకాగ్ని వుంది. (12) ఇంకా గొంతులో ఇరుక్కుపోయే ఆహారం, ఇంకా ఎంతో బాధకరమయిన శిక్షవుంది. (13) భూమి, పర్వతాలుకంపించే రోజు, పర్వతాలు ఇసుక గుట్టలుగా మారి పోయే రోజు (14)

**వివరణ :**

దైవ ప్రవక్త (సల్లం) బలహీనులుగా వున్న సమయంలో ఈ విషయం అవతరించబడింది. ఆందోళన చెంది వున్న స్థితిలో ఆయన కంబలి కప్పుకుని పడుకుని వున్నారు. ఈ పరిస్థితిలో మక్కాలోని పెద్ద పెద్ద సర్దారులకు యావత్ జాతిని బాధాకరమయిన శిక్ష గురించి వార్నింగ్ ఇవ్వబడటంలోని మతలబు, ఖుర్‌ఆన్ మానవ వాణి కాదు దైవ వాణి, దైవం మాత్రమే ఇటువంటి హెచ్చరిక చేయగలడు. ఆయన సకల సృష్టికి రారాజు. అత్యంత శక్తి శాలి.

**15-19 ఆయుతులు అనువాదం :**

إِنَّآ أَرْسَلْنَآ إِلَيْكُمْ رَسُولًا شَٰهِدًا عَلَيْكُمْ كَمَآ أَرْسَلْنَآ إِلَىٰ فِرْعَوْنَ رَسُولًا ۝ فَعَصَىٰ فِرْعَوْنُ ٱلرَّسُولَ فَأَخَذْنَٰهُ أَخْذًا وَبِيلًا ۝ فَكَيْفَ تَتَّقُونَ إِن كَفَرْتُمْ يَوْمًا يَجْعَلُ ٱلْوِلْدَٰنَ شِيبًا ۝ ٱلسَّمَآءُ مُنفَطِرٌۢ بِهِۦ ۚ كَانَ وَعْدُهُۥ مَفْعُولًا ۝ إِنَّ هَٰذِهِۦ تَذْكِرَةٌ ۖ فَمَن شَآءَ ٱتَّخَذَ إِلَىٰ رَبِّهِۦ سَبِيلًا ۝

మేము ఫిరౌను వద్దకు ఒక ప్రవక్తను పంపినట్లుగా మీకు సాక్షిగా చేసి ఒక ప్రవక్తకు మీ వద్దకు పంపాము. (15) ఫిరౌను ప్రవక్తను అవిధేయత చూపాడు. మేము అతనిని అత్యంత కఠిన శిక్షలో పట్టుకున్నాము. (16) మక్కావాసులారా ! మీరు కూడా తిరస్కరించి నట్లయితే బాలలను వృద్ధులుగా చేసి వేసే ఆనాటి శిక్షను ఎలా తప్పించుకోగలరు ? (17) ఆకాశం దాని బరువుకు బ్రద్దలవుతూ వుంది. అల్లాహ్ వాగ్దానం నెరవేరి తీరుతుంది. (18) ఇది ఒక జ్ఞాపిక. ఇక ఏ వ్యక్తి అయినా తన ప్రభువు మార్గాన్ని అవలంబించవచ్చు. (19)

**వివరణ :** ఈ ఆయతులలో దైవ ప్రవక్త (సల్లం) ను వ్యతిరేకిస్తున్న తిరస్కారులు, ముష్రికులకు వార్నింగ్ ఇవ్వబడుతోంది. మేము ఫిరౌన్ వద్దకు ఒక ప్రవక్తనుపంపినట్లే మీ వద్దకు ఒక ప్రవక్తను పంపాము. ఫిరౌను, ప్రవక్త మాటను తిరస్కరించి దైవ శిక్షకు గురి అయ్యాడు. అదే విధంగా మీరు కూడా దైవ ప్రవక్తను వ్యతిరేకించినట్లయితే ఇహలోకంలోనూ, పరలోకంలోనూ శిక్షకు అర్హులు కాగలరు.

హదీసు లో చెప్పబడింది. ఖియామత్ రోజు అల్లాహ్ ఆదం(అ) తో అంటాడు. '' నీ సంతానం నుండి నరకానికి (కొందరిని) సమీకరించు. హజ్రత్ ఆదం (అ) అడుగుతారు. '' ఓ అల్లాహ్ ! ఏ విధంగా ? ప్రతి వెయ్యిమందిలో తొమ్మిది వందల తొంబయితొమ్మిదిమందిని '' ఆ సమయంలో గర్భిణీస్త్రీలకుగర్భస్రావం అవుతుంది. పిల్లలు ముసలి వాళ్ళయి పోతారు. (బుఖారీ, తఫ్సీర్ సూరతుల్ హజ్)

**అనువాదం 20**

إِنَّ رَبَّكَ يَعْلَمُ أَنَّكَ تَقُومُ أَدْنَىٰ مِن ثُلُثَيِ ٱلَّيْلِ وَنِصْفَهُۥ وَثُلُثَهُۥ وَطَآئِفَةٌ مِّنَ ٱلَّذِينَ مَعَكَ ۚ وَٱللَّهُ يُقَدِّرُ ٱلَّيْلَ وَٱلنَّهَارَ ۚ عَلِمَ أَن لَّن تُحْصُوهُ فَتَابَ عَلَيْكُمْ ۖ فَٱقْرَءُوا۟ مَا تَيَسَّرَ مِنَ ٱلْقُرْءَانِ ۚ عَلِمَ أَن سَيَكُونُ مِنكُم مَّرْضَىٰ ۙ وَءَاخَرُونَ يَضْرِبُونَ فِى ٱلْأَرْضِ يَبْتَغُونَ مِن فَضْلِ ٱللَّهِ ۙ وَءَاخَرُونَ يُقَٰتِلُونَ

నిస్సందేహంగా నీ ప్రభువు ఎరిగివున్నాడు. నీవు రాత్రి 2/3 భాగంలో లేక అర్ధరాత్రి లేక రాత్రిలో మూడవ భాగంలో నమాజ్‌లో నిలబడతావని, నీ అనుచరులలోని మరొక సమూహం కూడా, అలా చేస్తుందనిఆయనకుతెలుసు. అల్లాహ్ యే రాత్రింబగళ్ళ పరిమాణాన్ని నిర్ణయిస్తాడు. నీవు నెరవేర్చలేవని ఆయనకు తెలుసు కనుక ఆయననీపై కనికరించాడు. ఇక ఖుర్‌ఆన్ లో నుండి సాధ్యమయినంత పఠించు

فِيْ سَبِيْلِ اللّٰهِ فَاقْرَءُوْا مَا تَيَسَّرَ مِنْهُ وَاَقِيْمُوا
الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَاَقْرِضُوا اللّٰهَ قَرْضًا حَسَنًا
وَمَا تُقَدِّمُوْا لِاَنْفُسِكُمْ مِّنْ خَيْرٍ تَجِدُوْهُ عِنْدَ
اللّٰهِ هُوَ خَيْرًا وَّاَعْظَمَ اَجْرًا وَاسْتَغْفِرُوا اللّٰهَ
اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ

మీలో రోగ గ్రస్తులు కూడ వుండి వుంటారని ఇంకా కొందరు ఉపాధి సంపాదన కోసం ప్రయాణం చేస్తుంటారని, మరికొందరు దైవ మార్గంలో జిహాద్ కోసం సిద్ధమవుతారని ఆయనకు తెలుసు. కాబట్టి సాధ్యమయినంత పఠించండి. నమాజ్ కోసం ఏర్పాట్లు చేయండి. జకాత్ చెల్లిస్తూ వుండండి. అల్లాహ్‌కు అప్పు ఇవ్వండి. అంటే శ్రేష్ఠమయిన అప్పు. ఇంకా మీరు మీ కోసం ముందుగా పంపుకున్న దానిని అల్లాహ్ వద్ద అంతకంటే ఉత్తమంగానూ, పుణ్యంలో అంతకు మించి పొందగలరు. అల్లాహ్ తో మన్నింపు దుఆ చేస్తుండండి. నిస్సందేహంగా అల్లాహ్ గొప్పగా మన్నించే వాడూ. కరుణించేవాడూను (20).

**వివరణ :** ఈ రెండవ రుకూ మదీనా లో అవతరించింది. ఇందులో తహజ్జుద్ నమాజ్ లో సడలింపు ఇవ్వబడింది. ఇప్పుడు, సులభంగా ఎంత సేపు నమాజ్ చేయగలిగితే అంతే సేపు చేయండి. అర్థరాత్రి లేక అంతకంటే ఎక్కువ సేపు అన్న మాట లేదు. ఇప్పుడు ముస్లింలు కఠినంగా పాటించవలసిన విషయం, ఐదు పూటల నమాజ్, మరియుదైవం దైవ ప్రవక్త (సల్లం) ఆదేశం ప్రకారం జకాత్‌ను కోశాగారం (బైతుల్ మాల్) లో జమ చేయడం. జకాత్‌నుతమయిష్ట ప్రకారం పంచి పెట్టడం ఇస్లాం కు వ్యతిరేకం, జకాత్‌నుబైతుల్‌మాల్ లో జమ చేయాలి. బైతుల్ మాల్ నుండి పేదలకు సహాయం అందాలి. అల్లాహ్‌నమాజ్ ను జకాత్‌నూ కలిపి ప్రస్తావించాడు. వ అఖీముస్సలాత వ ఆతుజ్జకాత్ (బఖర 730)

నమాజ్, జమాఅత్ తో (సామూహికంగా) చేయవలసినట్లే జకాత్‌కూడా సామూహికంగా చేయవలసి వుంది. నమాజ్‌మస్జిద్‌లో చేయబడుతుంది. జకాత్ బైతుల్‌మాల్ లో జమ చేయబడుతుంది.

ఈనాడు మనం నమాజ్ మాత్రం సామూహికంగా చేస్తున్నాం కాని జకాత్ ను వేర్వేరుగా చెల్లిస్తున్నాం. ఇది సరయిన పద్ధతి కాదు. దైవ ప్రవక్త(సల్లం) కాలంలోనూ, సహబాక్రామ్ (రజి) కాలంలోనూ జకాత్ వ్యవస్థసామూహికంగా నడిచేది.

## సూరతుల్ ముద్దస్సిర్

ఈ సూరా మక్కాలో అవతరించబడింది. ఇందులో 56 ఆయతులు, రెండు రుకూలు వున్నాయి.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

**సూరా పరిచయం :** ఈసూరా మక్కాలో అవతరించబడింది. అవతరణా క్రమంలో ఇది నాలుగవది. దీని మొదటి ఏడు ఆయతులుబొత్తిగా ఆరాచక కాలం నాటివి. ప్రవక్త చేయవలసిన అసలు పని, ప్రజలను ఇహ పరాల శిక్ష నుండి భయపెట్టడం. ప్రజలారా ! అల్లాహ్ ను ఆరాధించండి. ఆయనకు ఎవరినీ సాటి కల్పించకండి. లేదా ఇహపరాలలో దైవశిక్ష మిమ్మల్ని పట్టి వేస్తుంది అని ఈ ఆయతులలో అల్లాహ్ సెలవిచ్చాడు.

మీ ప్రభువు ఘనతను స్తుతించండి. మనస్సును నిర్మలంగా వుంచుకోండి మంచి బుద్ధులు అవలంబించండి. దైవ మార్గం లో ఎదురయ్యే కష్టాలకు సహనం వహించండి. ఎవరికైనా మేలు చేస్తే కేవలం అల్లాహ్ కోసమే చేయండి అని దైవ ప్రవక్త (సల్లం) ద్వారా ప్రజలకు హితబోధ ఇవ్వబడింది.

8వ ఆయత్ నుండి చివరి వరకు ఆయతులు, దైవ ప్రవక్త (సల్లం) దైవాదేశాన్ని అనుసరించి తీవ్ర ప్రచారం ఆరంభించినప్పుడు అవతరించాయి. ఖుర్ఆన్ అవతరణ నిరంతరం జరిగింది. ఆయన (సల్లం) ఎడ తెగని విధంగా ప్రజలకు ఖుర్ఆన్ వినిపిస్తూ వచ్చారు. అకారణంగా మక్కాలో అలజడి చెలరేగి వ్యతిరేకతల తుఫాను ఎదురయ్యింది. ఇక హజ్ కాలం దగ్గర పడింది. వివిధ ప్రాంతాల వారు హజ్ నిమిత్తం వస్తారు. దైవ ప్రవక్త (సల్లం) నోట ఖుర్ఆన్ విన్నారంటే ప్రభావితులయి పోతారు అని తిరస్కారులు, ముష్రికులు ఆందోళనలో పడ్డారు. తిరస్కారులు ముష్రికులు, సాధారణ ప్రజలను ఇస్లాం నుండి దూరంగా వుంచడానికి తమనాయకుడువలీద్ బిన్ ముగీరాను సలహా అడిగారు. అందరూ కలిసి ఒకే విషయాన్ని ముహమ్మద్ విషయంలో ప్రచారం చేస్తే అది ప్రజలపై ప్రభావం వేస్తుంది. అందరూ ఇస్లాంకు దూరంగా వుంటారు. అని ముగీరా అభిప్రాయం వెలిబుచ్చాడు. ముహమ్మద్‌ను పిచ్చివాడు అందాం అని ఒకడన్నాడు.

ముగీరా అన్నాడు. ఇది తప్పు. ముహమ్మద్ పిచ్చివాడి చేష్టలు ప్రదర్శించడం లేదు. మరొకడన్నాడు ముహమ్మధ్‌ను జ్యోతిష్యుడు అని అపఖ్యాతి పాలు చేద్దాం'' ఇది కూడా సరి కాదు. ముహమ్మద్ జ్యోతిష్యుల వంటి వాడు కాదు.'' అని ముగీరా అన్నాడు. మరొకడు ''ముహమ్మద్ ను కవి (షాయిర్) అని దుష్ప్రచారంచేద్దాం.'' అన్నాడు. అందుకు ముగీరా, ''ఇది కూడా తప్పే అరబ్బులు షాయిరీ (కవనం) గురించి బాగా తెలిసిన వారు. ఖుర్ఆన్ కవిత్వమూ కాదు.ముహమ్మద్ కవుల వంటి వాడూ కాదు.''

''మీరే ఏదయినా చేయండి. లేకుంటే జాతి మిమ్మల్ని విడిచిపెట్టదు'' అని అబూజహల్ వలీద్ తో అన్నాడు. అప్పుడు వలీద్ అన్నాడు, '' మనం అతడ్ని మంత్రగాడు అని అనగలం.

ఎందుకంటే అతడి మాటలు విన్నవాడు ఎవరైనాప్రభావితుడు అవుతాడు అతడి కారణంగా కొడుకు తండ్రితో విడిపోతాడు. అందుచేత హజ్ కాలం రాగానే తిరస్కారులందరూ ఏక కంఠంతో దైవ ప్రవక్తకు వ్యతిరేకంగా చెప్పసాగారు. ప్రజలారా మా వూళ్ళో ముహమ్మద్ అనే ఒక మనిషి వున్నాడు. మీరు అతనికి దూరంగా వుండండి. అతడి మాటలు వినకండి. అతడు గొప్ప మాంత్రికుడు లేదా మీ మతం, మీ విధానం, మీ కుటుంబం సమస్తం చెల్లాచెదురు అయిపోతాయి. మీలో గొప్ప చీలికలు వస్తాయి. అరబ్ ప్రాంతం అంతటి నుండి ప్రజలు వచ్చి వున్నారు. అందుచేత అరబ్ అంతటా ఆయన (సల్లం) గురించిప్రచారం జరిగింది. కొందరు ఆయనకు దూరంగా వున్నారు. మరికొందరిలో, ఆయనను కలుసుకోవాలని, ఆయనకుచేరువ కావాలని ఆయన నోట ఖుర్ఆన్ వినాలని, ఖుర్ఆన్ అంటే ఏమిటో చూడాలని కోరిక కలిగింది. దాని వలనకొంత ప్రయోజనం కూడా చేకూరింది. కొందరు ఆయనకు దగ్గరయ్యారు. తుఫైల్ బిన్ ఉమర్ దూసీ, హజ్రత్ అబూజర్ గిఫ్ఫారీ (రజి) వంటి వారు ముస్లింలయ్యారు.

**అనువాదం 1 – 7**

దుప్పటి చుట్టుకున్న వాడా (1) లే ప్రజలను హెచ్చరించు (2) నీ ప్రభువు ఘనతను వెల్లడించు (3) నీ దుస్తులను పరిశుభ్రంగా వుంచు (4) అపవిత్రకు (మలినానికి) దూరంగా వుండు (5) ఇంకా ఎక్కువ పొందాలని ఉపకారం చెయ్యకు (6) మరియు నీ ప్రభువు కోసం ఓర్పు వహించు. (7)

سورة المدثر مكية ٧٤

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يٰۤاَيُّهَا الْمُدَّثِّرُ ۙ قُمْ فَاَنْذِرْ ۙ وَرَبَّكَ فَكَبِّرْ ۙ
وَثِيَابَكَ فَطَهِّرْ ۙ وَالرُّجْزَ فَاهْجُرْ ۙ وَلَا تَمْنُنْ
تَسْتَكْثِرُ ۙ وَلِرَبِّكَ فَاصْبِرْ ۗ

వివరణ : అన్నింటి కన్నా ముందు వచ్చిన వహీ ఇఖ్‌రా బిస్మి రబ్బికల్లజీ ఖలఖ్. ఆ తర్వాత ''(దైవ సందేశం) రావడంలో కొంత విరామం ఏర్పడింది. దైవ ప్రవక్త (సల్లం) తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఒక రోజు అకస్మాత్తుగా హిరాకొండ గుహలో మొదటిసారిగా వహీ తెచ్చిన దూతను భూమి ఆకాశాల మధ్య ఒక కుర్చీలో కూర్చుని వుండగా చూశారు.

అది చూసి ఆయనలో భయం ఆవరించింది. ఇంటికి వెళ్ళి నా పై ఏదైనా గుడ్డ కప్పండి అని ఇంటివారితో అన్నారు. అందువలన ఆయన పై దుప్పటి కప్పబడించి. అదే స్థితిలో ఈ వహీ అవతరించింది. (బుఖారీ, ముస్లిం) ఈ ఆయతులలో అల్లాహ్ తన ప్రవక్తను ఆదేశించాడు. ఓ ముహమ్మద్ (సల్లం) ప్రజలను హెచ్చరించండి. బాగా హెచ్చరించండి. ప్రజలు దైవానికి భయపడనంత వరకు, షిర్క్‌ను విడిచి పెట్టనంత వరకు, కోరికలను విడిచిపెట్టనంత వరకు మరింత బాగా హెచ్చరించండి.

మనం దైవానికి భయపడటం లేదు అందువలననే ఉదయం నమాజ్ చేయడం లేదు. మనం అల్లాహ్‌కు భయపడటం. అందువలన అవిధేయతకు పాల్పడుతున్నాం. సఫలవంతమయిన జీవితం కోసం దైవభీతి, భయం అవసరం మన హృదయాల నుండి దైవభీతి, భయం తొలగిపోతే, మనం దారి తప్పాం అని గ్రహించండి. ఇక మన వద్ద విశ్వాసం ఇస్లాం ల భాగ్యం లేకుండా పోయింది.

**అనువాదం 8-10**

فَإِذَا نُقِرَ فِي النَّاقُورِ ۝ فَذَٰلِكَ يَوْمَئِذٍ يَوْمٌ عَسِيرٌ ۝ عَلَى الْكَافِرِينَ غَيْرُ يَسِيرٍ ۝

శంఖం వూదబడినప్పుడు (8) అది బహుకఠిన దినం అవుతుంది. (9) తిరస్కారులకు అది తేలికగా వుండదు. (10)

వివరణ : పరలోకం గురించి భయభక్తులు లేని కారణంగా దానిని ఆషామాషీ వస్తువుగా భావిస్తున్నాం. దానికి ఇవ్వవలసిన ప్రాముఖ్యతను ఇవ్వడం లేదు. ప్రాపంచికత కన్నా పరలోకం లక్షరెట్లు ముఖ్యమైనది. శ్రేష్ఠమయినది. అయినా మనం ప్రాపంచికతకే ప్రాధాన్యతనిస్తున్నాం. ప్రాపంచికత కన్న పరలోకానికి కాస్తంత అయినా ప్రాముఖ్యత నివ్వడం లేదు. ఇది చాలా తప్పు.

**అనువాదం 11-29 :**

ذَرْنِي وَمَنْ خَلَقْتُ وَحِيدًا ۝ وَجَعَلْتُ لَهُ مَالًا مَمْدُودًا ۝ وَبَنِينَ شُهُودًا ۝ وَمَهَّدْتُ لَهُ تَمْهِيدًا ۝ ثُمَّ يَطْمَعُ أَنْ أَزِيدَ ۝ كَلَّا ۖ إِنَّهُ كَانَ لِآيَاتِنَا عَنِيدًا ۝ سَأُرْهِقُهُ صَعُودًا ۝ إِنَّهُ فَكَّرَ وَقَدَّرَ ۝ فَقُتِلَ كَيْفَ قَدَّرَ ۝ ثُمَّ قُتِلَ كَيْفَ قَدَّرَ ۝ ثُمَّ نَظَرَ ۝ ثُمَّ عَبَسَ وَبَسَرَ ۝ ثُمَّ أَدْبَرَ وَاسْتَكْبَرَ ۝ فَقَالَ إِنْ هَٰذَا إِلَّا سِحْرٌ يُؤْثَرُ ۝ إِنْ هَٰذَا إِلَّا قَوْلُ الْبَشَرِ ۝ سَأُصْلِيهِ سَقَرَ ۝ وَمَا أَدْرَاكَ مَا سَقَرُ ۝ لَا تُبْقِي وَلَا تَذَرُ ۝ لَوَّاحَةٌ لِلْبَشَرِ ۝

ఓ ముహమ్మద్ ! (సల్లం) నన్నూ, ఒంటరిగా పుట్టించబడిన ఆ వ్యక్తినీ విడిచిపెట్టు (11) నేను అతనికి ఎంతో ధనాన్ని ఇచ్చాను. (12) అన్ని వేళలా అతని దగ్గర హాజరుగా వుండే కుమారుల్ని ఇచ్చాను. (13) అతడి కోసం అన్ని రకాల సంపన్నత నిచ్చాను. (14) నేను అతనికి మరింత ఇవ్వాలని అతడు కోరుతున్నాడు. (15) అలా ఎంత మాత్రం జరుగదు. వాడు మా ఖుర్‌ఆన్ కు శత్రువు. (16) వాడిని ఒక కఠినమయిన కొండ పైకి ఎక్కిస్తాను. (17) వాడు ఆలోచించాడు. వాడొక మాటను కల్పించాలని

ప్రయత్నించాడు. (18) వాడి పై దైవ శిక్ష పడుగాక !
వాడు ఎంతటి తప్పును మాటను కల్పించజూశాడు.
(19) మరల వాడిపై దేవుడి దెబ్బపడుగాక ! వాడు
ఎలా అంచనా వేశాడు. (20) తిరిగి ప్రజల వంక
చూశాడు. (21) మరి నుదురు చిట్లించాడు. మొహం
మాడ్చుకున్నాడు. (22) తర్వాత వెనక్కి తిరగాడు.
గర్వించనారంభించాడు. (23) చివరికి ఇలా అన్నాడు.
ఇదంతా మొదటి నుండీ వస్తూన్న మంత్రజాలం తప్ప మరేమీ కాదు. (24) తిరిగి అన్నాడు. ఇది దైవవాణి కాదు. మానవుడి వాణి. (25) అతి త్వరలో వాణ్ణి నరకంలో పడదోస్తాను. (26) సఖర్ అంటే ఏమిటో నీకు తెలుసా (27) అదొక ప్రమాదకరమైన అగ్ని. అది మిగిల్చి వుంచదు. విడిచీ పెట్టదు. (28) అది శరీరాన్ని నల్లగా కమిలి పోయేలా చేస్తుంది. (29)

**ఆయున్ నెం. 11 వివరణ :** ఇది దైవ ప్రవక్తను సంబోధించి చెప్పబడింది. దీని భావం ఏమంటే తిరస్కారుల ఆ సదస్సులో వలీద్ బిన్ ముగీరా మిమ్మల్ని అపఖ్యాతి పాలు చెయ్యాలని, అరేబియా ప్రాంతం అంతటి నుండి వచ్చే హాజీలకు మిమ్మల్ని మంత్రగాడుగా ప్రచారం చెయ్యాలని సలహా ఇచ్చాడు. వాడి సంగతి మీరు నాకు వదిలెయ్యండి. వాడి వ్యవహారం తేల్చడం నా పని. మీరు వాడి గురించి ఆలోచించవలసిన పని లేదు.
**ఆయుత్ నెం 13 వివరణ :** వలీద్ బిన్ ముగీరాకు 12 గురు కొడుకులు ఆ కొడుకుల కోసం షహూద్ అనే పదం వాడబడింది. అంటే దాని అర్థం.వారికి ఉపాధి కోసం శ్రమ పడడం, దూర ప్రయాణాలు చేయవలసిన పని లేదు. ఎందుకంటే వీరు బాగా ధనవంతులు అన్ని వేళలా ఈ పిల్లలు తమ తండ్రి వెంట వుండి అతడికి సాయపడటానికి తయారుగా వుండేవారు. మరో విషయం అతడి కొడుకులందరూ పేరు పొందిన వారు, పలుకుబడి కలవారు. సభల్లో, సమావేశాల్లో అతడి వెంట వుండేవారు. మూడో విషయం వ్యవహారాలలో వీళ్ళ సాక్ష్యం అంగీకరించబడుతుంది. అంటే అంతటి స్థాయి గలవారన్నమాట.
**ఆయుత్ నెం. 26 వివరణ :** అతి సమీపకాలంలో నీకు బాధాకరమయిన కష్టానికి గురి చేస్తాను. అని అల్లాహ్ వలీద్ బిన్ ముగీరాకు వార్నింగ్ ఇచ్చాడు. ఇంకా పరలోకంలో మఊద్ అనే ఒక అగ్ని పర్వతం వుంది. దాని పైకి ఎక్కిస్తాను. అగ్నిమీద కాలు పడితే ఎంతో బాధ కలుగుతుంది. అగ్ని పర్వతం ఎక్కడం, మళ్ళీ దిగడం తిరిగి ఎక్కడం అతి పెద్ద శిక్ష, భరింపశక్యం కాని యాతన. సత్యాన్ని తెలిసి వుండీ, సత్యాన్ని తిరస్కరించే వాడికి ప్రజలకు తప్పుడు సలహాలు ఇచ్చేవాడికి ఖుర్ఆన్ ను మానవ వాణి అనే వాడికి ఈ శిక్ష పడుతుంది.

**అనువాదం 30-31:**
నరకానికి 19 మంది కాపలావాళ్ళు నియమించబడి వున్నారు. (30) మేము నరకానికి కాపలా వుంచే దూతలను తయారు చేశాము. వారి సంఖ్య, తిరస్కారులకు ఒక ఉపద్రవం (ఫిత్నా) గా చేశాము. గ్రంథం కలవారికి నమ్మకం కలగాలని, విశ్వాసులు అనుమానంలో పడకూడదని, మానసిక రోగులు,

عَلَيْهَا تِسْعَةَ عَشَرَ ۝ وَمَا جَعَلْنَآ أَصْحٰبَ
النَّارِ إِلَّا مَلٰٓئِكَةً ۙ وَّمَا جَعَلْنَا عِدَّتَهُمْ إِلَّا
فِتْنَةً لِّلَّذِيْنَ كَفَرُوْا ۙ لِيَسْتَيْقِنَ الَّذِيْنَ أُوْتُوا
الْكِتٰبَ وَيَزْدَادَ الَّذِيْنَ اٰمَنُوْٓا إِيْمَانًا وَّلَا يَرْتَابَ
الَّذِيْنَ أُوْتُوا الْكِتٰبَ وَالْمُؤْمِنُوْنَ ۙ وَلِيَقُوْلَ الَّذِيْنَ

سత్య తిరస్కారులు, ఇది భలే విచిత్ర మయిన విషయం దాని వెనక మతలబు ఏమయి వుంటుంది ? అని అనాలని. ఈ విధంగా అల్లాహ్ తాను కోరిన వారిని దారి తప్పిస్తాడు. తాను కోరిన వారికి సన్మార్గాన్ని ఇస్తాడు. నా ప్రభువు సైన్యాలను ఆయనే తప్ప ఇతరులు ఎవ్వరూ ఎరుగరు. ఈ నరకం గురించిన ప్రస్తావన ప్రజలకు ఒక గుణపాఠం (31)

فِىْ قُلُوْبِهِمْ مَّرَضٌ وَّالْكٰفِرُوْنَ مَاذَآ اَرَادَ اللّٰهُ
بِهٰذَا مَثَلًا ؕ كَذٰلِكَ يُضِلُّ اللّٰهُ مَنْ يَّشَآءُ وَ
يَهْدِىْ مَنْ يَّشَآءُ ؕ وَمَا يَعْلَمُ جُنُوْدَ رَبِّكَ اِلَّا
هُوَ ؕ وَمَا هِىَ اِلَّا ذِكْرٰى لِلْبَشَرِ ﴿٣١﴾

**వివరణ :** ప్రజల హృదయాల్లో దైవ భీతి లోపించినపుడు ప్రజలు ప్రతి విషయాన్నీ గేలి చేస్తారు. చివరకు నరకం విషయాన్ని కూడా హేళనతో తోసి వేస్తారు. ''నరకంలో వున్నది కేవలం 19 మంది దూతలేగా'' అని అంటారు. అబూజహల్ అన్నాడు. ఖురైషులారా ! పది మంది కలసి ఒక దూతను చంపండి. ఆసభలోని ఒక పహిల్వాను అన్నాడు. 17 మంది దూతలను నేనొక్కడ్నే చంపుతాను. ఇక మిగిలిన జాతి అంతా కలిసి ఇద్దరు దూతలను చంపండి. ఈ విధంగా నరక బాధ నుండి తప్పించుకోగలరు. (తఫ్హీర్, ఖుర్ఆన్ కరీం) బాదుషాల కారాగారాలను, నేరస్తుల శిక్షలను మనం చూసినప్పుడు లేదా విన్నప్పుడు కళ్ళ వెంట కన్నీరు ప్రవహిస్తుంది. మరి దేవుని కారాగారం అయిన నరకంలో ఎటువంటి ప్రమాదకరమయిన భయంకరమయిన శిక్ష వుంటుందో, మీరు అంచనా వేయగలరు.

**అనువాదం 32-48**

ఎంతమాత్రం కాదు. చంద్రుని సాక్షిగా (32) రాత్రి సాక్షిగా అది మరలినప్పుడు (33) ఉదయం సాక్షిగా అది ప్రకాశవంతమయినప్పుడు. (34) ఈ నరకం కూడా పెద్ద వస్తువులలో ఒకటి (అంటే బహుగొప్ప యాతన పెద్ద కష్టం) (35) మానవుల కోసం భయపడవలసిన విషయం (36) మీలో ముందుకు పోగోరే లేదా వెనుక వుండి పోయే, ప్రతి వ్యక్తినీ భయపెట్టేది (37) ప్రతి మనిషీ తన కర్మ ఆచరణ కారణంగా తాకట్టులో వున్నాడు. (38) కుడి ప్రక్క వారయిన సదాచారులు తప్ప (39) వారు స్వర్గంలోని తోటలలో వుంటారు. (40) కాని, నేరస్తులను అడగటం జరుగుతుంది. (41) మీరు నరకంలో ఎందుకు పడ్డారని (42) వారు జవాబిస్తారు. ''మేము నమాజ్ చేసేవారము కాము (43) నిరుపేదలకు అన్నం పెట్టేవారము కాము. (44) అధర్మపరులతో చేరి ధర్మాన్ని తిరస్కరించే వాళ్ళం (45) ఇంకా , ప్రతిఫల దినాన్ని తిరస్కరించే వాళ్ళం (46) చివరకు మరణం వచ్చేసింది. (47) అప్పుడు సిఫారసు చేసేవారి సిఫారసు వారికి ఎందుకూ పనికిరానిదై పోతుంది. (48)

كَلَّا وَالْقَمَرِ ﴿٣٢﴾
وَالَّيْلِ اِذْ اَدْبَرَ ﴿٣٣﴾ وَالصُّبْحِ اِذَآ اَسْفَرَ ﴿٣٤﴾ اِنَّهَا لَاِحْدَى
الْكُبَرِ ﴿٣٥﴾ نَذِيْرًا لِّلْبَشَرِ ﴿٣٦﴾ لِمَنْ شَآءَ مِنْكُمْ اَنْ
يَّتَقَدَّمَ اَوْ يَتَاَخَّرَ ﴿٣٧﴾ كُلُّ نَفْسٍۭ بِمَا كَسَبَتْ رَهِيْنَةٌ ﴿٣٨﴾
اِلَّآ اَصْحٰبَ الْيَمِيْنِ ﴿٣٩﴾ فِىْ جَنّٰتٍ ۛ يَتَسَآءَلُوْنَ ﴿٤٠﴾ عَنِ
الْمُجْرِمِيْنَ ﴿٤١﴾ مَا سَلَكَكُمْ فِىْ سَقَرَ ﴿٤٢﴾ قَالُوْا لَمْ
نَكُ مِنَ الْمُصَلِّيْنَ ﴿٤٣﴾ وَلَمْ نَكُ نُطْعِمُ الْمِسْكِيْنَ ﴿٤٤﴾
وَكُنَّا نَخُوْضُ مَعَ الْخَآئِضِيْنَ ﴿٤٥﴾ وَكُنَّا نُكَذِّبُ
بِيَوْمِ الدِّيْنِ ﴿٤٦﴾ حَتّٰٓى اَتٰىنَا الْيَقِيْنُ ﴿٤٧﴾ فَمَا
تَنْفَعُهُمْ شَفَاعَةُ الشّٰفِعِيْنَ ﴿٤٨﴾

**వివరణ :** ఈ ఆయతులలో అల్లాహ్ సెలవిస్తున్నాడు. నరకం అంటే మామూలు వస్తువు కాదని గ్రహించండి. అది గొప్ప భయంకరమయిన ప్రదేశం. అక్కడ ఎటుచూసినా అగ్నియే వుంటుంది. నరకంలోని అగ్గి రవ్వ భూమి మీద పడితే ప్రపంచం మొత్తం తగలబడుతుంది. నరకంలోని ఒక్క నిప్పురవ్వ పూర్తి ప్రపంచాన్ని తగులబెట్ట గలిగినప్పుడు, మనుషులు నరకంలో వేయబడితే అప్పుడు వారి పరిస్థితి ఏమిటి ? అల్లాహ్ చెప్పే మరో విషయం, ప్రతి మనిషీ తన కర్మలతో పాటు కట్టివేయబడి వుంటాడు. మనిషి దగ్గర సత్కర్మలు వుంటే స్వర్గానికి పోతాడు. దుష్కర్మలు వెంట వున్నవాడు నరకానికి అప్పగించబడతాడు.
అల్లామా ఇఖ్బాల్ కవితలో వుంది.
అమల్ సే జిందగీ బన్తీ హై జన్నత్ భీ , జహన్నమ్ భీ యె ఖాకీ అప్నే ఫిత్రత్ మె న నూరీ హై న నారీ హై ( ఆచరణ వలన జీవితం స్వర్గమూ అవుతుంది. నరకమూ అవుతుంది. అతడి ప్రకృతిలో మట్టి గుణం వుంది. వెలుగుతో గానీ అగ్నితో గానీ పుట్టించబడలేదు. )
పరీక్షలలో మార్కులను బట్టి పాస్ / ఫెయిల్ కావటం జరుగుతుంది. మంచి మార్కులు రాకపోతే విద్యార్థి ఫెయిల్ అవుతాడు. మంచి మార్కులు వస్తే పాస్ అవుతాడు. అంటే పాస్ / ఫెయిల్ మార్కుల్ని బట్టి నిర్ణయమయినట్లే, మరలోకం లో స్వర్గం, నరకం నిర్ణయం కర్మలను బట్టి జరుగుతుంది. కర్మలు మంచివి అవుతే స్వర్గం లభిస్తుంది. కర్మలు చెడ్డవి అవుతే నరకం లభిస్తుంది. మోక్షం అనేది ఎవరి సిఫారసు లోనూ, ఏదైనా వంశంతో సంబంధం కారణంగా, లేక ఫలానా వారి తో స్నేహం కారణంగా లేదా ఏదయినా వసీలా కారణంగా లభించదు. కాబట్టి స్వర్గానికి వెళ్ళగోరితే మంచి పనులు చెయ్యండి. అంటే దైవారాధన, పేదలకు సహాయం, తల్లిదండ్రుల సేవ చేయండి. లేదా నరకంలో మాడటానికి తయారవ్వండి.

**అనువాదం 49–56**

వీరికేమయిపోయింది. ఈ హితబోధ (ఖుర్ఆన్) పట్ల విముఖత చూపుతున్నారేమిటి ? (49) అడవి గాడిదల లాగా (50) పులిని చూసి భయపడి పారిపోయె. (51) అసలు విషయం ఏమంటే వీరిలో ప్రతి ఒక్కడూ తన వద్ద తెరవబడివున్న గ్రంథం రావాలని కోరుకుంటాడు. (52) అలా ఎంత మాత్రం జరగదు. అసలు విషయమేమంటే వీరికి పరలోక భయం అసలే లేదు. (53) ఏ మాత్రం సందేహం లేదు. ( ఇది (ఖుర్ఆన్) ఒక హితబోధ (54) ఇప్పుడు, కోరుకున్న వారు దీని నుండి గుణపాఠం గ్రహించవచ్చు. (55) వీరు ఎటువంటి గుణపాఠాన్ని గ్రహించరు. మనం ఆయనకే భయపడవలసిన హక్కు ఆయనకు వుంది. మరియు తనకు భయపడే వారిని క్షమించడానికి కూడా ఆయనే తగినవాడు. (56)

فَمَا لَهُمْ عَنِ
التَّذْكِرَةِ مُعْرِضِيْنَ ۝ كَاَنَّهُمْ حُمُرٌ مُّسْتَنْفِرَةٌ ۝ فَرَّتْ
مِنْ قَسْوَرَةٍ ۝ بَلْ يُرِيْدُ كُلُّ امْرِئٍ مِّنْهُمْ اَنْ
يُّؤْتٰى صُحُفًا مُّنَشَّرَةً ۝ كَلَّا ۭ بَلْ لَّا يَخَافُوْنَ
الْاٰخِرَةَ ۝ كَلَّآ اِنَّهٗ تَذْكِرَةٌ ۝ فَمَنْ شَآءَ ذَكَرَهٗ ۝
وَمَا يَذْكُرُوْنَ اِلَّآ اَنْ يَّشَآءَ اللّٰهُ ۭ هُوَ اَهْلُ التَّقْوٰى
وَاَهْلُ الْمَغْفِرَةِ ۝

**వివరణ :** ఈ ఆయతులలో తిరస్కారుల రోగానికి మూల కారణం చూపబడింది. అది పరలోకం పట్ల ఏమరుపాటు, తిరస్కారులు పరలోకం పట్లం భయం లేనివారు, పరలోకం పట్ల ఏమరుపాటు వహిస్తున్నారు. వారు ప్రపంచాన్నే సర్వస్వంగా భావిస్తున్నారు. అందుచేత వీరు పులిని చూసి అడవి గాడిదలు పరుగెత్తినట్లుగా

ఖుర్ఆన్ నుండి పారిపోతున్నారు విశ్వసించడానికి రకరకాల వంకలు సాకులు వెదుకుతున్నారు. చివరలో స్పష్టంగా చెప్పబడింది. దైవం ఎవరి విశ్వాసానికీ అగత్యపరుడు కాడు. ఖుర్ఆన్ ఒక హితభోధ ఎవరు కోరితే వారుదానిని గ్రహించవచ్చు. ప్రయోజనం పొందవచ్చు. కోరిన వారు దీనిని తిరస్కరించవచ్చు. నష్టపడవచ్చు. హజ్రత్ అనస్ (రజి) ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లం (హువ అహ్లుత్తఖ్వా వ అహ్లుల్ మగ్ఫిరత) పఠించి ఇలా అన్నారు. ''ప్రజలారా ! మీ ప్రభువు అంటున్నాడు. మీరు భయపడవలసింది నాకే. నాతో పాటు వేరెవరినీ ఆరాధ్యుడుగా చేసుకోకండి. కనుక నాకు భయపడేవాడిని. నాతో పాటు ఎవరినీ ఆరాధ్యునిగా చేసుకోని వాడిని నేను క్షమిస్తాను. (ఇమామ్ అహ్మద్, తిర్మిజీ, నసాయి, దారమి ఇబ్నుమాజి (అల్లాహ్యే సద్బుద్ధి నివ్వుగాక !)

# సూరయె ఖియామ

ఇది మక్కాలో అవతరించబడింది. దీనిలో నలభయి ఆయతులు, రెండు రుకూలూ ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపారకృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

పరిచయం : పరలోకం రానే రాదని తిరస్కారులు అన్నారు. అలాంటి దేమీ లేదు. పరలోకం తప్పక వస్తుంది. అని అల్లాహ్ సెలవిచ్చాడు. అందుకు సాక్ష్యంగా ఒక రుజువును కూడా పేర్కొన్నాడు. అది మానవుడు అంతరాత్మ. మనిషి పాపం చేసినప్పుడు, అంతరాత్మ నీవీపాపం ఎందుకు చేశావు ? నీవు ఈ తప్పుడు చేష్ట ఎందుకు చేశావు ? అని అతడ్ని నిందిస్తుంది. మనిషిలో అంతరాత్మ ఉండటం. ఖియామత్ తప్పక వస్తుందనడానికి నిదర్శనం. మనిషి కోసం ఉన్న అంతరాత్మ మంచీ చెడుల విచక్షణ పాటించినట్లే, సకల సృష్టికీ కూడా ఆత్మ ఉండాలి. దానిని ఖియామత్ (పరలోకం) అంటారు. అక్కడ సకల లోకాల మానవుల లెక్క తీసుకోబడుతుంది. పరలోకాన్ని తిరస్కరిస్తున్నవారు ఏదయినా ఆధారం పై గానీ, ఏదయినా సాక్ష్యం కారణంగా గాని వారు తిరస్కరించడం లేదు.

పరలోక విశ్వాసం, వారి కోర్కెలకు వ్యతిరేకం, పరలోక విశ్వాసం వారి యిష్టానికి వ్యతిరేకం పరలోకాన్ని గనక అంగీకరించినట్లయితే వారు తమ కోర్కెలనువిడిచి పెట్టవలసి వస్తుంది. పరలోకాన్ని విశ్వసించిన పక్షంలో తమ అలవాట్లు, నడవడికను మార్చుకోవలసి వస్తుంది. అందువలన వారు పరలోకాన్ని తిరస్కరించారు. లెక్కయివ్వబడటాన్ని తిరస్కరించారు.

**అనువాదం 1-4:**

لَآ أُقْسِمُ بِيَوْمِ الْقِيٰمَةِ ۝ وَلَآ أُقْسِمُ بِالنَّفْسِ اللَّوَّامَةِ ۝ اَيَحْسَبُ الْاِنْسَانُ اَلَّنْ نَّجْمَعَ عِظَامَهٗ ۝ بَلٰى قٰدِرِيْنَ عَلٰٓى اَنْ نُّسَوِّيَ بَنَانَهٗ ۝

(٧٥) سُوْرَةُ الْقِيٰمَةِ مَكِّيَّةٌ (٣١)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

లేదు. పరలోక దినం పై ప్రమాణం చేస్తున్నాను. (1) నిలదీసి ప్రశ్నించే ఆత్మ పై ప్రమాణం చేస్తున్నాను. (2) మేము అతనిఎముకలను ప్రోగు చేయలేమని మనిషి భావిస్తున్నాడా ? (3) ఎందుకు లేదు మేమతని వ్రేళ్ళ కణుపులను కూడ సక్రమంగా చేయగల శక్తి గల వారము.

**వివరణ :** అల్లాహ్ అత్యంతశక్తి శాలి. ఉపాయశాలి మరణించిన తర్వాత మానవులను తిరిగి బ్రతికించడం ఆయనకు కష్టమేమీ కాదు. కుళ్ళి కృశించిన ఎముకలను తిరిగి ఏ విధంగా బ్రతికిస్తాడు తిరస్కారులు ప్రశ్నిస్తున్నారు. దానికి జవాబుగా అల్లాహ్ సెలవిచ్చాడు. పెద్ద పెద్ద ఎముకలను ప్రోగు చేయడం అటుంచి, మేము వ్రేళ్ళ గీతల్ని సయితం సక్రమంగా ప్రోగు చేస్తాము. సున్నితమయిన అతి సన్నని గీతలను నేను ప్రోగు చేయగలను. సరి చేయగలను. పెద్ద పెద్ద ఎముకలను ప్రోగు చేయటం ఏమంత పెద్ద పని ?

**అనువాదం 5-15 :**

మానవుడు తన ఆత్మ ఎదుట దౌష్ట్యం చేయగోరుతున్నాడు. (5) అంతిమ దినం ఎప్పుడు వస్తుంది అని అడుగుతున్నాడు. (6) కనుగుడ్లు మిటకరించి పోయినపుడు (7) చంద్రుడు కాంతి హీనం అయిపోయినప్పుడు (8) సూర్యచంద్రులు కలిపి వేయబడినప్పుడు (9) ఆ రోజు మనిషి అంటాడు. ''ఎటు పారిపోవాలి'' (10) నిస్సందేహంగా ఎక్కడా ఆశ్రయం లభించదు. (11) ఆ రోజు ప్రభువు వద్ద మాత్రమే ఆశ్రయం వుంటుంది.

بَلْ يُرِيدُ
الْإِنسَانُ لِيَفْجُرَ أَمَامَهُ ۝ يَسْأَلُ أَيَّانَ يَوْمُ الْقِيَامَةِ ۝
فَإِذَا بَرِقَ الْبَصَرُ ۝ وَخَسَفَ الْقَمَرُ ۝ وَجُمِعَ الشَّمْسُ
وَالْقَمَرُ ۝ يَقُولُ الْإِنسَانُ يَوْمَئِذٍ أَيْنَ الْمَفَرُّ ۝
كَلَّا لَا وَزَرَ ۝ إِلَىٰ رَبِّكَ يَوْمَئِذٍ الْمُسْتَقَرُّ ۝
يُنَبَّأُ الْإِنسَانُ يَوْمَئِذٍ بِمَا قَدَّمَ وَأَخَّرَ ۝ بَلِ
الْإِنسَانُ عَلَىٰ نَفْسِهِ بَصِيرَةٌ ۝ وَلَوْ أَلْقَىٰ مَعَاذِيرَهُ ۝

(12) ఆ రోజు మనిషి తనకు ముందు పంపుకున్న కర్మల్ని, వెనుక వదలిన కర్మల్ని తెలియ చేయబడుతుంది. (13) పైగా మనిషి తనను తాను బాగుగా ఎరిగిన వాడు, తాను పుణ్యాత్ముడో, పాపాత్ముడో (14) అతడు ఎంతగానెపములు చూపినప్పటికీ (15)

**వివరణ :** అల్లాహ్ తరపున మనిషిలో (అంతర్లీనంగా) ఒక కావలివాడు వున్నాడు. అంటే అతడి ఆంతర్యం అది మనిషి తప్పు చేసినప్పుడు తప్పక హెచ్చరిస్తుంది. మంచి పనులకు పురికొల్పుతూ వుంటుంది.
ఇక మనిషి చెడు చేస్తున్నాడు అంటే అల్లాహ్ చే నియమించబడిన పర్యవేక్షకుని ఎదుట, అల్లాహ్ చే నియమించబడిన జడ్జి ఎదుట అంటే ఆంతర్యం ఎదుట తప్పు చేస్తున్నాడు. సూర్యచంద్రులు కాంతి హీనులు అయి పోయినప్పుడు, భూమిలో ప్రచండ భూకంపం సంభవించినప్పుడు ఖియామత్ (తీర్పుదినం) జరుగుతుంది. లెక్కలు తీసుకోబడతాయి. మీరు అపరాధిగా లెక్కించబడతారు. మీ నేరానికి తీర్పు దినాన మీ ఆంతర్యం సాక్ష్యమిస్తుంది. మీరు నరకంలో వెయ్యబడతారు. పారిపోవడానికి మీకు ఎక్కడా చోటు దొరకదు.

**అనువాదం 16-25**

ఓ ముహమ్మద్! (సల్లం) ఈ వహీని త్వరగా మననం చేసుకోవడానికి నీ నాలుకను కదిలించవద్దు (16) దీనిని ఒక చోట చేర్చడం. పఠించడం మా బాధ్యత (17) దీనిని అంటే ఖుర్‌ఆన్‌ను పఠిస్తున్నపుడు నీవు దాని పఠనాన్ని (ఖిరాఅత్) శ్రద్ధగా వింటూ వుండు (18) తర్వాత దాని భావాన్ని, వివరాన్ని బోధపర్చడం కూడా మా బాధ్యతే (19) ఎంత మాత్రం కాదు మీరు ప్రపంచాన్ని ప్రేమిస్తున్నారు. (20) పరలోకాన్ని విస్మరిస్తున్నారు. (21) ఆ రోజు కొన్ని వదనాలు కళకళలాడుతూ వుంటాయి. (22) తమ ప్రభువు వైపే చూస్తూ ఉంటాయి. (23) ఇంకా చాలా ముఖాలు ఆ రోజు విచారంగా వుంటాయి. (24) తమ పై పెద్ద ఆపద వచ్చి పడనున్నదని భావిస్తారు. (25)

لَا تُحَرِّكْ بِهِ لِسَانَكَ لِتَعْجَلَ بِهِ ۝ إِنَّ عَلَيْنَا جَمْعَهُ
وَقُرْآنَهُ ۝ فَإِذَا قَرَأْنَاهُ فَاتَّبِعْ قُرْآنَهُ ۝ ثُمَّ إِنَّ
عَلَيْنَا بَيَانَهُ ۝ كَلَّا بَلْ تُحِبُّونَ الْعَاجِلَةَ ۝ وَتَذَرُونَ
الْآخِرَةَ ۝ وُجُوهٌ يَوْمَئِذٍ نَّاضِرَةٌ ۝ إِلَىٰ رَبِّهَا
نَاظِرَةٌ ۝ وَوُجُوهٌ يَوْمَئِذٍ بَاسِرَةٌ ۝ تَظُنُّ أَن
يُفْعَلَ بِهَا فَاقِرَةٌ ۝

**వివరణ :** ఈనాడు ప్రజలు ధర్మం వైపు మొగ్గు చూపరు. సత్కార్యాలు చేసే ఆసక్తి లేదు. సత్యాన్ని స్వీకరించే అభిలాష లేదు. అందుకు అసలు కారణం, వీరు పరలోకాన్ని అస్సలు కోరరు. వీరు ప్రపంచాన్ని మోహిస్తారు. కాబట్టి ప్రాపంచికమైన పనులన్నింటిలో అయితే ఆసక్తి వుంది. కాని పరలోకం పట్ల మనస్ఫూర్తి లేదు. అందుచేత పరలోకంలో పనికొచ్చే ఏ పనీ చేయడానికి ఇష్టపడరు. పరలోకం విశ్వాసానికి సంబంధించిన విషయం పరలోకం లేదు అంటే విశ్వాసమూ లేదు. పరలోకాన్ని ప్రేమించని వాడు, పరలోకం పట్ల మొగ్గుచూపని వాడు విశ్వాస రాహిత్యుడు దారి తప్పిన వాడు. వాడు నరకానికి అప్పగించబడతాడు.

**అనువాదం 26-35**

كَلَّآ إِذَا بَلَغَتِ التَّرَاقِيَ ﴿٢٦﴾ وَقِيلَ مَنْ ۜ رَاقٍ ﴿٢٧﴾ وَظَنَّ أَنَّهُ الْفِرَاقُ ﴿٢٨﴾ وَالْتَفَّتِ السَّاقُ بِالسَّاقِ ﴿٢٩﴾ إِلَىٰ رَبِّكَ يَوْمَئِذٍ الْمَسَاقُ ﴿٣٠﴾ فَلَا صَدَّقَ وَلَا صَلَّىٰ ﴿٣١﴾ وَلَٰكِن كَذَّبَ وَتَوَلَّىٰ ﴿٣٢﴾ ثُمَّ ذَهَبَ إِلَىٰٓ أَهْلِهِۦ يَتَمَطَّىٰٓ ﴿٣٣﴾ أَوْلَىٰ لَكَ فَأَوْلَىٰ ﴿٣٤﴾ ثُمَّ أَوْلَىٰ لَكَ فَأَوْلَىٰٓ ﴿٣٥﴾

ఎంత మాత్రం కాదు. ప్రాణం ప్రక్కటెముకల వరకూ వచ్చినప్పుడు **(26)** ప్రజలు చెప్పనారంభిస్తారు. ఇప్పుడు మంత్రించి ఊదేవాడు ఎవరు ? **(27)** మరణిస్తున్నవాడు ఇక ప్రపంచాన్ని వదలి పెట్టే సమయం వచ్చేసిందని భావిస్తాడు. **(28)** పిక్కతో పిక్క చుట్టివేయబడినప్పుడు **(29)** ఆ రోజు నీవు నీ ప్రభువు వైపుకు పోవలసి వుంది. **(30)** కాని అతడు ఖుర్ఆన్ ను ధృవీకరించనూ లేదు. నమాజూ చేయలేదు. **(31)** పైగా ఖుర్ఆన్ ను ధిక్కరించాడు. మొహం త్రిప్పుకున్నాడు. **(32)** తన యింటి వారి వైపు విర్రవీగుతూ వెళ్ళిపోయాడు **(33)** నీ పరిస్థితి విచారకరం, ఇంకా నీ పరిస్థితి విచారకరం. **(34)** నీ పరిస్థితి విచారకరం. **(35)**

**వివరణ :** మరణ కాలం సమీపించినప్పుడు, పరలోకాన్ని తిరస్కరించేవాడు మరింత ఆందోళనకు గురి అవుతాడు. ఒకటి, వారు అధికంగా ప్రేమించే ఈ ప్రపంచం, ప్రాపంచిక వనరులను శాశ్వతంగా వదులుకోవడం, రెండోది వారు తిరస్కరిస్తూ వచ్చిన పరలోకం, ఇప్పుడు వారు అక్కడికే వెళ్ళవలసి వుంది. అక్కడ నరకం, బాధకరమయిన శిక్షతోపాటు వారి కోసం ఎదురుచూస్తోంది. అప్పుడు వారికి ఖుర్ఆన్ గుర్తుకు వస్తుంది. జీవితాంతం ఖుర్ఆన్ ను విస్మరించిన విషయం గుర్తుకు వస్తుంది. ఇప్పుడు వారికి ప్రవక్త గుర్తుకు వస్తారు. తాము ఆయనను అనుసరించలేదని గుర్తుకు వస్తుంది. ఇప్పుడు నమాజ్ గుర్తుకు వస్తుంది. మనము అనేక వంకలు చూపి నమాజ్ ను విస్మరించిన విషయం గుర్తుకు వస్తుంది.

**అనువాదం 36-40**

أَيَحْسَبُ الْإِنسَانُ أَن يُتْرَكَ سُدًى ﴿٣٦﴾ أَلَمْ يَكُ نُطْفَةً مِّن مَّنِيٍّ يُمْنَىٰ ﴿٣٧﴾ ثُمَّ كَانَ عَلَقَةً فَخَلَقَ فَسَوَّىٰ ﴿٣٨﴾ فَجَعَلَ مِنْهُ الزَّوْجَيْنِ الذَّكَرَ وَالْأُنثَىٰٓ ﴿٣٩﴾ أَلَيْسَ ذَٰلِكَ بِقَٰدِرٍ عَلَىٰٓ أَن يُحْيِـۧىَ الْمَوْتَىٰ ﴿٤٠﴾

తనను పూరాకే వదలి వేయడం జరుగుతుందని మనిషి భావిస్తున్నాడా ? **(36)** అతడు ఒక వీర్యపు బిందువు కాదా **(37)** తిరిగి అతడ్ని దైవం తయారు చేశాడు. అతడి అవయవాల్ని తీర్చిదిద్దాడు. **(38)** ఇంకా అతడ్ని రెండు రకాలుగా చేశాడు. ఒకటి పురుషుడు, రెండు స్త్రీ **(39)** అంటే అల్లాహ్ మరణించిన వారిని తిరిగి బ్రతికించే శక్తి గలవాడు కాదా ? **(40)**

వివరణ : అల్లాహ్ సృష్టించిన అనేక ప్రాణులలో మనిషి అన్నింటి కన్నా ఉన్నతుడు, యోగ్యుడు అయిన ప్రాణి ఇటువంటి శ్రేష్టమయిన ప్రాణికోటి వ్యర్ధంగా పుట్టించబడిందా ? అతడి పుట్టుకలో ఒక లక్ష్యం లేదా ? అతడికి ఏమి పని లేదా ? అతడికి ఎటువంటి భాధ్యత లేదా ? ప్రపంచంలోని ప్రతి వస్తువూ ఒక లక్ష్యంతో వుంది. వెలుగు కోసం సూర్యుడు. పంటలు పండటానికి వర్షం, విశ్రాంతి కోసం రాత్రి, పని చేయడం కోసం పగలు వున్నట్లే మనిషి దైవాన్ని ఆరాధించడం కోసం, పుట్టించబడ్డాడు. కాని అతడు ఆరాధన చేయడు. కనుక అతడు అపరాధి. కృతఘ్నుడు, నమ్మక ద్రోహి మరణించిన తర్వాత అల్లాహ్ అతడ్ని బ్రతికిస్తాడు. తర్వాత నరకంలో పడవేస్తాడు. కాబట్టి మనం ప్రపంచంలో విలాసాలలో గడపడానికి, రాత్రింబగళ్ళు ప్రాపంచిక ప్రయోజనం కోసం పుట్టించబడలేదు. మనం అల్లాహ్ ను ఆరాధించడానికే పుట్టించబడ్డాం. అల్లాహ్ ఆదేశం ప్రకారం జీవితం నడవడమే ఆరాధన అంటే.

# సూరయె దహర్

ఇది మదీనాలో అవతరించబడిన సూరా, దీనిలో 31 ఆయతులు, 2 రుకూాలు వున్నాయి.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

ఈ సూరాకు ఇందులో మొదటి ఆయతులోని దహర్ కారణంగా ఈ పేరు పెట్టబడింది. దీనిని సూరయె ఇన్సాన్ అని కూడ పిలుస్తారు. దైవ ప్రవక్త (సల్లం/శుక్రవారం నాడు ఫజర్ నమాజ్ లో అలిఫ్ లామ్ మీమ్ తన్‌జీల్, అస్‌సజ్‌దహ్ మరియు సూరయె దహర్ పఠించేవారు.(సహీహ్,కితాబుల్ జుముఅ)

ఈ సూరా లో అల్లాహ్ మనిషిని ఈ విధంగా వివిధ దశలలోను దాటించి పుట్టించాడు కదా. మరి చనిపోయిన తర్వాత తిరిగి బ్రతికించగల శక్తి గలవాడు కాదా ? అన్న విషయం సూచించబడింది. హదీసులో చెప్పబడింది. ఇందుకు జవాబుగా ''సుబ్‌హానక ఫిబలా'' అని పఠించాలి.'' (సునన్ అబూదావూద్ సునన్ తిర్మిజి)

సూరయె దహర్‌లో ఇలా సూచించబడింది. అంతిమ దినం రావటం తథ్యం. శిక్షా బహుమానాలు తప్పనిసరి దానికి రుజువు ఇలా ఇవ్వబడింది. అల్లాహ్ ప్రతి మానవునికి కన్ను, ముక్కు, మనస్సూ మేధా ఇచ్చాడు. కళ్ళు ఇచ్చినందుక దారిలో గోతులు ఏమయినా ఉన్నాయేమో చూసుకుని నడవాలి. దారులు అనేకం వున్నాయి. చూసుకుని నడవాలి లేకుంటే దారి తప్పే ప్రమాదం వుంది. ఇదే విధంగా మనిషికి బుద్ధి ఇవ్వడం లోని ఆంతర్యం ఈ ప్రపంచంలో తప్పు వుంది. ఒప్పూ వుంది. ఉదాహరణకు ఇస్లాం దేవుడు ఒక్కడే అంటుంది. యూదు మతం దేవుళ్ళు ఇద్దర్ అంటుంది. హిందూమతం ముక్కోటి దేవతలున్నారంటుంది. ఇక ఎవరయినా అన్ని మతాలు సమానమే అంటే అదెలా సాధ్యం?

ఇక్కడ మనిషి బుద్ధిని ఉపయోగించాలి. స్వయంగా ఆలోచించి, ఆధారాలను పరిశీలిస్తే విషయం అర్థం కాగలదు. దేవుడు ఒక్కడే. అగ్ని వేడిగా వుందని ఒకరు రెండవ వాడు అగ్ని చల్లగా వుందంటాడు. మూడవ వాడు అగ్ని తియ్యగా వుందంటాడు. నాలుగవ వాడు అగ్ని పుల్లగా వుందంటాడు. ఇక ఇప్పుడు ఎవరయినా అగ్నిని గురించి చెప్పబడిన మాటలన్ని సత్యాలే అని అంటే వాడు మూర్ఖుడు అన్న మాట. ఈ విషయాలన్నీ నిజంకాజాలవు. వాటిల్లో ఒక్క విషయమే సత్యం కాగలదు. మిగతా విషయాలన్నీ తప్పు కాగలవు. ఇటువంటి సందర్భంలో మనిషి ఆలోచించాలి. పరిశోధించాలి. అప్పుడే సత్యమేదో అసత్యమేదో తెలియగలదు. ఇక ప్రపంచంలో కళ్ళు చెవులూ మనస్సూ మేధా ఉపయోగించి సత్యాన్ని స్వీకరించిన వారిని అల్లాహ్ అంతిమదినం నాడు స్వర్గంలో ప్రవేశింప చేస్తాడు.

వారు అల్లాహ్ ప్రసాదించిన భాగ్యాలను గౌరవించారు కనుక, కళ్ళూ చెవులూ మనస్సూ మేథ ఉపయోగించని వారు అల్లాహ్ ప్రసాదించిన భాగ్యాలను గౌరవించ లేదు కృతఘ్నుత చూపారు. అందుకు శిక్ష నరకం రూపంలో వారికి అంతిమ దినం నాడు లభిస్తుంది. కనుక అంతిమ దినం రావటం సత్యం. తద్వారా అల్లాహ్ ప్రసాదించిన వరాలను గౌరవించిన వారికి బహుమానం, కృతఘ్నుత చూపిన వారికి శిక్ష ఇవ్వడం జరుగుతుంది.

**అనువాదం 1-3**

آیاتها ٣١ ﴿٧٦﴾ سُورَةُ الدَّهْرِ مَدَنِيَّةٌ ﴿٩٨﴾ رکوعاتها ٢

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

هَلْ اَتٰى عَلَى الْاِنْسَانِ حِيْنٌ مِّنَ الدَّهْرِ لَمْ يَكُنْ
شَيْـًٔا مَّذْكُوْرًا ۝١ اِنَّا خَلَقْنَا الْاِنْسَانَ مِنْ نُّطْفَةٍ
اَمْشَاجٍ ۖ نَّبْتَلِيْهِ فَجَعَلْنٰهُ سَمِيْعًا بَصِيْرًا ۝٢ اِنَّا هَدَيْنٰهُ
السَّبِيْلَ اِمَّا شَاكِرًا وَّاِمَّا كَفُوْرًا ۝٣

మనిషి చెప్పుకోదగ్గ వస్తువుకూడ కానటువంటి స్థితి కూడ అతనిపై గడిచింది. (1) మేము మనిషిని మిశ్రమ వీర్య బిందువుతో పుట్టించాము, అతడ్ని పరీక్షించాలని. అందుకోసం మేమతనిని వినేవాడూ, చూసేవాడుగా చేశాము. (2)మేమతనికి సన్మార్గం చూపాము. అతడు కృతజ్ఞత చూపేవాడూ కావచ్చు లేదా తిరస్కరించే వాడూ కావచ్చు. (3)

**వివరణ :** అల్లాహ్ మనిషికి అతని బలహీనత, అల్పత్వం గుర్తుచేస్తున్నాడు. అతడి తండ్రి (ఆదమ్) నలభయి ఏళ్ళ వరకు ఒక మట్టిబొమ్మ రూపంలో పడి వున్నాడు. అప్పుడు అల్లాహ్ అతనిలో ఆత్మను ప్రవేశపెట్టాడు. ఈ పూర్తి వ్యవధిలో అతడు ఒక మట్టిబొమ్మగా వున్నాడు. ఈ మట్టిబొమ్మ ఏమి కానున్నదో అతడి పేరు ఏమయి వుండగలదో అల్లాహ్‌కు తప్ప ఎవరికీ ఏమీ తెలియదు. తర్వాత అల్లాహ్ అందులో ఆత్మను పూదాడు. అతడ్ని మనిషిగా చేశాడు. మనిషి పుట్టుకలోని లక్ష్యం అతడ్ని పరీక్షించడం. మీలో ఎవరు ఆచరణలలో మంచివాడో పరీక్షించాలని, మనిషికి వినే చూసే శక్తిని యిచ్చాడు. తద్వారా అతడు అన్నీచూసి, వినగలిగే వాడు, కృతజ్ఞతా కృతఘ్నుతా మార్గాలలో దేన్నో ఒక దాన్ని ఎన్నుకోగలవాడు కాగలగాలని. ఈ శక్తులు, సామర్థ్యాల తో పాటు మేము స్వయంగా ప్రవక్తల ద్వారా మా గ్రంథాల ద్వారా, మా సత్యసందేశకుల ద్వారా సన్మార్గాన్ని వివరించి స్పష్టం చేశాము. ఇక విధేయతా మార్గం అవలంబించి కృతజ్ఞుడయిన దాసుడు కావటమో లేక అవిధేయతా మార్గాన్ని అవలంబించి కృతఘ్నుడు కావటమో అతడి ఇష్టం. ఒక హదీస్‌లో దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు.

''ప్రతి మనిషి తన ఆత్మను క్రయవిక్రయాలకు గురిచేస్తాడు. దానిని నాశనం చేయడమో , లేక దానికి స్వేచ్ఛగా విడిపించుకోవడమో చేస్తాడు. అంటే తమ కర్మ మరియు సంపాదన ద్వారా నాశనం చేయడమో, స్వేచ్ఛ నివ్వడమో చేస్తాడు. కీడును సంపాదిస్తే తన ఆత్మను నాశనం చేసుకుంటాడు. మేలును సంపాదిస్తే తన ఆత్మను విడిపించుకుంటాడు. (తఫ్సీర్, అహ్సానుల్ బయాన్).

**అనువాదం 4-22**

اِنَّآ اَعْتَدْنَا
لِلْكٰفِرِيْنَ سَلٰسِلَاۡ وَاَغْلٰلًا وَّسَعِيْرًا ۝٤ اِنَّ الْاَبْرَارَ
يَشْرَبُوْنَ مِنْ كَاْسٍ كَانَ مِزَاجُهَا كَافُوْرًا ۝٥ عَيْنًا يَّشْرَبُ
بِهَا عِبَادُ اللّٰهِ يُفَجِّرُوْنَهَا تَفْجِيْرًا ۝٦ يُوْفُوْنَ

మేము తిరస్కారుల (కృతఘ్నుతల) కోసం సంకెళ్ళు కంఠపాశాలను భగ భగ మండే అగ్నిని సిద్ధం చేసి వుంచాము. (4) పుణ్యశీలురు స్వర్గంలో మధుపాత్రలలో సేవిస్తారు. అందులో కర్పూరం సమ్మిశ్రమయి వుంటుంది. (5) ఇది ఒక సెలయేరు.

بِالنَّذْرِ وَيَخَافُوْنَ يَوْمًا كَانَ شَرُّهٗ مُسْتَطِيْرًا ۝ وَ
يُطْعِمُوْنَ الطَّعَامَ عَلٰى حُبِّهٖ مِسْكِيْنًا وَّ يَتِيْمًا
وَّاَسِيْرًا ۝ اِنَّمَا نُطْعِمُكُمْ لِوَجْهِ اللّٰهِ لَا نُرِيْدُ مِنْكُمْ
جَزَآءً وَّلَا شُكُوْرًا ۝ اِنَّا نَخَافُ مِنْ رَّبِّنَا يَوْمًا
عَبُوْسًا قَمْطَرِيْرًا ۝ فَوَقٰىهُمُ اللّٰهُ شَرَّ ذٰلِكَ الْيَوْمِ
وَلَقّٰىهُمْ نَضْرَةً وَّسُرُوْرًا ۝ وَجَزٰىهُمْ بِمَا صَبَرُوْا
جَنَّةً وَّحَرِيْرًا ۝ مُّتَّكِـِٕيْنَ فِيْهَا عَلَى الْاَرَآئِكِ ۚ لَا
يَرَوْنَ فِيْهَا شَمْسًا وَّلَا زَمْهَرِيْرًا ۝ وَ دَانِيَةً
عَلَيْهِمْ ظِلٰلُهَا وَذُلِّلَتْ قُطُوْفُهَا تَذْلِيْلًا ۝ وَ
يُطَافُ عَلَيْهِمْ بِاٰنِيَةٍ مِّنْ فِضَّةٍ وَّ اَكْوَابٍ
كَانَتْ قَوَارِيْرَا۠ ۝ قَوَارِيْرَا۠ مِنْ فِضَّةٍ قَدَّرُوْهَا
تَقْدِيْرًا ۝ وَيُسْقَوْنَ فِيْهَا كَاْسًا كَانَ مِزَاجُهَا
زَنْجَبِيْلًا ۝ عَيْنًا فِيْهَا تُسَمّٰى سَلْسَبِيْلًا ۝ وَ
يَطُوْفُ عَلَيْهِمْ وِلْدَانٌ مُّخَلَّدُوْنَ ۚ اِذَا رَاَيْتَهُمْ
حَسِبْتَهُمْ لُؤْلُؤًا مَّنْثُوْرًا ۝ وَاِذَا رَاَيْتَ ثَمَّ رَاَيْتَ
نَعِيْمًا وَّمُلْكًا كَبِيْرًا ۝ عٰلِيَهُمْ ثِيَابُ سُنْدُسٍ
خُضْرٌ وَّاِسْتَبْرَقٌ ۡ وَّحُلُّوْٓا اَسَاوِرَ مِنْ فِضَّةٍ ۚ وَسَقٰىهُمْ
رَبُّهُمْ شَرَابًا طَهُوْرًا ۝ اِنَّ هٰذَا كَانَ لَكُمْ جَزَآءً وَّ
كَانَ سَعْيُكُمْ مَّشْكُوْرًا ۝

దానిలో నుండి దైవ దాసులు త్రాగుతారు. దానిలో నుండి చిన్న చిన్న కాలువలను చేసుకుంటారు. (6) వీరు మొక్కులు తీరుస్తారు. అన్ని వైపులా ఆపద వ్యాపించి వుండే ఆ రోజుకు భయపడతారు. (7) వారికి భోజనం అవసరమే అయినా పేదలకు, అనాథలకు, ఖైదీలకు భోజనం పెడతారు. (8) మేము మీకు కేవలం అల్లాహ్ కోసమే తినిపిస్తున్నామని మీ నుండి ప్రతిఫలం ఏదీ కోరటం లేదని మీ నుండి కృతజ్ఞతలు కోరటం లేదని వారితో అంటారు. (9) మాకయితే మా ప్రభువు నుండి అత్యంత కఠినమయిన ఆనాటి యాతన గురించిన భయం వుంది. (10) కనుక దైవం వారిని ఆనాటి తీవ్రత నుండి కాపాడతాడు. తాజాతనం, సహృదయత ప్రసాదిస్తాడు. (11) ఓర్పు వహించినందుకు ప్రతిఫలంగా వారికి స్వర్గవనాలు, పట్టువస్త్రాలు ఇస్తాడు. (12) వాటిల్లో వారు సింహాసనాల పై దిండ్లకు ఆనుకుని కూర్చుని వుంటారు. అక్కడ ఎండ వేడిమిని గాని చలిని గాని చూడరు. (13) పండ్లతో నిండిన కొమ్మలు, నీడ వారికి సమీపంగా వుంటాయి. పండ్ల గుత్తులు వ్రేలాడుతూ వుంటాయి. (14) సేవకులు వెండి పాత్రము చేత పట్టుకుని వారి చుట్టు ప్రక్కల తిరుగుతు వుంటారు. (15) గాజుతో చేయబడిన స్వచ్ఛమయిన గ్లాసులు వెండితో చేయబడి సరయిన అంచనా ప్రకారం చేయబడివుంటాయి. (16) అక్కడ వారికి శొంఠి కలపబడిన మధువు కూడ త్రాగించబడుతుంది. (17) ఇది స్వర్గంలోని ఒక సెలయేరు. దాని పేరు సల్ సబీ ల్ (18) వారి దగ్గరకు సేవకులయిన బాలకులు వస్తూ పోతూ వుంటారు. వారు సదా బాలురుగానే వుంటారు. నీవు వారిని చూసి చెల్లా చెదరయిన ముత్యాలని భావిస్తావు. (19) అక్కడ ఎటు చూసినా మహాభాగ్యాలే. ఒక బ్రహ్మాండమయిన సామ్రాజ్యాన్ని చూస్తావు. (20) వారి శరీరాలపై పలుచని పచ్చని పట్టు వస్త్రాలు జరీ దుస్తులు వుంటాయి. వారికి వెండిగాజులు తొడిగించబడతాయి. వారి ప్రభువు వారికి ఎంతో స్వచ్ఛమయిన మధువు త్రాపిస్తాడు. (21) ఇది మీ కర్మల ప్రతిఫలం. మీ ప్రయత్నం దైవ సముఖంలో సఫలీకృతం అయింది. (22)

**వివరణ :** నాలుగవ ఆయతులో అల్లాహ్ తిరస్కారుల కోసం సిద్ధం చేసి వుంచిన శిక్షను గురించి తెలియచేశాడు. ''మేము తిరస్కారుల కోసం గొలుసులు, సంకెళ్ళు, భగభగమండే అగ్నిని తయారు చేసి వుంచాము'' అని

సెలవిచ్చాడు. మోమిన్ సూరా, ఆయత్ 17/27 లో సెల విచ్చాడు. ''వారిమెడలలో ఇనుప రింగులు, గొలుసులు వుంటాయి. సల సల మరుగుతున్న నీటిలో ఈడ్వ బడతారు. ఇంకా నరకాగ్నిలో మాడ్చబడతారు.

5 నుండి 22 ఆయతులలో పుణ్యశీలురైన విశ్వాసుల కోసం స్వర్గంలో తయారుగా వుంచబడిన భాగ్యాల ప్రస్తావన వుంది. ఆ పుణ్యశీలురైన విశ్వాసుల ప్రతి పనీ అల్లాహ్ కోసమే అవుతుంది. వారు కేవలం ఏకైక అల్లాహ్‌ను మాత్రమే ఆరాధిస్తారు. ఆజ్ఞాపాలనం చేస్తారు. మొక్కులు మొక్కినా కేవలం అల్లాహ్ కోసమే చేస్తారు. వాటిని పూర్తి చేస్తారు. దీనిని బట్టి మొక్కు కోవడం కూడ అవసరమే అని తెలుస్తోంది. అయితే అవిధేయత వుండరాదు. హదీసులో చెప్పబడింది. అల్లాహ్‌కు విధేయత చూపుతానని మొక్కుకున్న వ్యక్తి ఆయన ఆజ్ఞపాలనం చెయ్యాలి. దైవా దేశానికి వ్యతిరేకంగా మొక్కుకున్న వ్యక్తి అల్లాహ్‌కు అవిధేయత చూపరాదు. అంటే ఆ మొక్కును తీర్చరాదు. (సహీహ్ బుఖారీ).

దీనిని బట్టి దేవుని దాసులు ఆ రోజుకు భయడతారని పాపానికి ఒడిగట్టరని, వారి వద్ద కొంచెమే వున్నప్పటికీ కేవలం అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడు కావాలని నిరుపేదలు, అనాథలకు భోజనం పెడతారని అందుకోసమే అల్లాహ్ అటువంటి వారి కోసం స్వర్గంలో సుఖభోగాల వస్తువులు వుంచాడని, నౌకర్లు సేవకులు, అన్ని వేళలా వారి ఎదురుగా వుంటారు. వారి కోసం విలువయిన దుస్తులు, పట్టువస్త్రులు వున్నాయని తెలుస్తోంది. ఇదంతా వారు సహన స్థయిర్యాలతో అల్లాహ్‌కు దాస్యం చేస్తూ, పాపాలకు దూరంగా వుంటూ, దైవ సందేశ కార్యం నిర్వహిస్తూ ఆ మార్గంలో కష్టాలను సహిస్తూ ఇహలోకంలో జీవితం గడిన ఫలితం.

అందుకోసం అల్లాహ్ వారికి స్వర్గానిస్తాడు. ధరించడానికి పట్టువస్త్రాలను ఇస్తాడు. వారు చేసుకున్న పుణ్యాల కారణంగా ఆనాడు శిక్ష నుండి కాపాడతాడు. దైవ దూతలు వారి ముందుకు వచ్చి వారితో అంటారు. ప్రపంచలో మీకు వాగ్దానం చేయబడుతూ వచ్చిన దినం ఇదే. అల్లాహ్ ఎంతో గొప్పగా కరుణిస్తాడు. వారి వదనాలను ప్రసన్నత, కళకళ, వారి హృదయాలలో పారవశ్యం నింపుతాడు. అంటే వారికి ప్రత్యక్ష, పరోక్ష వరాలతో అనుగ్రహిస్తాడు.

**అనువాదం 23-28**

ఓ ముహమ్మద్ ! మేము నీపై ఖుర్‌ఆన్‌ను కొద్ది కొద్ది గా అవతరింపచేశాము. (23) నీవు నీ ప్రభువు ఆదేశానుసారం సహనం పాటిస్తూ వుండు. వారిలో దుర్వర్తనుల, కృతఘ్నుల మాట వినకు. (24) ఉదయం, సాయంత్రం నీ ప్రభువును ధ్యానించు (25) రాత్రి వేళ కూడ చాలా సేపటి వరకు ఆయనకు సజ్దా చెయ్యి. ఆయన పవిత్రతను వెల్లడిస్తూ వుండు. (26) వీరు ప్రాపంచిన జీవితాన్ని చక్కబరచుకొంటారు. అంతిమ దినం నాటి ముఖ్యమయిన పెద్ద రోజును పట్టించుకోడం లేదు. (27) మేమే వారిని పుట్టించాము. వారి కీళ్లను దృఢపర్చాము. మేము కోరితే వారి లాంటి వారినే వారికి బదులుగా సృష్టించగలం. (28)

إِنَّا نَحْنُ نَزَّلْنَا عَلَيْكَ
الْقُرْاٰنَ تَنْزِيْلًا ۚ ﴿۲۳﴾ فَاصْبِرْ لِحُكْمِ رَبِّكَ وَلَا تُطِعْ
مِنْهُمْ اٰثِمًا اَوْ كَفُوْرًا ۚ ﴿۲۴﴾ وَاذْكُرِ اسْمَ رَبِّكَ بُكْرَةً
وَّ اَصِيْلًا ۚ ﴿۲۵﴾ وَمِنَ الَّيْلِ فَاسْجُدْ لَهٗ وَ سَبِّحْهُ
لَيْلًا طَوِيْلًا ﴿۲۶﴾ اِنَّ هٰٓؤُلَآءِ يُحِبُّوْنَ الْعَاجِلَةَ وَ
يَذَرُوْنَ وَرَآءَهُمْ يَوْمًا ثَقِيْلًا ﴿۲۷﴾ نَحْنُ خَلَقْنٰهُمْ
وَشَدَدْنَآ اَسْرَهُمْ ۚ وَاِذَا شِئْنَا بَدَّلْنَآ اَمْثَالَهُمْ
تَبْدِيْلًا ﴿۲۸﴾

**వివరణ :** అల్లాహ్ దివ్య ఖుర్ఆన్ ను ఒక్కసారిగా అవతరింప చేసే బదులు, అవసరాన్ని బట్టి వివిధ సందర్భాలలో అవతరింపచేశాడు. మరో భావం ఇది కూడ కావచ్చు. ఈ ఖుర్ఆన్ ను మేము అవతరింప చేశాము. ముష్రికులు వాదించినట్లుగా ఇది నీవు కల్పించిన వాణి కాదు.

దీని తర్వాత అల్లాహ్, తన ప్రవక్తకు చెప్పాడు. మీరు తొందరపడవద్దు తీర్పు కోసం ఎదురు చూడండి. సహనం వహించండి. మీకు సహాయం అందటంలో ఆలస్యం జరుగుతోంది. ఆలస్యం జరుగుతోంది. అంటే అందులో గొప్ప మర్మం వుంది. అందుకోసం ఓర్పు సంయమనం అవసరం. వీరు గనక నిన్ను దైవంచే అవతరింపచేయబడిన ఆదేశాల నుండి నిరోధిస్తే, నీవు వారు చెప్పినట్లు వినకు. పైగా సందేశ ప్రచార కార్యక్రమం కొనసాగించు. అల్లాహ్ పై భరోసా వుంచు. వారి నుండి గొప్ప రక్షణ కల్పిస్తాడు. ప్రవక్తతో అన్నాడు. '' ఈ పని చేయటం మానుకో. మేము నీకు నీవు కోరినంత సంపదనిస్తాము. అరేబియాలో నీవు కోరిన స్త్రీతో నీ వివాహం జరిపిస్తాము. (ఫత్ హుల్ ఖదీర్)

మక్కా తిరస్కారులు, ఇతర కాఫిర్ల విషయంలో తెలియచేయబడుతోంది. వీరు ప్రపంచంలోని తాత్కాలిక ప్రయోజనాలను ఇష్టపడుతున్నారు. వాటిని సాధించడానికే వారి సకల ప్రయత్నాలు చేస్తూ, అంతిమ దినం నాటి భయోత్పాతాలను విస్మరించారు. ప్రాపంచికత వైపు ఎలా పరుగు తీస్తున్నారంటే పరలోకం వైపు వెనక్కి తిరిగి చూడటం అయినా చూడటం లేదు. వీరు ప్రపంచం కోసమే పుట్టించబడ్డారని తమకు మరణం అనేది రాదని భావిస్తున్నారు.

**అనువాదం 29-31**

إِنَّ هَٰذِهِ تَذْكِرَةٌ ۖ فَمَن شَاءَ
اتَّخَذَ إِلَىٰ رَبِّهِ سَبِيلًا ﴿٢٩﴾ وَمَا تَشَاءُونَ إِلَّا
أَن يَشَاءَ اللَّهُ ۚ إِنَّ اللَّهَ كَانَ عَلِيمًا حَكِيمًا ﴿٣٠﴾
يُدْخِلُ مَن يَشَاءُ فِي رَحْمَتِهِ ۚ وَالظَّالِمِينَ
أَعَدَّ لَهُمْ عَذَابًا أَلِيمًا ﴿٣١﴾

ఇది ఒక హితబోధ కోరిన వారు తమ ప్రభువు వైపు వెళ్ళే మార్గాన్ని అవలంబించవచ్చు. **(29)** దైవం కోరనంత వరకూ, మీరు కోరినది జరుగదు. నిస్సందేహంగా అల్లాహ్ జ్ఞానం కలవాడు వివేకం కలవాడు . **(30)** ఆయన తానుకోరినవారిని తన కారుణ్యంలో ప్రవేశింప చేస్తాడు. దుష్టుల కోసం ఆయన బాధాకరమయిన శిక్షను తయారుగా వుంచాడు. **(31)**

**వివరణ :** తనను సన్మార్గం పై నడుపుకునే, తన కోసం ఏదయినా లాభాన్ని జారీ చేసుకోవడానికి మీలో ఎవరికీ శక్తి లేదు. అల్లాహ్ కోరితేనే ఇది సాధ్యం. ఆయన ఇచ్ఛ లేకుండా మీరు ఏమీ చేయలేరు. అయితే సంకల్పానికి ఆయన పుణ్యాన్ని తప్పక ఇస్తాడు. సహీహ్ బుఖారీలో చెప్పబడింది. ఆచరణలు సంకల్పం పై ఆధారపడి వుంటాయి. ప్రతి మనిషికీ తాను సంకల్పించుకున్నదే వుంటుంది. అల్లాహ్ ఎరిగిన వాడు మరియు వివేకి. కనుక ప్రతి పనిలో వివేకం ఇమిడి వుంటుంది. అందుచేత హితబోధ, మార్గభ్రష్టతల నిర్ణయాలు అల్లాటప్పాగా జరుగవు. సన్మార్గం ఇవ్వబడిన వాడు వాస్తవంలో దానికి అర్హుడు అవుతాడు. ఇక మార్గభ్రష్టత ఎవరి భాగంలో వస్తుందో వాడు వాస్తవంలో దానికే తగినవాడు.

# ముర్సలాత్ సూరా

ఇది మక్కాలో అవతరించబడిన సూరా దీనిలో 50 ఆయతులు రెండు రూకూలు వున్నాయి.
అనంత కరుణామయుడు అపారకృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

ఇది మక్కాలో అవతరించబడిన సూరా. హజ్రత్ ఇబ్నె మసూద్ (రజి) తెలియచేస్తున్నారు. మేము మినాలో ఒక గుహలో వున్నప్పుడు ఆయన (సల్లం) పై ముర్సలాత్ సూరా అవతరణ జరిగింది. ఆయనల్లం దానిని పఠిస్తుండగా నేను ఆయన (సల్లం) నుండి దానిని గ్రహిస్తుండగా ఆకస్మాత్తుగా ఒక పాము వచ్చింది. దైవ ప్రవక్త (సల్లం) ''దానినిచంపు'' అని సెలవిచ్చారు. కాని అది వేగంగా అక్కడి నుండి మాయమయ్యింది. ఆయన (సల్లం) సెలవిచ్చారు. ''నీవు దాని కీడు నుండి, అది నీ కీడు నుండి రక్షింపబడ్డారు'' (సహీహ్ బుఖారీ,ముస్లిం)

ఈ సూరాలో అంతిమ దినం రావడం సత్యమనీ శిక్షా బహుమానాలూ సత్యమని స్పష్టం చెయ్యబడింది. ఇందుకు రుజువుగా గాలులను పేర్కొనడం జరిగింది. ఈగాలుల్ని చూడు. ప్రతి చోట ప్రతి గ్రామంలో వుంటాయి. ఈగాలులుమామూలుగా వీచినట్లయితే ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయి. తుఫాను రూపం ధరిస్తే గ్రామాలు, నగరాలు దేశాలను సర్వనాశనం చేసి వేస్తాయి. అంటే ఆగాలుల ద్వారా ప్రజలకు లాభం చేకూరటం వారి సత్కార్మల ఫలితం, ఆగాలుల ద్వారా తుఫానులు, వరదలు రావడం వారి పాపాల కారణంగా జరుగుతుంది. మనము ఈ ప్రపంచంలో శిక్షా బహుమానాన్నిచూస్తున్నాం. మరి అంతిమ దిన్నాన్ని శిక్షాబహుమానాల్ని ఎలా తిరస్కరించ గలం? ఖియామత్ తప్పక రానున్నది. సత్కార్మలు చేసిన వారికి స్వర్గం వుంది. దుష్కార్మలు చేసిన వారు నరకంలో మాడ్చివేయబడతారు. ఈ సూరాలో ఒక పదం పలుమార్లు వచ్చింది ''వయ్లుల్ యోమయి జిల్లిల్ ముకజ్జిబీన్'' అంటే పరలోకాన్ని తిరస్కరించే వారు సర్వనాశనం అవుతారు. ఈ పదం పలుమార్లు ప్రస్తావనకు రావడం తకరారు కోసంకాక ఒక అవసరం నిమిత్తం వచ్చింది. తిరస్కారులు ముష్రికులు పరలోకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అంతిమ దినం అనేది అసలు రాదు. ఎంత మాత్రం రాదు అంటున్నారు.

కాబట్టి మొండితనం మంకుపట్టు గల వారికి సమాధానంగా తీర్పు దినం తప్పక వస్తుందని చెప్పబడుతోంది. నిస్సందేహంగా శిక్షాబహుమానాలు వున్నాయి. నిస్సందేహంగా లెక్కతీసుకోవడం అనేది జరుగనున్నది. ఈ విషయాన్ని తిరస్కరించే వారు తప్పక నాశనం అవుతారు. మునుపటి దహర్ సూరా లో పరలోకాన్ని విశ్వసించే వారికి, సత్కార్మలు చేసేవారికి శుభవార్త ఇవ్వబడింది. ఈ సూరాలో పరలోకాన్ని తిరస్కరించే వారిని తీర్పు దినాన్ని అంగీకరించని వారిని హెచ్చరించడం జరిగింది. మునుపటి సూరాలో పరలోకం గురించి రుజువు ఇలా ఇవ్వబడింది. మానవుడు స్పృహకలిగిన ప్రాణి అని, అతడు మంచీ చెడుల వివక్షణ చేయగలగాలని మనిషికి స్పృహ, అర్థం చేసుకునే శక్తి ఇవ్వడమే ఇందుకు తార్కాణం. మనిషి మంచీ చెడుల వివక్షణ చేయగలిగినప్పుడు. అతడు మంచిని అవలంబించడం, చెడును విసర్జించడం, సత్యాన్ని స్వీకరించడం, అసత్యాన్ని రద్దుపరచడంలోనే అతడికి విజయం లభించగలదు. ఈ సూరాలో పరలోకానికి రుజువుగా గాలులను పేర్కొనడం జరిగింది.

**అనువాదం 1-7**

మెలిమెల్లగా వీచే గాలుల సాక్షి (1) తిరిగి తుఫాను వేగంతో వీస్తాయి. (2) ఇంకా మబ్బుల్ని వ్యాపింప

(٧٧) سُورَةُ الْمُرْسَلٰتِ مَكِّيَّةٌ (٣٣)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالْمُرْسَلٰتِ عُرْفًا ۙ﴿١﴾ فَالْعٰصِفٰتِ عَصْفًا ۙ﴿٢﴾

وَّالنّٰشِرٰتِ نَشْرًا ۙ﴿۳﴾ فَالْفٰرِقٰتِ فَرْقًا ۙ﴿۴﴾
فَالْمُلْقِیٰتِ ذِكْرًا ۙ﴿۵﴾ عُذْرًا اَوْ نُذْرًا ۙ﴿۶﴾
اِنَّمَا تُوْعَدُوْنَ لَوَاقِعٌ ؕ﴿۷﴾

చేస్తాయి. (3) మరి అవి వేర్వేరు విధాలుగా వ్యవహరిస్తాయి. అంటే మంచి వారి పట్ల మంచిగా, చెడ్డవారి పట్ల చెడుగా (4) ఇంకామనస్సులలో దైవ భావనను కలిగిస్తాయి. (5) తర్కంముగించడానికి గాని లేక భయపెట్టడానికి (6) ఏ విషయం గురించి మీకు వాగ్దానం చేయబడుతోందో అది తప్పక జరుగనున్నది. అంటేపరలోకం తప్పక రానున్నది. (7)

**వివరణ :** ఖియామత్ (తీర్పుదినం) తప్పక వస్తుంది. అందుకు రుజువుగా గాలులను పేర్కొనడం జరిగింది. కొన్ని గాలులు వీయడం కారణంగా వర్షం కురుస్తుంది. తద్వారా మనిషికి ఆహారం, నీరు లభిస్తాయి. మానవులకు ఎంతో మేలు జరుగుతుంది. అంటే ఇది ప్రజల మంచి పనులకు ప్రతిఫలం అన్న మాట. కొన్ని గాలులు తీవ్రంగా వుంటాయి. అవి వీచినప్పుడు తుఫానులు, వరదలు తెస్తాయి. అందువల్ల మనుషులకు నష్టం కలుగుతుంది. ఒరిస్సాలో తుఫాను వచ్చినప్పుడడు ఖియామత్ విధించబడినట్లుగా గొప్ప వినాశనం కలిగింది. ఈ తుఫానులు, వరదలు మనుషుల పాపాలకు శిక్ష, గాలులు శుభవార్తలనూ ఇస్తాయి. జాగ్రత్త వహించండి లేకపోతే మీకు కీడు కలుగుతుంది అన్న హెచ్చరిక కూడా చేస్తాయి.

**అనువాదం 8-15**

فَاِذَا النُّجُوْمُ طُمِسَتْ ۙ﴿۸﴾
وَاِذَا السَّمَآءُ فُرِجَتْ ۙ﴿۹﴾ وَاِذَا الْجِبَالُ نُسِفَتْ ۙ﴿۱۰﴾
وَاِذَا الرُّسُلُ اُقِّتَتْ ﴿۱۱﴾ لِاَیِّ یَوْمٍ اُجِّلَتْ ؕ﴿۱۲﴾
لِیَوْمِ الْفَصْلِ ﴿۱۳﴾ وَمَاۤ اَدْرٰىكَ مَا یَوْمُ الْفَصْلِ ؕ﴿۱۴﴾
وَیْلٌ یَّوْمَىٕذٍ لِّلْمُكَذِّبِیْنَ ﴿۱۵﴾

నక్షత్రాలు కాంతి హీనం అయిపోయినప్పుడు (8) ఆకాశం బ్రద్దలయినప్పుడు (9) పర్వతాలు తుత్తునియలు చేయబడినప్పుడు (10) ప్రవక్తలకు సమయం నిర్ణయించబడినప్పుడు (11) మరి ఆ వ్యవహారాలలో విలంబం ఎందుకు చెయ్యబడింది. (12) తీర్పు దినం కోసం (13) తీర్పుదినం అంటే నీకేం తెలుసు (14) ఆ రోజు ధిక్కరించేవారికి వినాశం వుంది. (15)

**వివరణ :** తీర్పుదినం నాటి పరిస్థితులు ఇలా వుంటాయి. ప్రతి జాతికి చెందిన ప్రవక్తలనూ సాక్ష్యం కోసం తీసుకురావడం జరుగుతుంది. వారు దైవ సందేశాన్ని ఆ జాతులకు అందచేశారు. అన్న విషయాలలోసాక్ష్యం యివ్వాలని. ఇది పాపులు నేరస్తులకు వ్యతిరేకంగా అన్నింటి కన్నా పెద్ద సాక్ష్యం అవుతుంది. తద్వారా వారు తమ తప్పుడు వైఖరికి వారే బాధ్యులు అని, అల్లాహ్ తరపు నుండి వారిని హెచ్చరించడంలో ఎటువంటి లోటూ జరగలేదని వారిని పరలోకం గురించి బాగా విశదపర్చడం జరిగిందని రుజువు అవుతుంది.

**అనువాదం 16-28**

اَلَمْ نُهْلِكِ الْاَوَّلِیْنَ ؕ﴿۱۶﴾
ثُمَّ نُتْبِعُهُمُ الْاٰخِرِیْنَ ﴿۱۷﴾ كَذٰلِكَ نَفْعَلُ
بِالْمُجْرِمِیْنَ ﴿۱۸﴾ وَیْلٌ یَّوْمَىٕذٍ لِّلْمُكَذِّبِیْنَ ﴿۱۹﴾ اَلَمْ

మునుపటి వారిని మేము నాశనం చెయ్యలేదా ? (16) ఇంకా ఆ తర్వాత వారినీ నాశనం చేస్తూ వచ్చాము. (17) నేరస్తులతో మేము ఇలాగే వ్యవహరిస్తాము. (18) ధిక్కరిస్తున్న వారికి వినాశం (19) మేము నిన్ను

ఒక తుచ్ఛమయిన ద్రవంతో పుట్టించలేదా (20) ఇంకా
దానిని ఒక సురక్షిత స్థానం లో వుంచాము. (21) ఒక
నిర్ణీత సమయం వరకు (22) ఇక మేము ఒక పథకం
రూపొందించావము. మేము మంచి పథకాన్ని
రూపొందించగలవారము (23) ధిక్కరిస్తున్న వారికి
వినాశం వుంది. (24) మేము భూమిని సమీకరించేదిగా
చేయలేదా (25) సజీవులను మృతులను (26) ఇంకా
దానిపై ఎత్తయిన పర్వతాలను వుంచాము. ఇంకా మీకు
తియ్యని నీటిని త్రాపించాము. (27) ధిక్కరించే వారికి
ఆ రోజు వినాశం వుంది. (28)

نَخْلُقْكُّمْ مِّنْ مَّآءٍ مَّهِيْنٍ ۙ فَجَعَلْنٰهُ فِيْ قَرَارٍ
مَّكِيْنٍ ۙ اِلٰى قَدَرٍ مَّعْلُوْمٍ ۙ فَقَدَرْنَا ۖ فَنِعْمَ
الْقٰدِرُوْنَ وَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ اَلَمْ
نَجْعَلِ الْاَرْضَ كِفَاتًا ۙ اَحْيَآءً وَّاَمْوَاتًا ۙ
وَّجَعَلْنَا فِيْهَا رَوَاسِيَ شٰمِخٰتٍ وَّاَسْقَيْنٰكُمْ مَّآءً
فُرَاتًا ۗ وَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ

వివరణ : అపరాధులకు తప్పక శిక్ష పడుతుంది. పూర్వకాలంలోనూ అల్లాహ్ నూహ్, ఆద్ జాతులకు చెందిన అపరాధులను శిక్షించినట్లే) అపరాధులను శిక్షించాడు.

నేటికీ ప్రతి నిత్యం ప్రపంచంలో తుఫానులు, వరదలు కరువు కాటకాలు సంభవిస్తున్నాయి. గుజరాత్ లో భయంకర భూకంపం లాగా. ఈశిక్షల వ్యవస్థ పూర్వకాలంలోనూ వుండింది. ఈనాటికీ కొనసాగించబడుతోంది. భవిష్యత్తులోనూ కొనసాగించబడగలదు. మరి ఇందులో ఆశ్చర్యం తిరస్కారాలకు ఆస్కారమెక్కడిది. ?

ఇదే విధంగా అల్లాహ్ ఖియామత్ నాడు మానవులందర్ని తిరిగి పుట్టించి లెక్కతీసుకుంటాను. అని సెలవిస్తున్నాడు. ఇందులో ఆశ్చర్యం ఏముంది ? మనం చూస్తున్నాం ప్రతి రోజు పుడుతున్నారు. ప్రతి చోటా పుడుతున్నారు. ప్రపంచంలో మానవులను పుట్టించగల దేవుడు రేపు ఖియామత్ నాడు కూడ చనిపోయిన మనుషులను తిరిగి పుట్టించగలడు. నేటికీ మానవులను పుట్టించగల దేవుడి గురించి, రేపు మానవులను పుట్టించలేడు అని అనటం ఎంత తప్పుడు మాట. ఆయన ఎంత శక్తి కలవాడు అంటే దేన్నయినా ఆయన అయిపో అంటే చాలు అయిపోతుంది. అంతిమ దినం రావటం, చనిపోయిన మానవులను తిరిగి పుట్టించడం అల్లాహ్‌కు ఏ మాత్రం కష్టం కాదు.

అనువాదం 29–50

మీరు ధిక్కరిస్తూ వచ్చిన దాని వైపు పదండి (29)
పదండి మూడు శాఖలు గల ఆ నీడ వైపుకు (30)
చల్లదనాన్ని ఇవ్వదు. అగ్ని కీలల నుండి రక్షించనూ లేదు.
(31) దాని నుండి అతి పెద్ద మేడల వంటి అగ్ని
జ్వాలలు వెలువడతాయి. (32) అవి ఎర్రని ఒంటెలాగా
వుంటాయి. (33) ధిక్కరించే వారికి ఆ రోజు వినాశం
వుంది. (34) ఈ రోజు వారు ఏమీ మాట్లాడలేక
పోతారు. (35) ఏదయినా సాకు చూపే అవకాశం
ఏదీ వారికి ఇవ్వబడదు. (36) ధిక్కరించే వారికి ఆ
రోజు వినాశం వుంది. (37) తీర్పుదినం ఇదే. మేము

اِنْطَلِقُوْٓا
اِلٰى مَا كُنْتُمْ بِهٖ تُكَذِّبُوْنَ ۚ اِنْطَلِقُوْٓا اِلٰى
ظِلٍّ ذِيْ ثَلٰثِ شُعَبٍ ۙ لَّا ظَلِيْلٍ وَّلَا يُغْنِيْ
مِنَ اللَّهَبِ ۗ اِنَّهَا تَرْمِيْ بِشَرَرٍ كَالْقَصْرِ ۚ
كَاَنَّهٗ جِمٰلَتٌ صُفْرٌ ۗ وَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ
هٰذَا يَوْمُ لَا يَنْطِقُوْنَ ۙ وَلَا يُؤْذَنُ لَهُمْ فَيَعْتَذِرُوْنَ
وَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ هٰذَا يَوْمُ الْفَصْلِ ۚ
جَمَعْنٰكُمْ وَالْاَوَّلِيْنَ فَاِنْ كَانَ لَكُمْ كَيْدٌ

మిమ్మల్ని మీకు పూర్వం వారిని ప్రోగు చేశాము. (38)
మీరేదయినా పన్నాగం పన్నదలిస్తే నా ఎదుట పన్ని
చూడండి. (39) ధిక్కరించే వారికి ఆ రోజు వినాశం
వుంది. (40) అల్లాహ్‌కు భయపడి జీవితం గడిపే
వారు స్వర్గంలోని నీడలలో, సెలయేళ్ళలో వుంటారు.
(41) తమకు ఇష్టమయిన ఫలములలో (42) మీ
కర్మలకు బదులుగా హాయిగా తినండి, త్రాగండి.
(43) మేము సదాచారులకు ఇటువంటి ప్రతి ఫలాన్నే
ఇస్తాము. (44) ధిక్కరించే వారికి ఆనాడు వినాశం
వుంది. (45) ధిక్కరించే వారలారా ! మీరు
కొన్నాళ్ళపాటు తినండి మజా చేయండి.
నిస్సందేహంగా మీరు అపరాధులు (46) తీర్పుదినాన్ని
ధిక్కరించే వారికి ఆనాడు వినాశం వుంది. (47) దైవం
ఎదుట వంగండి అని వారితో అన్నప్పుడు వారు వంగరు. (48) ధిక్కరించే వారికి ఆనాడు వినాశం వుంది.
(49) ఇక ఈ ఖుర్‌ఆన్ తర్వాత మీరు విశ్వసించదగ్గ వాణి ఏమయినా వున్నదా ?

فَكِيْدُوْنِ ۝ وَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ ۝ اِنَّ
الْمُتَّقِيْنَ فِيْ ظِلٰلٍ وَّعُيُوْنٍ ۝ وَّفَوَاكِهَ مِمَّا
يَشْتَهُوْنَ ۝ كُلُوْا وَاشْرَبُوْا هَنِيْٓـًٔا بِمَا كُنْتُمْ
تَعْمَلُوْنَ ۝ اِنَّا كَذٰلِكَ نَجْزِي الْمُحْسِنِيْنَ ۝
وَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ ۝ كُلُوْا وَتَمَتَّعُوْا
قَلِيْلًا اِنَّكُمْ مُّجْرِمُوْنَ ۝ وَيْلٌ يَّوْمَئِذٍ
لِّلْمُكَذِّبِيْنَ ۝ وَاِذَا قِيْلَ لَهُمُ ارْكَعُوْا لَا
يَرْكَعُوْنَ ۝ وَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ ۝ فَبِاَيِّ
حَدِيْثٍۢ بَعْدَهٗ يُؤْمِنُوْنَ ۝

**వివరణ :** ముకజ్జిబీన్ (ధిక్కారులు) కు వ్యతిరేకం ముత్తఖీన్ (భయభక్తులు గలవారు) ముత్తఖీన్ అంటే తీర్పుదిన శిక్షాబహుమానాలకు ధిక్కరించకుండా పరలోకాన్ని విశ్వసిస్తూ జీవితం గడిపిన వారు. ఒక రోజు మనం మన కర్మలకు లెక్క ఇచ్చుకోవలసి వుంది. కనుక దుష్కర్మలను వదలి సత్కర్మలు చేస్తూ వుండిన వారు అల్లాహ్ ఎదుట వంగటం అంటే కేవలం ఆయన్నే ఆరాధించటం మాత్రమే కాక అల్లాహ్ అవతరింపచేసిన గ్రంధాన్ని విశ్వసించడం దాని ఆదేశాలను అనుసరించటం మాత్రమే కాక అల్లాహ్ అవతరింప చేసిన గ్రంధాన్ని విశ్వసించడం. దాని ఆదేశాలను అనసరించడం, కూడ ఇందులో చేరి వున్నాయి. అంటే మనిషి ధర్మం ఏదో అధర్మం ఏదో వివరించగల, సన్మార్గం చూపగల అతి పెద్ద వస్తువు ఖుర్‌ఆన్ రూపంలో అవతరింపచేయబడింది. దీనిని చదివో లేక వినడమో చేసిన తర్వాత కూడా ఒక మనిషిని దానిని విశ్వసించక పోతే అతడికి సన్మార్గం చూపగల మరో వస్తువు ఏమయినా వున్నదా ?